ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
5
ప్రకాశం
శనివారం 9, మార్చి 2024



ఒంగోలు సంతపేట సాయిబాబా మందిరంలో ఆదిశేష వాహనంపై శివపార్వతులు

హరోంహర

- వైభవంగా శివరాత్రి వేడుకలు
- ఆలయాలకు పోటెత్తిన భక్తులు
- ఓంకార నాదంతో మార్మోగిన శైవక్షేత్రాలు



జమ్ములపాలెంలో శివలింగాలను స్పృశిస్తున్న భక్తులు



ఒంగోలులో రుద్రాక్షలతో శివలింగం



శివలింగాన్ని పాలతో అభిషేకిస్తున్న యువతి





భైరవకోనలో భక్తుల బారులు(ఇన్‌సెట్) త్రిపురాంతకంలో శివలింగం



రామతీర్థంలో స్వామి దర్శనానికి క్యూలో భక్తులు

ఒంగోలు (కల్చరల్), మార్చి 8 : జిల్లావ్యాప్తంగా మహాశివరాత్రి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. శైవక్షేత్రాలతోపాటు ఆయా ప్రాంతాల్లోని శివాలయాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. ప్రత్యేక మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, మారేడు దళాలతో అష్టోత్తర, సహస్రనామ పూజలు చేశారు. ఓంకార నాదంతో ఆలయాలు మార్మోగాయి. ఆయా క్షేత్రాలలోని అమ్మవారి దేవస్థానాలలో సైతం ప్రత్యేక పూజలు జరిగాయి. భక్తులకు ఇబ్బందులు లేకుండా పాలకమండళ్ల, నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. త్రిపురాంతకం, భైరవకోన, జమ్ములపాలెంలోని 1,116 శివలింగాల వేదిక, నర్సింగోలు, మడనూరు, పెళ్లూరు, కొత్తపట్నం, కనిగిరి, మిట్టపాలెం, రామతీర్థం, ఒంగోలు నగరంలోని పురాతన శ్రీగంగా అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వర స్వామి దేవస్థానం, శ్రీరాజరాజేశ్వరస్వామి దేవస్థానంతోపాటు పలు ప్రసిద్ధ శివాలయాలకు వేలాది మంది భక్తులు తరలివచ్చి సర్వేశ్వరుడి సేవలో తరించారు. రాత్రికి ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు అలరించాయి.

పురాతన వేంకటేశ్వరస్వామి విగ్రహం లభ్యం

గుండ్లకమ్మలో బయటపడిన వైనం



గుండ్లకమ్మ నదిలో లభించిన వేంకటేశ్వరస్వామి విగ్రహం

గిద్దలూరు, మార్చి 8 : గుండ్లకమ్మ వాగులో పురాతన వేంకటేశ్వరస్వామి విగ్రహం బయటపడింది. రాచర్ల మండలం సురభేశ్వరకోన గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకనక సురభేశ్వరస్వామి దేవస్థాన సమీపంలో శుక్రవారం ఇది వెలుగు చూసింది. మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని సహస్ర లింగాల ఏర్పాటు కోసం ఎక్స్‌కవేటర్‌తో గుండ్లకమ్మ వాగులో పనులు చేస్తున్నారు. ఈక్రమంలో వేంకటేశ్వరస్వామి విగ్రహం లభ్యమైంది. దీంతో ఆ విగ్రహాన్ని ఆలయ సమీపానికి చేర్చి పూజలు చేశారు. గతం నుంచే ఈదేవస్థానంలో వేంకటేశ్వరస్వామి పాదాలు ఉన్నాయని, ఆ ప్రదేశంలో విగ్రహాన్ని ఉంచి గుడి నిర్మిస్తామని ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు.

వెల్‌డన్ ఎరిక్షన్

ఫోన్‌లో ప్రశంసించిన టీడీపీ అధినేత చంద్రబాబు

పార్టీ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని డాక్టర్ రవీంద్రకు సూచన

ఆంధ్రజ్యోతి, ఒంగోలు

'ఎర్రగొండపాలెంలో మన గెలుపు ఖాయం. మీ పనితీరు బాగుంది. అన్ని వర్గాలను కలుపుకుపోతున్నారు. ఏమాత్రం అలసత్వం వహించకుండా ముందుకు సాగండి' అని అక్కడి టీడీపీ అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబుకు పార్టీ అధినేత చంద్రబాబు సూచించారు. అదేసమయంలో ఆ నియోజకవర్గానికి చెందిన జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు డాక్టర్ మన్నె రవీంద్రకు కూడా ఆయన ఫోన్ చేశారు. అలకలు, అసంతృప్తులు మాని పార్టీ అభ్యర్థి గెలుపునకు మీ వంతు కృషి చేయండి అని సూచించారు. శుక్రవారం ఢిల్లీ నుంచి చంద్రబాబు రాష్ట్రంలోని కొన్ని అసెంబ్లీ నియోజకవర్గాల పార్టీ అభ్యర్థులు, నాయకులతో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. అందులో భాగంగా ఎరిక్షన్‌బాబుకు ఫోన్ చేశారు. 'మిమ్మల్ని అభ్యర్థిగా అధికారికంగా ప్రకటించాక పరిస్థితిని కూడా పరిశీలించాం. పూర్తి అనుకూలంగా ఉంది. అక్కడ మనం గెలుస్తున్నాం. అన్ని వర్గాల మద్దతు కూడగట్టుకోవడంలో సఫలీకృతులవుతున్నారు. ఇదే పంథాలో ముందుకు సాగండి' అని చెప్పారు. ఒకట్రెండు అంశాలపై ఎరిక్షన్‌బాబు వివరణ ఇచ్చారు. ఆ వెంటనే డాక్టర్ రవీంద్రకు కూడా చంద్రబాబు ఫోన్ చేశారు. ఎరిక్షన్‌బాబు పట్ల రవీంద్ర అసంతృప్తిగా ఉన్నారంటూ ఇటీవల ప్రచారం జరిగింది. దీంతో చంద్రబాబు ఫోన్‌లోనే 'అలకలు, అసంతృప్తులకు ఇది సమయం కాదు. పార్టీ గెలుపునకు మీ వంతు కృషి చేయండి. తగిన ప్రాధాన్యత ఇస్తాం. ఏదైనా పొరపాటు జరిగితే ఉపేక్షించేది లేదు' అని హెచ్చరించినట్లు తెలిసింది.

ప్రలోభాలతో సిద్ధం

రాజకీయ నేతలకు డబ్బులు.. వచ్చేవారికి రోజుకూలి | అదనంగా పలావు పొట్లాలు, లిక్కర్ బాటిళ్లు

వైసీపీ నిర్వహిస్తున్న సిద్ధం సభకు వెళ్లేందుకు జనం సుముఖంగా లేరని తేలిపోయింది. దీంతో బెంబేలెత్తిన ఆపార్టీ అభ్యర్థులు అటు నాయకులకు, ఇటు సభకు వచ్చే వారికి భారీ ఎత్తున తాయిలాల పంపిణీకి శ్రీకారం పలికారు. మండల, గ్రామాల వారీగా వాహనాలను సిద్ధం చేసినా పార్టీ శ్రేణులే కదలరని గుర్తించి వారికి నగదును ఎర వేశారు. మరోవైపు వలంటీర్లకు డబ్బులకు తోడు అదనంగా బహుమతులు ఇచ్చి ప్రలోభపెడుతున్నారు. మార్కాపురంలో గురువారం ప్రతి వలంటీర్‌కు ఒక రైస్‌కుక్కర్ పంపిణీ చేయడం అందుకు నిదర్శనం. ఇప్పటికే గిద్దలూరు, కనిగిరి, మార్కాపురం, పొదిలి ప్రాంతాల్లో వైసీపీ కౌన్సిలర్లకు డబ్బులు పంపిణీ చేయగా, మిగిలిన చోట్ల కూడా అందుకు రంగం సిద్ధమైంది. నాయకులు కదిలినా ప్రజల నుంచి స్పందన లేదన్న విషయాన్ని గుర్తించి సభకు వచ్చే వారికి ఆయా ప్రాంతాల్లో రోజు కూలితోపాటు పలావు ప్యాకెట్, అడిగిన వారికి లిక్కర్ బాటిల్ ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. తద్వార మేదరమెట్ల సమీపంలో జరిగే సిద్ధం సభకు జనసమీకరణలో ముందున్నామని అనిపించుకునేందుకు వైసీపీ అభ్యర్థులు నానా తంటాలు పడుతున్నారు.

ఆంధ్రజ్యోతి, ఒంగోలు

రాష్ట్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా సిద్ధం పేరుతో భారీ సభలను వైసీపీ నిర్వహిస్తోంది. అందులో భాగంగా ఆదివారం ఉమ్మడి జిల్లాలోని కొరిశపాడు మండలం మేదరమెట్ల సమీపంలో సభ జరగనుంది. సీఎం జగన్ పాల్గొననున్నారు. నిజానికి 3వ తేదీ జరగాల్సిన సభను జనసమీకరణ కోసం 10వ తేదీకి వాయిదా వేశారు. తదనుగుణంగా ఉమ్మడి జిల్లాలోని పార్టీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు లేని చోట్ల ప్రస్తుత ఇన్‌చార్జిలకు బాధ్యతలు అప్పగించారు. ఒంగోలులో ఆపార్టీ నాయకులతో విజయసాయిరెడ్డి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి నియోజకవర్గాల వారీ జనసమీకరణకు టార్గెట్ విధించారు. బుధవారం వెలిగొండ ప్రాజెక్టు వద్ద సభ ఏర్పాటు చేస్తే తిరిగి ఆప్రాంతం నుంచి 'సిద్ధం'కు జనసమీకరణ కష్టమవుతుందని భావించి అక్కడ సభను రద్దు చేసుకున్నారు. సీఎం కూడా ఈ విషయాన్ని నాయకులకు గుర్తు చేస్తూ సిద్ధం సభకు రెడీ కావాలని స్పష్టం చేసి వెళ్లారు. దీంతో రంగంలోకి దిగిన వైసీపీ అభ్యర్థులకు ప్రజల నుంచే కాక పార్టీ శ్రేణుల నుంచీ సమస్యలు ఎదురయ్యాయి. మీరు వాహనాలు పంపగానే మేము జనాన్ని తరలించేందుకు సిద్ధంగా లేమంటూ కిందిస్థాయి నాయకులు అనేకచోట్ల తేల్చిచెప్పారు. దీంతో ఆగమేఘాలపై లోక్‌సభ స్థాయి అభ్యర్థి, ఇతర నాయకులు జోక్యం చేసుకొని మీరేమైనా చేయండి భారీగా జనసమీకరణ జరగాల్సిందేనంటూ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థులకు హుకుం జారీ చేశారు. అయినప్పటికీ.. ఇటు పార్టీ నాయకులను, అటు శ్రేణులను కదిలించేందుకు ఇప్పటి నుంచే మేమెక్కడ ఖర్చు పెట్టాలంటూ కొందరు అభ్యర్థులు వెనకడుగు వేసినట్లు తెలిసింది. దీంతో ఒంగోలు లోక్‌సభ పరిధిలో ఎక్కువ నియోజకవర్గాలకు ఎంపీ అభ్యర్థి ద్వారా రూ.కోటి నుంచి రూ.నాలుగు కోట్ల వరకు పంపినట్లు తెలుస్తోంది. ఉమ్మడి జిల్లాలో ఇలా డబ్బులు అందిన అసెంబ్లీ నియోజకవర్గాల్లో సభకు రెడీ కావాలంటూ తాయిలాల పంపిణీ ప్రారంభించారు. నిధులు అందని చోట వాహనాలు వస్తాయి సిద్ధం కావాలంటూ ఖర్చులకు డబ్బులు ఇస్తామని మాత్రం చెబుతున్నారు. ఏదిఏమైనా వైసీపీ సభకు వెళ్లేందుకు పార్టీ శ్రేణులే సుముఖంగా లేరని తేలిపోయింది.

- పశ్చిమప్రాంతంలో కౌన్సిలర్‌కు రూ.2లక్షల చొప్పున పంపిణీ
- వలంటీర్లకు డబ్బులతోపాటు విలువైన బహుమతులు
- మార్కాపురంలో రైస్ కుక్కర్ల అందజేత
- సభకు జనం సిద్ధం కాకపోవడంతో వైసీపీ నేతల బెంబేలు



కౌన్సిలర్‌కు రూ.2లక్షలు

ముందుగా పట్టణ ప్రాంతాల్లోని కీలకమైన నాయకులను కదిలించేందుకు డబ్బుల పంపిణీని ప్రారంభించారు. ఇప్పటికే గిద్దలూరు, కనిగిరి నగర పంచాయతీలు, మార్కాపురం మున్సిపాలిటీలోని వైసీపీ కౌన్సిలర్లు, కౌన్సిలర్లు లేని వార్డుల్లో గతంలో పోటీ చేసి ఓడిపోయిన నాయకులకు డబ్బులు పంపారు. ఒక్కొక్కరికి రూ.2లక్షల చొప్పున అందజేసినట్లు తెలిసింది. మార్కాపురం నియోజకవర్గంలోని పొదిలిలో మాత్రం ఒక్కొక్కరికి రూ.లక్ష ఇచ్చినట్లు తెలుస్తోంది. దర్శిలోని కౌన్సిలర్లకు ముందుగానే ఖర్చుల కింద కొంత మొత్తం ముట్టజెప్పినట్లు సమాచారం. అద్దంకి, చీరాల కందుకూరులోనూ ఇదే తంతుకు రంగం సిద్ధమైంది. ఒంగోలులో గుట్టుచప్పుడు కాకుండా ఈ వ్యవహారం సాగించబోతున్నట్లు తెలిసింది. పూర్తిగా గ్రామీణ వాతావరణంతో ఉన్న కొండపి, పర్చూరు నియోజకవర్గాల్లో గ్రామాల వారీ ఎలా ముందుకు పోవాలన్న విషయంపై లెక్కలు వేస్తున్నారు.

మాకు సరే.. వచ్చే వారికి ఏంటి?

వైసీపీలోని కిందిస్థాయి నాయకులకు డబ్బులు ఇస్తూ భారీగా బస్సులు, ఇతర వాహనాలు పంపుతాము జనాన్ని తీసుకురావాలని వైసీపీ అభ్యర్థులు చెబుతున్నారు. అయితే నాయకులు మాత్రం వాహనం పెట్టగానే జనం ఎక్కే పరిస్థితి లేదని, సభకు వచ్చే వారి విషయం ఏంటని ప్రశ్నిస్తున్నట్లు తెలిసింది. ఆయా ప్రాంతాలలో రోజువారీ వ్యవసాయ, ఇతర పనులకు దినసరి కూలిపై వెళ్లే వారికి ఆ స్థాయిలో డబ్బులు ఇస్తేనే వాహనం ఎక్కే పరిస్థితి ఉందని కిందిస్థాయి నాయకులు చెబుతున్నట్లు తెలుస్తోంది. దీంతో ఆయా ప్రాంతాలను బట్టి సభకు వచ్చే వారికి ఒక్కొక్కరికి రూ.300 నుంచి రూ.600 వరకు చెల్లించేందుకు కూడా డబ్బులు సమకూర్చుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీనికితోడు వాహనాల్లో ఎక్కే వారికి పలావు పొట్లాలు, అవసరమైన వారికి క్వార్టర్ లిక్కర్ బాటిల్ కూడా ఏర్పాటు చేస్తామని చెబుతున్నట్లు తెలిసింది. ప్రత్యేక వాహనాలను ఎక్కువ సంఖ్యలో వైసీపీ రాష్ట్ర నాయకత్వమే పంపుతోంది. అందుకు అనుగుణంగా రాష్ట్రంలోని ఇతక ప్రాంతాల నుంచి కూడా ఆర్టీసీ బస్సులు సమకూర్చుతున్నారు. ఎక్కడికక్కడ స్థానిక విద్యా సంస్థల బస్సులు, ఇతర ప్రైవేట్ వాహనాలను సమకూర్చుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. సిద్ధం సభ కూడా ఆదివారమే జరుగుతున్నందున విద్యా సంస్థల యాజమాన్యాలపై ఒత్తిడి పెంచి వాహనాలను ఏర్పాటు చేస్తున్నారు.

వలంటీర్లకు అదనపు తాయిలాలు

వలంటీర్లకు ఇప్పటికే ఇచ్చిన రూ.5 వేల నగదుతోపాటు సిద్ధం సభకు ప్రజలను తరలించాలంటూ మరి కొన్ని బహుమతులు ఇవ్వడం ప్రారంభించారు. గురువారం మార్కాపురంలోని ఒక కళాశాలలో ఒక్కో వలంటీర్‌కు ఒక్కో రైస్‌కుక్కర్ ఇచ్చినట్లు సమాచారం. ఇలా డబ్బులు, గిఫ్టులు ఇచ్చే సమయంలో వారి వద్ద సెల్‌ఫోన్ లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిసింది.

పెద్ద సంఖ్యలో జనసమీకరణే లక్ష్యం!

సిద్ధం సభకు ఉమ్మడి ప్రకాశం, ఉమ్మడి గుంటూరు, ఉమ్మడి నెల్లూరు జిల్లాల నుంచి ఎక్కువ మంది ప్రజలను తరలించాలని వైసీపీ అధిష్ఠానం ఆదేశించినట్లు సమాచారం. మరీముఖ్యంగా ఉమ్మడి ప్రకాశం అందులోనూ అద్దంకి, చీరాల, పర్చూరు. ఒంగోలు, దర్శి, కొండపి ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున జనసమీకరణ చేయాలని నేతలను ఆదేశించారు. దూరంగా ఉన్న ఇతర నియోజకవర్గాలకు కూడా భారీ సంఖ్యలో టార్గెట్ ఇచ్చారు. ఒంగోలు నియోజకవర్గంలో గ్రామానికి 10 బస్సులు పంపుతామని నాయకత్వం చెప్పడంతో జనసమీకరణ బాధ్యత చూసే కిందిస్థాయి నాయకులు బిత్తరపోతున్నారు. ఇదెలా సాధ్యమని వారు ప్రశ్నించినట్లు తెలిసింది. సంతనూతలపాడు నియోజకవర్గంలో అయితే కొన్ని గ్రామాల వారు మాకు ఒకట్రెండు వాహనాలు చాలంటూ ఎదురు తిరుగుతుండటంతో తాయిలాలు మరింతగా ఇస్తామంటూ వారిని ఏమరపిస్తున్నట్లు తెలిసింది. అద్దంకిలో వైసీపీ అభ్యర్థి ముందుగానే డబ్బులతోపాటు వాహనాలు ఇస్తూ అందరికంటే మనమే ముందుండాలంటూ.. ఏవిషయంలోనూ వెనక్కు తగ్గకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసింది. ఇన్ని రకాల వ్యవహారాలు సాగిస్తున్నప్పటికీ అధిష్ఠానం ఇచ్చిన టార్గెట్‌కు అనుగుణంగా జనసమీకరణ జరిగే అవకాశాలు కనిపించడం లేదని వైసీపీలోని కిందిస్థాయి నాయకులు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తుండటం గమనార్హం.

ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలి

మహిళా దినోత్సవ సభలో జిల్లా ప్రధాన న్యాయాధికారి భారతి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న జిల్లా ప్రధాన న్యాయాధికారి భారతి, కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు (కలెక్టరేట్), మార్చి 8 : మహిళలు ఆత్మవిశ్వాసం, ఆశావహ దృక్పథంతో ముందడుగు వేసి ప్రతి రంగంలోనూ రాణించాలని జిల్లా ప్రధాన న్యాయాధికారి ఎ.భారతి పిలుపునిచ్చారు. ఆదిశగా వారిని ప్రోత్సహించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్త్రీ,శిశు సంక్షేమశాఖ, డీఆర్‌డీఏ, మెప్మా ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం భారతి మాట్లాడుతూ అసంబద్ధ ధోరణులను అధిగమించి నేడు మహిళలు ముందడుగు వేస్తున్నారన్నారు. వీరికి అందరూ వెన్నుదన్నుగా నిలవాలన్నారు. జిల్లాలో పనిచేస్తున్న 32 మంది న్యాయాధికారుల్లో 16మంది మహిళలు ఉన్నారని చెప్పారు. లింగ వివక్ష చూపకుండా మహిళల ఆసక్తిని తెలుసుకొని కుటుంబం, సమాజం మద్దతుగా నిలిస్తే దేశానికి వారు సమర్థవంతంగా సేవలను అందించగలుగుతారని తెలిపారు. కలెక్టర్ దినేష్‌కుమార్ మట్లాడుతూ మహిళా సాధికారత కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలను అమలు చేస్తున్నాయని తెలిపారు. దేశ ప్రగతిని వేగవంతం చేసేందుకు మహిళలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాయన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి శ్యాంబాబు మాట్లాడుతూ ఆపదలో ఉన్న మహిళలపై ఎలాంటి ఆర్థికభారం పడకుండా డీఎల్‌ఎస్‌ఏ న్యాయ సహకారం అందిస్తున్నదన్నారు. మహిళలు బాధితులుగా ఉన్న కేసులలో వారికి అవసరమైన సహాయం, ఆర్థిక ప్రయోజనం సత్వరమే అందేలా చూస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఉత్తమ సేవలందించిన ఐసీడీఎస్, డీఆర్‌డీఏ, మెప్మా విభాగాల్లో పనిచేస్తున్న మహిళలను పురస్కారాలతో సత్కరించారు. కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, డీఆర్‌డీఏ పీడీ వసుంధర, మెప్మా పీడీ రవికుమార్, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ మాధురి, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు గోవిందమ్మ పాల్గొన్నారు.

కొవిడ్ కార్మికులకు వెంటనే వేతనాలు చెల్లించాలి

సీఐటీయూ నాయకులు, కార్మికుల డిమాండ్

ఒంగోలులో ఎమ్మెల్యే బాలినేని ఇంటి వద్ద నిరసన

ఒంగోలు (కలెక్టరేట్), మార్చి 8: కొవిడ్ విపత్కర సమయంలో పనిచేసిన మునిసిపల్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న ఆరునెలల వేతనాన్ని వెంటనే ఇప్పించాలని సీఐటీయూ నాయకులు, కార్మికులు డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి నివాసం వద్ద శుక్రవారం వారు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ నగర కార్యదర్శి టి.మహేష్ మాట్లాడుతూ కొవిడ్ సమయం నుంచి సుమారు 150 మంది వరకు అదనపు కార్మికులుగా పనిచేస్తున్నారన్నారు. నెలల తరబడి వేతనాలు రాకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి కేవలం రూ.10వేల వేతనం మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. వారిని ఆప్కాస్‌లోకి తీసుకొని రూ.21వేల కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే బాలినేనిని కలిసి వినతి పత్రం అందజేయగా ఆయన సానుకూలంగా స్పందించి మునిసిపల్‌శాఖ మంత్రి సురేష్, సీడీఎం అధికారి శ్రీలక్ష్మికి ఫోన్ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో యూనియన్ బాధ్యులు యు.రత్నకుమారి, టి.విజయ, కె.వంశీ, బి.దివ్య, వాసు, కమల, కె.పద్మావతి, థామస్, శ్రీను, భారతి, మరియమ్మ, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.



బాలినేని కారు ఎదుట పారిశుధ్య కార్మికులు


ఉప్పుగుండూరు శివాలయంలో కల్యాణోత్సవం


కొండపి రామలింగేశ్వరస్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణం


ఒంగోలులో నందీశ్వరుడికి నమస్కరిస్తున్న భక్తులు


తాము తయారు చేసిన శివలింగాన్ని ఊరేగిస్తున్న చిన్నారులు

హరహర మహాదేవ!

భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి వేడుకలు ● ఆలయాలకు పోటెత్తిన భక్తజనం ● శివనామస్మరణతో మార్మోగిన దేవాలయాలు ● జమ్ములపాలెం 1,116 శివలింగాల వేదిక వద్ద రద్దీ

ఒంగోలులో దామచర్ల, మాగుంట, రామతీర్థంలో బీఎన్ ప్రత్యేక పూజలు ● హరిహరక్షేత్రంలో శిద్దా కుటుంబసభ్యుల అభిషేకాలు


సంతపేటలో శివలింగానికి భక్తుల అభిషేకం

ఒంగోలు(కల్చరల్), మార్చి, 8: మహాశివరాత్రి పర్వదిన వేడుకలు శుక్రవారం ఒంగోలు నగరంలో ఘనంగా జరిగాయి. ఉదయం నుంచే నగరంలోని కేశవస్వామిపేట శ్రీగంగా అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వర స్వామి దేవస్థానం, కొత్తపట్నం బస్టాండు శ్రీరాజరాజేశ్వరస్వామి దేవస్థానం, సంతపేట సాయిబాబా మందిరం, లాయర్‌పేట సాయిబాబా మందిరం, అంజయ్య రోడ్ పంచముఖ శివాలయం మొదలైన దేవస్థానాలకు భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. సంతపేట సాయిబాబా మందిరంలోని శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి దేవస్థానంలో నిర్వహించిన అభిషేక కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి పాల్గొనగా వేదపండితులు మతంపల్లి దక్షిణామూర్తి ఆయనకు స్వామి వారి ఆశీర్వాదం, శేషవస్త్రాలను బహూకరించారు. మందిర ట్రస్ట్ నిర్వాహకులు ఆళహరి చెంచలరావు ఘన స్వాగతం పలికారు. ఇక మహా శివరాత్రి, అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఒకే రోజు రావటంతో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామచర్ల జనార్దన్, నాగసత్యలత దంపతుల ఆధ్వర్యంలో సంతపేట సాయిబాబా మందిరంలో మహిళలకు చీర, పసుపు, కుంకుమలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆర్ల వెంకటరత్నం, నియోజకవర్గ అధ్యక్షురాలు నిడమానూరు పావని, పార్లమెంట్ కార్యదర్శి కేశన శేషమ్మ, మంగపాటి ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

అలాగే కేశవస్వామిపేట శ్రీగంగా పార్వతీ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి దేవస్థానంలో ఎంపీ మాగుంట వారిని దర్శించుకోగా, ఆలయ ప్రధాన అర్చకులు శంకరమంచి రామకృష్ణ శాస్త్రి ఆధ్వర్యంలో వేద ఆశీర్వచనాన్ని అందజేశారు. ఆలయ పాలకమండలి అధ్యక్షుడు ఈదుపల్లి గురునాథరావు, ఈవో డి.రజనీకుమారిలు స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాన్ని బహూకరించారు.

స్థానిక కొత్తపట్నం బస్టాండ్ శ్రీరాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ప్రధాన అర్చకులు మణికంఠ శర్మ ఆధ్వర్యంలో మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అష్టోత్తర శతనామ పూజలు జరిగాయి. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొనగా ఆలయ పాలకమండలి అధ్యక్షులు చాకిరి ధనుంజయ్, ఈవో పెద్దినేని అంజనీదేవి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఇక నగరంలోని కేశవస్వామిపేట శ్రీవిజయ దుర్గా దేవి దేవస్థానం, శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవస్థానం, లాయర్‌పేట మరకత రాజరాజేశ్వరస్వామి దేవస్థానం మొదలైన పలు ఆలయాలలో సైతం పరమేశ్వరునికి లింగోద్భవ కాల మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, విశేష అలంకరణలు, అష్టోత్తర శతనామ పూజలు ఘనంగా జరిగాయి.

ఒంగోలు మండలంలో..

ఒంగోలు(రూరల్): ఒంగోలు మండలం మహాశివరాత్రి వేడుకలు శుక్రవారం వైభవంగా జరిగింది. త్రోవగుంటలోని మూలస్థానేశ్వరుడి దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

మద్దిపాడు మండలంలో..

మద్దిపాడు: మండలంలోని నందిపాడు, మద్దిపాడు శివాలయాల్లో శుక్రవారం మహాశివరాత్రిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నందిపాడులోని గంగాపార్వతి కాశీవిశ్వేశ్వర స్వామి దేవాలయంలో ప్రధానార్చకులు రాజు పంతులు నేతృత్వంలో అభిషేకాలు జరిగాయి. మద్దిపాడులోని మల్లికార్జున సమేత స్వామి ఆలయంలో పూజారి గంగాధర్ పంతులు నేతృత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయాలను విద్యుద్దీపాలతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. భక్తులు శివాలయంలో జాగారం చేశారు. శివుని విశిష్టత గురించి గంగాధర్ పంతులు వివరించారు.

నాగులుప్పలపాడు మండలంలో..

నాగులుప్పలపాడు : మహాశివరాత్రి వేడుకలు మండలలో ఘనంగా జరిగాయి. చారిత్రాత్మక చదలవాడలోని శివాలయం, ఉప్పుగుండూరు శివాలయం, కనపర్తి ఏలేశ్వరస్వామి దేవాలయంతోపాటు మాచవరంలోని కాలభైరవస్వామి, నాగులుప్పలపాడులోని రామలింగేశ్వరస్వామి తదితర ఆలయాల్లో స్వామివార్లను దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. శివనామస్మరణతో శైవ క్షేత్రాలు మారుమోగాయి. శివపార్వతుల కళ్యాణ క్రతువు నిర్వహించారు.

మైనంపాడులో..

సంతనూతలపాడు: మండలపరిధిలోని మైనంపాడులో శుక్రవారం మహశివరాత్రి పండుగను పురస్కరించుకుని స్థానిక శివపార్వతుల ఆలయంలో మాచవరపు వెంకట్రావు దంపతులు, ఆళ్ల శ్రీనివాసరావు దంపతులు, చప్పిడి పవన్ ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలను అందజేశారు. రాత్రికి స్వామి వారి గ్రామోత్సవం ఘనంగా జరిగింది.

భక్తజన సంద్రంగా రామతీర్థం

చీమకుర్తి: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని దక్షిణకాశీగా విరాజిల్లుతున్న రామతీర్థం మోక్షరామలింగేశ్వరస్వామిని దర్శించుకోవటానికి భక్తులు పోటెత్తారు. జిల్లా నలువైపుల నుంచి విచ్చేసిన భక్తులతో రామతీర్థం భక్తజన సంద్రంగా మారింది. వేకువజాము నుంచే భక్తులతో క్యూలైన్లు కిటకిటలాడాయి. ప్రధాన పూజారి వాడరేవు సూర్యప్రకాశరావు పర్యవేక్షణలో విశేషపూజలు నిర్వహించారు. భక్తుల తాకిడికి అనుకున్న సమయం కన్నా ముందే అభిషేకాలు ముగించాల్సిన పరిస్థితి తలెత్తింది. సంతనూతలపాడు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి బీఎన్.విజయ్‌కుమార్ మోక్షరామలింగేశ్వరున్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ ఆవరణలో ఉన్న మాలల సత్రానికి వెళ్లి రూ.10వేలను అన్నదాన నిమిత్తం విరాళంగా అందజేశారు. పలువురు రాజకీయ నాయకులు, గ్రానైట్ వ్యాపారులు, అధికారులు స్వామివారిని దర్శించుకున్నారు. అలాగే చీమకుర్తిలోని హరిహరక్షేత్రంలో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, సతీమణి లక్ష్మీపద్మావతి, టీటీడీ బోర్డు సభ్యుడు శిద్దా సుధీర్‌కుమార్, శిద్దా పాండురంగారావు కుటుంబసభ్యులతో కలిసి విశేషపూజలు జరిపారు. పట్టణంలో సాక్షి రామలింగేశ్వరస్వామి, పల్లామల్లి , నేకునంబాదు, చంద్రపాడు, గోనుగుంట తదితర గ్రామాల్లోని శివాలయాల్లో భక్తులు శివరాత్రిని ఘనంగా జరుపుకున్నారు.

జమ్ములపాలెంలో..

టంగుటూరు: మహాశివరాత్రి సందర్భంగా శుక్రవారం మండలంలోని జమ్ములపాలెంలో ఉన్న 1,116 శివలింగాల వేదిక శివనామస్మరణతో మార్మోగింది. 108 శక్తిపీట సమేత 1,116 మహాలింగ సహిత శ్రీపంచముఖేశ్వరస్వామి వేదిక భక్తులతో కిటకిటలాడింది. దేవాలయంలో వేకువజామున 4గంటలకు సుప్రభాత సేవతో పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. రోజంతా భక్తులు క్యూ పద్ధతిలో శివలింగాలను స్పృశించి శివనామ స్మరణ చేశారు. అనంతరం మహాలింగ సహిత శ్రీపంచముఖేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. రాత్రి వరకు ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు, పూజలు కొనసాగాయి. గురువారం అర్ధరాత్రి 12.30గంటలకు మహాదేవుడు లింగరూపమైన సమయాన మహాలింగోద్భవ పూజను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కూచిపూడికి చెందిన శ్రీవిరాట్ కళానాట్యమండలి భజన బృందం వారు శివనామ కీర్తనలు ఆలపించారు. టీవీ ఆర్టిస్ట్ తెనాలికి చెందిన రామారావు బుర్రకథగానం శ్రావణానందంగా కొనసాగింది. ఉదయం 11 గంటల నుంచి ఒంగోలుకు చెందిన ఐక్యతా వెల్ఫేర్ సొసైటీ వారు భక్తులకు అన్నప్రసాద వితరణ కొనసాగించారు. సాయంత్రం 3గంటల నుంచి తెల్లవారి 6గంటల వరకు శ్రీరామాంజనేయ భక్త బృందం, చిన్ని కృష్ణ ఆధ్వర్యాన శివనామ సంకీర్తనలు కొనసాగాయి. సుమారు 6వేల మంది భక్తులు దర్శించుకున్నారు.

పసుకుదురులో.. అనంతవరం పంచాయతీ పసుకుదురులోని శ్రీగంగా పార్వత వర్ధిని సమేత శ్రీరామలింగేశ్వరస్వామి దేవస్థానంలో మహాశివరాత్రి మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం 7గంటలకు మొదలైన పూజా కార్యక్రమాలు రాత్రి వరకూ కొనసాగాయి. అన్నసంతర్పణ జరిగింది. రాత్రి 8గంటల నుంచి నెల్లూరు బాబీ ఈవెంట్స్ వారు నిర్వహించిన పాటకచేరి, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. వెలగపూడి, రావివారిపాలెం, ఆలకూరపాడు, పాకల, అనంతవరం, టంగుటూరు గ్రామాల భక్తులు కుటుంబ సభ్యులతో వచ్చి దేవాలయంలో పూజలు చేశారు. ప్రధాన అర్చకుడు సోమరాజు పల్లి మధుబాబు నేతృత్వంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

కొండపిలో..

కొండపి: శివరాత్రి పర్వదినం సందర్భంగా కొండపిలోని శ్రీ గంగాపార్వతీసమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. శుక్రవారం ఆలయ ఆవరణలో చుండూరి శివయ్య, సునీత దంపతులతో శివపార్వతుల కల్యాణం చేశారు. ఈ కార్యక్రమాన్ని అర్చకులు సిహెచ్ సాయిశర్మ, శివశర్మ నిర్వహించారు. రాత్రికి లింగోద్భవ కాల అభిషేకం, పల్లకీ సేవ చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో సాంబశివరావు పాల్గొన్నారు.

సంగమేశ్వరునికి ప్రత్యేక పూజలు

పొన్నలూరు(కొండపి): శివరాత్రి పండుగ సందర్భంగా ప్రసిద్ధి చెందిన సంగమేశ్వర ఆలయంలో టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి దామచర్ల సత్యనారాయణ సతీ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.


రామతీర్థంలోని మోక్షరామలింగేశ్వరస్వామి మూలవిరాట్


మైనంపాడులో గ్రామోత్సవం


ఒంగోలు నగరం కొత్తపట్నం బస్టాండు సమీపంలోని ఆలయంలో పాల అభిషేకం


ఒంగోలులో ఎంపీ మాగుంట పూజలు


త్రోవగుంటలోని శ్రీమూలస్థానేశ్వరస్వామి


భక్తులతో నిండిపోయిన జమ్ములపాలెంలో 1,116 శివలింగాల వేదిక


రామతీర్థంలో పూజలు చేస్తున్న విజయ్‌కుమార్


హరిహరక్షేత్రంలో శిద్దా రాఘవరావు, కుటుంబసభ్యుల పూజలు


రామతీర్థంలో క్యూలైన్‌లో బారులు తీరిన భక్తులు

జగన్ పాలనలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం


మాట్లాడుతున్న జయంత్‌బాబు

మద్దిపాడు, మార్చి 8 : జగన్ పాలనలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయని టీడీపీ మండల అధ్యక్షుడు మండవ జయంత్‌బాబు పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చెందిన 28 పథకాలను పక్కన పెట్టారని ఆరోపించారు. శుక్రవారం మద్దిపాడులోని టీడీపీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. టీడీపీ, జనసేన పార్టీ నాయకులు సమష్టిగా పనిచేసి వైసీపీ అరాచకాలను ఎండగట్టాలన్నారు. చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు. రాష్ట్ర ప్రధానకార్యదర్శి అడకా స్వాములు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం గ్రామ పంచాయతీలను నిర్వీర్యం చేసి సర్పంచ్‌లకు ప్రాధాన్యం లేకుండా చేశారన్నారు. సమావేశంలో నాయకలు మండవ గోపీనాథ్, అద్దేపల్లి దుర్గాభవాని, దేవబత్తిన ప్రసాద్, రెబ్బవరపు ప్రభాకర్, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

అర్హత ఉన్న ఆయాలకు ఉద్యోగోన్నతి కల్పించాలి


వినతిపత్రం అందజేస్తున్న ఆయాలు

మద్దిపాడు, మార్చి 8: అర్హత ఉన్న ఆయాలకు ఉద్యోగోన్నతులు ఇవ్వాలని, లేకపోతే ఈనెల 11వ తేదీ నుంచి నిరాహార దీక్షలు చేపడతామని అంగన్‌వాడీ, ఆయాల సంఘ అధ్యక్ష, కార్యదర్శులు జయప్రద, ధనలక్ష్మి తెలిపారు. ఈమేరకు శుక్రవారం మద్దిపాడులో ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసు యూడీసీ గాలిబ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంతనూతలపాడు మండలం బొడ్డపాటివారిపాలెం, మద్దిపాడు మండలం నేలటూరు1 అంగన్‌వాడీ సెంటర్లలో పనిచేస్తున్న హెల్పర్లకు ఉద్యోగోన్నతులు ఇవ్వకుండా తాత్సారం చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే ఉద్యోగోన్నతులు ఇవ్వకుంటే నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు.

మహిళల శ్రమను గుర్తించని ప్రభుత్వాలు

సంతనూతలపాడు, మార్చి 8: ప్రస్తుతం దేశంలోను, రాష్ట్రంలోను మహిళల శ్రమను గుర్తించని ప్రభుత్వాలు ఉన్నాయని అంగనవాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధానకార్యదర్శి ఈదరఅన్నపూర్ణ అన్నారు. శుక్రవారం మైనంపాడు విజ్ఞాన కేంద్రంలో కిలారి రాజ్యం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అన్నపూర్ణ మాట్లాడుతూ సమానపనికి సమాన వేతనం కోసం చట్ట సభల్లో పోరాడుతున్న గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంతనూతలపాడులో జరిగిన ఓ కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి ఎన్.మాలతి మాట్లాడుతూ మహిళలు మగవారితో సమానం పనిచేస్తున్న వారి హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని విమర్శించారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు అంతర్జాతీయ మహిళ దినోత్సవ శుభాకాంక్షలను తెలిపారు. కార్యక్రమంలో అనురాధ, విజయ, సుమతి, సుబ్బమ్మ, తిరుపతమ్మ, కోటేశ్వరి పాల్గొన్నారు.

చంద్రబాబు ప్రజాగళం సభావేదిక పరిశీలన

● ఎమ్మెల్యే స్వామి పలు సూచనలు


సభావేదికను పరిశీలిస్తున్న వెంకటేశ్, ఎమ్మెల్యే స్వామి, దామచర్ల సత్య

టంగుటూరు, మార్చి 8: టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ఈనెల 11వ తేదీ మధ్యాహ్నం 3గంటలకు టంగుటూరులో నిర్వహించనున్న ప్రజాగళం సభ ప్రాంతాన్ని శుక్రవారం సాయంత్రం టీడీపీ నేతలు పరిశీలించారు. జాతీయ రహదారిలో దక్షిణ ఫ్లైఓవర్ సర్వీస్ రోడ్డు పక్క పొలంలో కార్యక్రమం జరగనున్న నేపథ్యంలో సభావేదికను పరిశీలించేందుకు చంద్రబాబు కార్యక్రమాల కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్ వచ్చారు. ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్యలతో కలసి శుక్రవారం సాయంత్రం ఆయన సభావేదిక వద్దకు చేరుకున్నారు. అక్కడ ఏర్పాట్లను పరిశీలించారు. సభావేదిక కోసం సుమారు 10 ఎకరాల పొలాన్ని చదును చేశారు. వేదిక వెనుక వైపు హెలిప్యాడ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అందుకు కావలసిన స్థలాన్ని గుర్తించారు. ఈ సందర్భంగా వెంకటేష్ సభ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. అనంతరం వెంకటేష్ మాట్లాడుతూ సమస్యలపై ప్రజలు చంద్రబాబుకు నేరుగా అర్జీలు ఇచ్చేందుకు అవకాశం ఉందని, అర్జీ ఇవ్వదలచుకున్న వారు వాటితో సిద్ధంగా రావాలని చెప్పారు. వేదిక వద్దనే అర్జీలు రాసే వలంటీర్లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. టీడీపీ ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లో చంద్రబాబు చేతికి వచ్చిన అర్జీలు పరిష్కరిస్తారని చెప్పారు. సభకు కొండపి నియోజకవర్గం నుంచి 20 వేల జనాభా వచ్చేలా చూడాలన్నారు. రాత్రీపగలు తేడా లేకుండా వేదిక ఏర్పాట్లలో కార్మికులు నిమగ్నమయ్యారు. ఈ కారక్రమంలో టంగుటూరు మండల పార్టీ అధ్యక్షుడు కామని విజయకుమార్, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, తెలుగు రైతు నేత బెజవాడ వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు కామని నాగశ్రీను, జమ్ములపాలెం నాయకుడు మక్కెన వెంకట్రావు ఉన్నారు.

టీడీపీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

● పార్టీ నగర ఉపాధ్యక్షుడు భాస్కర్


పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న భాస్కర్

ఒంగోలు(రూరల్), మార్చి8: త్వరలో జరిగే ఎన్నికల్లో టీడీపీ విజయానికి కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ నగర ఉపాధ్యక్షుడు నడిపినేని భాస్కర్ పిలుపునిచ్చారు. ఒంగోలు నగరం 10వడివిజన్‌లోని కొప్పోలులో ఏర్పాటు చేసిన టీడీపీ కార్యాలయాన్ని శుక్రవారం సాయంత్రం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ 10వ డివిజన్‌లోని కార్యకర్తలందరికీ నిరంతరం అందుబాటులో ఉంటానని తెలిపారు. ప్రతి కార్యకర్త బాధ్యతగా పనిచేయాలని కోరారు. టీడీపీ గెలుపే ధ్యేయంగా ప్రచారం నిర్వహించాలని చెప్పారు. చంద్రబాబు నాయుడును మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత గ్రామస్థులపై ఉందని సూచించారు. దామచర్ల జనార్దన్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుకుని నియోజకవర్గాన్ని ఆదర్శంగా అభివృద్ధి చేసుకుందామని కోరారు. వైసీపీ నాయకులు అబద్ధపు హామీలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో 10వడిజన్ అధ్యక్షుడు వీరగంధం శ్రీనివాసరావు, నాయకులు బొడపాటి హరిబాబు, కాలె మస్తాన్‌వలి, మన్నె హనుమంతరావు, ఈదర శ్రీమన్నారాయణ, కోటయ్య, గద్దల వెంకటేశ్వర్లు, ఈదర వంశీ, షేక్ అహ్మద్, కాట్రగడ్డ వెంకట్రామయ్య, కావూరి క్రిష్టయ్య, షేక్ మస్తాన్ (పప్పు), షేక్ హుసేన్ తదతరులు పాల్గొన్నారు.

తొమ్మిది నెలల్లో అన్ని సదుపాయాలు కల్పిస్తాం

● ఎమ్మెల్యే బాలినేని

ఒంగోలు(కలెక్టరేట్), మార్చి 8 : పేదలకు పట్టాలు ఇచ్చిన స్థలాల్లో తొమ్మిదినెలల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి మోడల్ టౌన్‌షిప్‌గా తయారు చేస్తానని ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఒంగోలు నగరంలోని పలు డివిజన్లలో శుక్రవారం పట్టాలు పొందిన లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలు, గిఫ్ట్‌ప్యాకెట్లను ఎమ్మెల్యే బాలినేని, సతీమణి శచీదేవిలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో పేదలకు ఇంటి స్థలాలను ఇచ్చేందుకు ఎన్ని అడ్డంకులు ఎదురైనా వాటిని అధిగమించి పట్టాలు పట్టాలు ఇస్తున్నట్లు చెప్పారు. పేదలకు ఎప్పుడు అండగా ఉంటానని తెలిపారు. కార్యక్రమాల్లో ఆయా డివి జన్ల కార్పొరేటర్లు పాల్గొన్నారు.

20 లక్షల మందితో సిద్ధం సభ : ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని మేదరమెట్లలో ఈనెల 10వతేదీన జరగనున్న సిద్ధం సభను 20 లక్షల మందితో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఎమ్మెల్యే బాలినేని తెలిపారు. స్థానిక లాయర్‌పేటలోని తన నివాసంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిద్ధం సభ ముగిసిన వెంటనే వైసీపీ ఎన్నికల ప్రచారం ప్రారంభమవుతుందని చెప్పారు. జిల్లా నలుమూలల నుంచి భారీ ఎత్తున ప్రజలు తరలివెళ్లేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు.

నేడు ఎస్‌జీటీల సర్టిఫికెట్ల పరిశీలన : డీఈవో

ఒంగోలు(విద్య), మార్చి 8 : అర్హులైన సెకండరీ గ్రేడ్ టీచర్లకు స్కూలు అసిస్టెంట్ స్పెషల్ ఎడ్యుకేషన్ ఉద్యోగోన్నతులు ఇచ్చేందుకు శనివారం ఒంగోలులోని జిల్లా విద్యాశాఖాధికార్యాలయంలో సర్టిఫికెట్ల పరిశీలన నిర్వహిస్తున్నట్లు డీఈవో సుభద్ర శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు తమ సేవా పుస్తకాలు, విద్యార్హతల సర్టిఫికెట్లు, ఇతర ధృవీకరణపత్రాలతో హాజరు కావాలన్నారు. సర్టిఫికెట్ల పరిశీలన అనంతరం ఉద్యోగోన్నతి కౌన్సెలింగ్ జరుగుతుందన్నారు.

అలరించిన రైజింగ్ రాక్స్


ఘంటసాలకు నివాళులర్పిస్తున్న గాయకులు

ఒంగోలు(కల్చరల్), మార్చి, 8 : సీవీఎస్ రైజింగ్ రాక్స్ పేరుతో శుక్రవారం ఒంగోలులోని సీవీఎస్ రీడింగ్ రూము ప్రాంగణంలో ఏర్పాటుచేసిన సంగీత విభావరి ప్రేక్షకులను విశేషంగా అలరించింది. ముందుగా నిర్వాహకులు డాక్టర్ టి.చందు, చాందినీల ఆధ్వర్యంలో ఘంటసాల వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాశివరాత్రి, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సంగీత విభావరి ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అనంతరం చందు, ఎస్‌వీప్రసాద్, నున్నా శ్రీనివాసరావు, డి.బుజ్జిబాబు, హరిబాబు, కొండారెడ్డి, అర్జున్ కర్నాటి, బసిరెడ్డి, సీహెచ్.రాంబాబు, మా మూర్తి, రావి ఆంజనేయులు, చాందినీ, సుహాసిని, లక్ష్మీప్రియ, డాక్టర్ మున్నంగి రాజకుమారి వంటి పలువురు గాయకులు పలు గీతాలను రసరమ్యంగా ఆలపించారు. గుర్రం కృష్ణ వ్యాఖ్యాతగా, గాయకులు డి.కోటేశ్వరరావు మ్యూజిక్ ట్రాక్స్ అరేంజర్‌గా వ్యవహరించారు.

టీడీపీతోనే మహిళల అభ్యున్నతి

• నియోజకవర్గ అభ్యర్థి బీఎన్



కరపత్రాలను అందజేస్తున్న బీఎన్, కందుకూరి బాబు

సంతనూతలపాడు, మార్చి 8: టీడీపీతోనే మహిళల అభ్యున్నతి సాధ్యమని, నాడు తెలుగుదేశం పాలనీలో వారి అభివృద్ధి కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన గొప్ప నేత చంద్రబాబునాయుడు అని టీడీపీ-జనసేన ఉమ్మడి అభ్యర్థి బీఎన్.విజయ్‌కుమార్ పేర్కొన్నారు. రుద్రవరం గ్రామంలో శుక్రవారం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. తొలుత అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి మహిళలకు చీరలను పంచారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ టీడీపీ మేనిఫెస్టోను వివరిస్తూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని బీఎన్‌కోరారు. జనసేన పార్టీ సమన్వయకర్త కందుకూరు బాబు మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజల నడ్డి విరుస్తున్న నిరంకుశ వైసీపీ ప్రభుత్వాన్ని తరిమి కొట్టాలంటే బీఎన్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర సెక్రటరీ అడకా స్వాములు, మండల అధ్యక్షుడు మద్దినేని హరిబాబు, నాయకులు కూకట్ల శరత్, ఎ.సుమతి, ఆర్.అంకారావు, ఎం.ఫణి, కె.గోపి. నరసింహా రావు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన



శిబిరంలో వైద్యపరీక్షలు చేయించుకుంటున్న స్థానికులు

ఒంగోలు(విద్య), మార్చి 8 : ఒంగోలులోని క్విస్ ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వెంగముక్కలపాలెంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కిమ్స్ హాస్పటల్ సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందించారు. స్థానిక పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. కిమ్స్ జనరల్ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ రామాంజనేయులు, డాక్టర్ ఎస్.మహిత, కంటి వైద్య నిపుణులు ప్రవీణ్ వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో కళాశాల ఫౌండర్ చైర్మన్ నిడమానూరి సూర్యకళ్యాణచక్రవర్తి, వైస్‌చైర్మన్ శ్రీగాయత్రి, ప్రిన్సిపాల్ దక్షిణామూర్తి, అంజిరెడ్డి, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ ధనమూర్తి పాల్గొన్నారు.

నగరంలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్



బీఎస్ఎఫ్ సిబ్బందితో కవాతు చేస్తున్న పోలీసు అధికారులు

ఒంగోలు క్రైం, మార్చి7: రానున్న ఎన్నికలు సజావుగా జరిగేందుకు ఒంగోలు నగరంలో పోలీసులు ప్రత్యేక దళాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎస్పీ పి.పరమేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక మారుతీ నగర్, వెంకటేశ్వర కాలనీ, కేశవరాజుకుంట, గోపాల్‌నగరం, కమ్మపాలెం, ఇస్లాంపేట తదితర ప్రాంతాలలో బీఎస్ఎఫ్ దళాలతో కలిసి సీఐ జగదీష్, భక్తవత్సలరెడ్డి నేతృత్వంలో ఫ్లాగ్ మార్చ్ జరిగింది. ప్రజలకు ఎన్నికలలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ప్రజలు నిర్భయంగా తమ ఓటుహక్కు వినియోగించుకోవాలని వారు సూచించారు. అదేవిధంగా ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని కోరారు.


హాకీ పోటీలను ప్రారంభించిన మంత్రి



మాట్లాడుతున్న మంత్రి నాగార్జున

సంతనూతలపాడు, మార్చి 8: మైనంపాడు జడ్పీ హైస్కూల్ క్రీడామైదానంలో సీనియర్ మహిళా అంతర్‌జిల్లా హాకీ చాంపియన్ షిప్-2024 పోటీలను మంత్రి మేరుగ నాగార్జున శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యం బాగుంటుందన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. ప్రారంభమైన క్రీడలను కొంతసేపు మంత్రి నాగార్జున తిలకించారు. ఈ పోటీల్లో 13 జిల్లాల నుంచి మొదటిరోజు జరిగిన పోటీల్లో పాల్గొన్నారు. కాగా పోటీల్లో భాగంగా ఎన్‌టీఆర్ జిల్లాతో ప్రకాశం జట్టు తలపడింది. 2-0 తేడాతో ఎన్టీఆర్ జిల్లా విజయం సాధించింది. ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్న కాజ్ సంస్థ ప్రతినిధి చక్రవర్తి 50 మంది క్రీడాకారులకు షూస్‌ను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో హాకీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు బీఎ.చాణుక్యరాజు, థామస్‌పీటర్, జ్ఞానేశ్వరరెడ్డి, ఎ.సుందరరామిరెడ్డి, రవిరాజ, హెచ్ఎం నరసింహారావు, గొడుగు మస్తాన్, డైట్ ప్రిన్సిపాల్ సుబ్బారావు, జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి వనజ పాల్గొన్నారు.

షాదీఖానా వద్ద వినూత్న నిరసన



అక్బర్ విషధారణలో బుజ్జి నిరసన

ఒంగోలు(కలెక్టరేట్), మార్చి 8: ఒంగోలులో ముస్లిం షాదీ ఖానా నిర్మాణానికి 21 ఏళ్లా..? అంటూ అక్బర్ చక్రవర్తి వేషధారణతో ముస్లిం జాగరణ్ మంచ్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ మహ్మద్ బుజ్జి వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. గురువారం స్థానిక ఇస్లాంపేటలోని మదీనా మసీదు వద్ద ముస్లిం పెద్దలతో కలిసి అక్బర్ వేషధారణతో నిరసన వ్యక్తం చేశారు. పాలకులు ముస్లింల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. 2003లో షాదిఖానాకు శంకుస్థాపన జరిగిందన్నారు. తదనంతరం ఎవరూ పట్టించుకోలేదని, టీడీపీ మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ కాలంలో 70శాతం వరకు కింది అంతస్తు భాగం పూర్తి చేశారన్నారు. ఆ తర్వాత ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డిపై అంతస్తును నిర్మించి 21ఏళ్ల తర్వాత షాదీఖానా ప్రారంభించారన్నారు. ముస్లింల సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు పాలకులు సహకరించాలని ఆయన కోరారు.

శనీశ్వరాలయంలో సత్య పూజలు



ఆశీర్వచనం అందుకుంటున్న సత్య కుటుంబ సభ్యులు

జరుగుమల్లి (కొండపి), మార్చి 8 : నర్సింగోలులోని శనీశ్వరాలయంలో టీడీపీ సీనియర్ నాయకుడు దామచర్ల పూర్ణచంద్రరావు దంపతులు, ఆయన తనయుడు, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సత్యలు సతీసమేతంగా శుక్రవారం మధ్యాహ్నం ప్రత్యేక పూజలు చేశారు. అదే విధంగా అలయ ప్రాంగణంలో ఉన్న లింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

పొగాకు రైతుకు పరామర్శ

చిర్రికూరపాడు గ్రామానికి చెందిన నలదల రఘు అనే రైతుకు చెందిన పొగాకు ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో బ్యారన్‌లోని పొగాకు పూర్తి దగ్ధం కాగా ఆర్థికంగా నష్టం జరిగింది. విషయం తెలుసున్న టీడీపీ ఆర్గనైజింగ్ కార్యదర్శి దామచర్ల సత్యనారాయణ శుక్రవారం గ్రామానికి వెళ్లి రఘును పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పోకూరి రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

ఒకరికి ముగ్గురు..కొండపిలో జోరుగా ప్రచారం

ఇంటింటికీ వెళుతున్న ఎమ్మెల్యే స్వామి,

టీడీపీలో చేరికలపై దృష్టి

పార్టీ ముఖ్యనేతలు, క్రియాశీలక కార్యకర్తలను కదిలిస్తున్న సత్య

సీనియర్లను రంగంలోకి తెచ్చే పనిలో 'డీపీఆర్'

భారీ మెజార్టీ లక్ష్యంగా పయనం

పలు గ్రామాల్లో సానుకూల స్పందన



ఎమ్మెల్యే స్వామి సమక్షంలో టీడీపీలో చేరిన నాయకులు



గ్రామాల్లో ఆత్మీయ సమావేశాలకు హాజరైన మహిళలతో సత్య

ఒంగోలు, మార్చి 8 (ఆంధ్రజ్యోతి) : కొండపి నియోజకవర్గంలో గెలుపుపై ఏ మాత్రం అనుమానం కూడా లేకపోయినా అక్కడ ఈసారి భారీ మెజార్టీ సాధనే లక్ష్యంగా టీడీపీ పనిచేస్తున్నది. ఎమ్మెల్యే డాక్టర్ డీఎస్‌బీవీ.స్వామికి అండగా పార్టీలో రాష్ట్ర స్థాయి నేతగా ఎదిగిన దామచర్ల సత్యనారాయణ(సత్య) కీలకంగా పనిచేస్తుండగా, వారికి నిత్యం మార్గదర్శనం చేస్తూ సీనియర్ నేత దామచర్ల పూర్ణచంద్రరావు ఇలా ముగ్గురు పనిచేస్తున్నారు. గత 30 ఏళ్ళుగా దామచర్ల కుటుంబం కొండపి సెగ్మెంట్ టీడీపీని నడిపిస్తున్న విషయం విదితమే. తొలిసారి 1994లో కొండపి నుంచి టీడీపీ తరుపున ఎమ్మెల్యేగా గెలిచిన దివంగత దామచర్ల ఆంజనేయులు రెండుసార్లు మంత్రిగా పనిచేశారు. అంతేకాక ఆంజనేయులు తర్వాత ఆయన వారసులు పూర్తి పట్టు సాధించారు. ఈ క్రమంలో 2009లో కొండపి రిజర్వుడ్ స్థానంగా మార్పు జరగ్గా ఆ కుటుంబంలో మనిషిగానే గుర్తింపు ఉన్న వారి స్వగ్రామమైన తూర్పునాయుడుపాలెంకు చెందిన డాక్టర్ స్వామిని రంగంలోకి దింపడంతో పాటు ఆర్థిక, అంగబలం అంతా దామచర్ల కుటుంబమే సమకూర్చి నడిపింది. ఈ క్రమంలో 2014, అలాగే 2019 ఎన్నికల్లో వరుసగా రెండుసార్లు ఎమ్మెల్యేగా స్వామి గెలుపొందగా ఆ విజయంలో దివంగత మాజీ మంత్రి ఆంజనేయులు కుమారుడు దామచర్ల పూర్ణచంద్రరావు, అలాగే పూర్ణచంద్రరావు కుమారుడైన దామచర్ల సత్య కీలకంగా పనిచేశారు. అయితే ఈసారి ఎన్నికల్లో స్వామిని ఎలాగైనా ఓడించాలన్న పట్టుదలతో ఉన్న సీఎం జగన్ అక్కడ దీటైన అభ్యర్థి అంటూ జిల్లా మంత్రి ఆదిమూలపు సురేష్‌ను రంగంలోకి తెచ్చారు. అయితే సొంత పార్టీలో అసమ్మతులు, లుకలుకలు, వర్గపోరుతో ఆయన సతమతం అవుతుండగా, మూడోసారి స్వామిని గెలిపించుకోనేందుకు టీడీపీ శ్రేణులు మరింత ఉత్సాహం చూపుతున్నారు. ఈ క్రమంలో పార్టీ పరంగా కొండపి నియోజకవర్గాన్ని పూర్తిగా భుజాన వేసుకొని నడిపిస్తున్న టీడీపీ యువనేత దామచర్ల సత్య మరింత క్రియాశీలకంగా దృష్టి సారించారు. ప్రస్తుతం రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొంది ఉత్తరాంధ్ర జిల్లా ఇన్‌చార్జిగా వ్యవహరిస్తూ బిజీబిజీగా ఉంటున్నా సొంతదైన కొండపి సెగ్మెంట్‌ను అంతకన్నా మిన్నగానే చూస్తున్నారు. ఎమ్మెల్యే స్వామి స్థానికంగా ఉండి అన్ని పనులు పర్యవేక్షిస్తుండగా ఆయనకు అండగా అన్ని వ్యవహారాలలో సత్య స్పీడ్ పెంచారు. పార్టీ ఆదేశాలకు అనుగుణంగా బాబు ష్యూరిటీ, సూపర్ సిక్స్ పథకాల ప్రచారం, బూత్‌స్థాయి కార్యకర్తలతో కార్యక్రమాల నిర్వహణతో పాటు ఆయా గ్రామాల నుంచి పార్టీలోకి వచ్చే వారితో, స్థానికులతోనూ సమన్వయం చేసుకుంటున్నారు.దీంతో భారీగా టీడీపీలోకి భారీగా చేరికలు సాగుతున్నాయి. సింగరాయకొండ వంటి వాటిపై ఎమ్మెల్యే స్వామి ప్రత్యేక దృష్టి సారించారు. కాగా యువనేత సత్య మండల, నియోజకవర్గ స్థాయి నేతలతో నిత్యం టచ్‌లో ఉంటూ కీలక సమావేశాలకు హాజరై దిశానిర్దేశం చేస్తున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో గత నెలలో పలు మండలాల్లో గ్రామగ్రామాన ఆత్మీయ సమావేశాలు నిర్వహించి మండలస్థాయిలోని వారినే కాక గ్రామస్థాయి ముఖ్యనేతలను కార్యోన్ముఖులను చేశారు. ఇక వారిద్దరికి అండగా వారి పనిని మరింత సులువు చేస్తూ సీనియస్ నేత దామచర్ల పూర్ణచంద్రరావు దాదాపు నెల రోజులుగా నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న టీడీపీ నేతలలో నియోజకవర్గంపై పూర్తి స్థాయిలో అవగాహన, 30 ఏళ్ళుగా ప్రతి గ్రామ కార్యకర్తలతోను సన్నిహిత సంబంధాలు ఉన్న ఏకైక వ్యక్తి పూర్ణచంద్రరావుకాగా ఆ అనుభవం, అవగాహనను ఉపయోగిస్తున్నారు. రోజుకు రెండు, మూడు గ్రామాల్లో పర్యటించి ప్రజలను ప్రభావితం చేసే సీనియర్లు, అలాగే ప్రత్యేకించి మహిళలతోనూ మాట్లాడుతూ సంసిద్ధం చేస్తున్నారు. అలా నియోజకవర్గంలో ఒకరికి..ముగ్గురు నిత్యం ఎన్నికల పనిలో ఉండటంతో పార్టీ శ్రేణులు మరింత ఉత్సాహంగా పనిచేస్తున్నారు. కొండపిలో వరుసగా మూడో సారి పసుపు జెండాను ఎగురవేయడంతో పాటు స్వామిని భారీ మెజార్టీతో గెలిపిస్తాయన్న ధీమాను వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం



కిమ్స్‌లో కేక్ కట్ చేస్తున్న వైద్యసిబ్బంది

• పలు సంఘాల ఆధ్వర్యంలో సన్మానాలు

ఒంగోలు(కల్చరల్), మార్చి, 8: అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుక్రవారం పలు సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖ మహిళలు, సమాజ సేవకులను ఘనంగా సత్కరించారు.

● స్థానిక దేవుడిచెరువు వేదిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షురాలు షేక్ సిద్దాంబి ఆధ్వర్యంలో ముందుగా సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రముఖ కవయిత్రి మారేపల్లి సూర్యకుమారి మాట్లాడుతూ సావిత్రబాయ్ పూలే మహిళల అభ్యున్నతి కోసం ఎంతో కృషిచేశారన్నారు. అనంతరం వివిధ రంగాల్లో విశేష కృషి చేస్తున్న లక్ష్మీకుమారి, జి.లీలారాణి, తమ్మిశెట్టి రమాదేవి, పొత్తూరి పద్మ, యశోద శివకుమారి, మారేపల్లి సూర్యకుమారిలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జి.గురవారెడ్డి, పి.శివ, ఆదిలక్ష్మి, పి.మురళి, అంగలకుర్తి ప్రసాదు, డి.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

● ఒంగోలు మహిళా ఆర్ఎంపీ డాక్టర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక విజేత హాస్పటల్ ఎండీ డాక్టర్ సరోజినీదేవిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘ ప్రెసిడెంట్ జి.ఆంథోనిరాణి, కార్యదర్శి ఎ.శాంతి, మాధవి, నాగమణి, జి.లీలారాణి, అన్నామణి, స్వర్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వారు స్థానిక కర్నూల్ రోడ్డులోని అంధ విద్యార్థుల పాఠశాలలో పండ్లు పంపిణీ చేశారు.

● స్థానిక మండల రెవెన్యూ కార్యాలయ ప్రాంగణంలోని ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మహిళా అధ్యక్షురాలు వనజ ఆధ్వర్యంలో ముందుగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం సీనియర్ మహిళా ఉద్యోగులు మద్దాలి లక్ష్మీగాయత్రి, సుజాత, అనుపమ, ఎస్.వనజా, ఎ.మంజులతలను సత్కరించారు. కార్యక్రమంలో టౌన్ సెక్రటరీ ఎం.శ్రీను, ట్రెజరర్ ఏసురత్నం, దీపక్‌బాబు, అనుమల సురేష్, ఈదర విజయభాను, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల్లో..

ఒంగోలు(విద్య): స్థానిక రైజ్ కృష్ణసాయి విద్యా సంస్థల్లో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు కరస్పాండెంట్ శిద్దా హనుమంతరావు తెలిపారు. రాగ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఎ.చైతన్యరెడ్డి, ఎన్.ధనలక్ష్మి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. అనంతరం మహిళా అధ్యాపకులు, డాక్టరేట్‌ను సాధించిన అధ్యాపకులను సన్మానించారు. కార్యక్రమంలో రాగ చీఫ్ అడ్వయిజర్ శిద్దా ప్రవల్లిక, రొండ నాగలక్ష్మి, కళాశాల డైరెక్టర్ ఏవీ.భాస్కరరావు, ప్రిన్సిపాల్ కేవీ.సుబ్రహ్మణ్యం, సురేఖ, శిరీష తదితరులు పాల్గొన్నారు.

● ఆంధ్రకేసరి యూనివర్శిటీలో మహిళా దినోత్సవం వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నిర్మలాకుమారి అధ్యక్షతన జరిగింది. వైస్‌చాన్స్‌లర్ మారెడ్డి అంజిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ బి.హరిబాబు, కొండా జయంతి, డి.కళ్యాణి, కె.పద్మావతి, అనీలాకుమారి పాల్గొన్నారు. పలు పోటీల విజేతలకు బహుమతులను అందజేశారు.



వేదిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలువురు ప్రముఖులకు సత్కారం



ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మహిళా విభాగం ఆధ్వర్యంలో..

● స్థానిక క్విస్ ఫార్మసీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జిల్లా వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ వి.సుభాషిణి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు రంగోలి, చిత్రలేఖనం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ నిడమానూరి సూర్య కళ్యాణ్ చక్రవర్తి, వైస్ చైర్మన్ శ్రీగాయత్రి, ప్రిన్సిపాల్ దక్షిణామూర్తి, ధనమూర్తి పాల్గొన్నారు.

వైసీపీ కార్యాలయంలో..

ఒంగోలు(కలెక్టరేట్): నగరంలోని వైసీపీ కార్యాలయంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మహిళా విభాగం అధ్యక్షురాలు తమ్మినేని మాధవి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి సతీమణి శచీదేవి, మేయర్ గంగాడ సుజాత, ఒడా చైర్‌పర్సన్ సింగరాజు మీనాకుమారి, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు లలితానాంచారమ్మలు ముఖ్యఅతిథులుగా హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం పలువురు ప్రముఖులను సత్కరించారు. కార్యక్రమంలో బైరెడ్డి అరుణ, సువర్ణ, బేతపూడి రాజేశ్వరి, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

కిమ్స్ వైద్యశాలలో..

ఒంగోలు(రూరల్): ఒంగోలులోని కిమ్స్ వైద్యశాలలో శుక్రవారం మహిళాదినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళావైద్యులు, నర్సులు, సిబ్బంది కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.

పెదకొత్తపల్లిలో..

మద్దిపాడు : పెదకొత్తపల్లిలో శుక్రవారం మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు రక్షణ కల్పించడంలో విఫలం చెందాయన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి రఘురామ్, సీఐటీయూ మండల కార్యదర్శి ఆదిలక్ష్మి, పి.అంజయ్య, అనిత, జయచంద్రమని, నాగలక్ష్మి, రూతు, అన్నపూర్ణ, రాజకుమారి, అక్కమ్మ పాల్గొన్నారు.

నాగులుప్పలపాడులో..

నాగులుప్పలపాడు: మహిళలు అన్నిరంగాలలో రాణించాలని ఎంపీపీ నలమలపు అంజమ్మ పేర్కొన్నారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ నలమలపు అంజమ్మను వైకేపీ ఏరియా కోఆర్డినేటర్ విజయమ్మ, మహిళా అధికారులు సత్కరించారు. బి.నిడమానూరులో హెల్ప్ టీఐ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో వలంటీర్ ఎం.దివ్య, సిబ్బంది ఎం.రాధమ్మ, ఎం.మల్లేశ్వరి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్ల సమస్యలను పరిష్కరించాలి



జనార్దన్‌కు బొకే అందజేస్తున్న ఫొటో, వీడియోగ్రాఫర్లు

ఒంగోలు(రూరల్), మార్చి8: ఫొటోగ్రాఫర్స్ వీడియో గ్రాఫర్లు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టీడీపీ నియోజకవర్గ అభ్యర్థి దామచర్ల జనార్దన్‌ను కోరారు. ఒంగోలులోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఫొటోగ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్ దామచర్లను కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో సురేష్, హేమంత్, మాధవరావు, వెంకట్రావు, శ్రీనివాస్, సారిక శ్రీను, శ్రీకాంత్‌రెడ్డి, పోలయ్య, గంగాధర్, కత్తి ప్రసాద్, భాస్కర్, రమ్య శ్రీను, రాము, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

మహిళా చైతన్యమే సమాజ మార్పునకు మార్గం



కోలాటం చేస్తున్న మహిళలు

ఒంగోలు(కల్చరల్), మార్చి, 8: మహిళలలో చైతన్యం వచ్చినపుడే సమాజంలో మార్పు వస్తుందని, ఆ దిశగా మహిళా సంఘాలు, ప్రభుత్వాలు కృషిచేయాలని బీఎంఆర్ సంస్థల చైర్మన్ బొమ్మిశెట్టి శంకర్రావు అన్నారు. ప్రజాకళావేదిక ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి స్థానిక ఎన్టీఆర్ కళాక్షేత్రలో జరిగిన మేలుకో కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కళావేదిక అధ్యక్షులు వెల్లంపల్లి ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శంకర్రావు మాట్లాడుతూ మంచి సమాజ నిర్మాణంలో మహిళలు భాగసాములు కావాలన్నారు. సమాజ సేవకులు వీరవల్లి రుద్రయ్య మాట్లాడుతూ మహిళలు ప్రజా కళలను నేర్చుకుని వాటి ప్రదర్శనల ద్వారా ప్రజలలో చైతన్యం నింపాలన్నారు. అనంతరం దుద్దుకూరు గ్రామ కోలాట బృందం మహిళలు నందవరపు జాన్‌సాహెబ్ ఆధ్వర్యంలో ప్రదర్శించిన కోలాట ప్రదర్శన, నూతలపాటి చంద్ర హాస్యవల్లరి కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా అలరించాయి. కార్యక్రమంలో బొమ్మరిల్లు రాజ్యలక్ష్మి, డాక్టర్ సుబ్రహ్మణ్యేశ్వరి, బందెల ప్రసాద్, అరుణోదయ అంజయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం పలువురు మహిళలను వారు ఘనంగా సన్మానించారు.

ప్రజాగళాన్ని విజయవంతం చేయండి

ఎర్రగొండపాలెం, మార్చి 8: మండలంలోని గురిజేపల్లిలో ఈ నెల 11న జరిగే నారా చంద్రబాబునాయుడు పాల్గొనే ప్రజాగళం సభను విజయవంతం చేయాలని టీడీపీ ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు కోరారు. శుక్రవారం ఆయన సభ స్థలం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయ రహదారి వెంబడి ప్రైవేటు స్థలంలో సభా వేదిక సిద్ధం చేసినట్లు తెలిపారు. వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అదే విధంగా హెలిప్యాడ్ స్థలాన్ని శుభ్రం చేయించారు. నియోజకవర్గం నుంచి 25 వేలమంది టీడీపీ కార్యకర్తలు అభిమానులు హాజరయ్యేలా చూస్తున్నామని చెప్పారు. టీడీపీ ముఖ్యనాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. నియోజకవర్గంలో టీడీపీ విజయానికి సభ నుంచి నాంది పడుతోందన్నారు. చంద్రబాబునాయుడును మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు నియోజకవర్గం నుంచి తన గెలుపును కానుకగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆయన వెంట పలువురు టీడీపీ కార్యకర్తలు, నాయకులు ఉన్నారు.



ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎరిక్షన్‌బాబు

టీడీపీ దర్శి ఇన్‌చార్జిగా రవికుమార్ నియామకం

దర్శి, మార్చి 8 : టీడీపీ దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జిగా గోరంట్ల రవికుమార్ నియమితులయ్యారు. పార్టీ అధినేత చంద్రబాబు ఆదేశాల మేరకు రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు శుక్రవారం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. రవికుమార్ దర్శి నియోజకవర్గంలో టీడీపీ పటిష్టతకు కొంతకాలంగా శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారు. పార్టీ కార్యక్రమాల నిర్వాహణకు పూర్తి సహకారం అందిస్తున్నారు. దర్శి సీటు జనసేనకు కేటాయించటంతో పార్టీ కార్యక్రమాల నిర్వహణకు రవికుమార్‌ను ఇన్‌చార్జిగా నియమించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ పార్టీ అప్పగించిన బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వహిస్తానన్నారు. టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తానన్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు మృతి



ప్రమాదంలో నుజ్జయిన కారు

త్రిపురాంతకం, మార్చి 8: మండలంలోని రెండు చోట్ల శుక్రవారం వేర్వేరుగా జరిగిన ప్రమాదాల్లో ఇద్దరు మృతిచెందారు. యర్రగొండపాలెం మండలం తమ్మడపల్లి నుంచి మిర్చి కూలీలు ఆ టోలో వినుకొండ వెళుతుండగా గొల్లపల్లి వద్ద ఎదురుగా వస్తున్న మరో ఫోర్‌వీల్ ఆటో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గోపిదేశి గంగమ్మ(70) వృద్ధురాలు మృతి చెందారు. ఆటోల డ్రైవర్లతోపాటు మరో ఇద్దరు మహిళలకు స్వల్ప గాయాలయ్యాయి. శ్రీనివాసనగర్ వద్ద జరిగిన మరో ప్రమాదంలో శ్రీశైలం నుండి విశాఖపట్నం వెళుతున్న కారును ఎదురుగా వస్తున్న లారీ ఢీ కొట్టింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న కంచర్ల హరికృష్ణకు తీవ్ర గాయాలయ్యాయి. స్వామికి స్వల్ప గాయాలయ్యాయి. హరికృష్ణ(40)ను వినుకొండ వైద్యశాలకు తరలిస్తున్న క్రమంలో మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ప్రమాద స్థలాలను పరిశీలించి కేసు నమోదు చేశారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఎర్రగొండపాలెం, వినుకొండ వైద్యశాలలకు తరలించారు.

ఉత్సాహంగా రాష్ట్రస్థాయి ఎడ్ల బలప్రదర్శన

మార్కాపురం రూరల్, మార్చి 8: తిప్పాయపాలెం గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా శ్రీ మునీశ్వరాలయం వద్ద రాష్ట్ర స్థాయి ఎడ్ల బలప్రదర్శన పోటీలను ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం నిర్వహించారు. ఉదయం ఆరు పండ్ల సైజు ఎడ్ల బల ప్రదర్శన పోటలను నిర్వహించారు. సాయంత్రం న్యూ కేటగిరి విభాగంలో ఎడ్ల బల ప్రదర్శన పోటీలను కమిటీ సభ్యులు నిర్వహించారు. పరిసర ప్రాంత భక్తులు వేలసంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.






త్రిపురాంతకంలో శివలింగానికి అభిషేకాలు చేస్తున్న భక్తులు, బాలాత్రిపుర సుందరీదేవి అమ్మవారు, నిర్మమహేశ్వరస్వామి ఆలయం, కనక సురభేశ్వరస్వామి ఆలయంలో బారులు తీరిన భక్తులు

ఓం నమో.. శివరుద్రాయ

- భక్తులతో పోటెత్తిన శివాలయాలు
- లింగోద్భవ సమయం నుంచే విశేష పూజలు
- ఉపవాస దీక్షలు చేసిన భక్తులు

త్రిపురాంతకం, మార్చి 8: ప్రముఖ ప్రసిద్ధ శైవక్షేత్రం త్రిపురాంతకేశ్వరాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం భక్తులు భారీ స్థాయిలో పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయాలను విద్యుత్ దీపాలు, పుష్పాలతో అలంకరించారు. ఉదయం 3 గంటల నుంచే ఆలయాలకు విచ్చేసిన భక్తులు అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాలు శివనామస్మరణలతో మారుమోగాయి. ఉత్సవాల సందర్భంగా త్రిపురాంతక క్షేత్రానికి జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి, మార్కాపురం సబ్ కలెక్టరు రాహుల్‌మీనా, మాగుంట రాఘవరెడ్డి దంపతులు, వై.పాలెం టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, వైసీపీ ఇన్‌చార్జ్ చంద్రశేఖర్, మాచర్ల ఎమ్మెల్యే పి.రామకృష్ణారెడ్డి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు స్వామి, అమ్మవారి ఆలయాల్లో క్యూలైన్లు కిటకిటలాడాయి. దర్శనానికి సుమారు 3 గంటలపైనే సమయం పట్టింది. స్థానిక స్టేట్ బ్యాంకు మేనేజరు వై.శివరామకృష్ణ, అసిస్టెంట్ మేనేజరు వి.శ్రీనుబాబు ఆధ్వర్యంలో భక్తులకు మంచినీరు, మజ్జిగ ఉచితంగా అందజేశారు. ఆలయాలకు విచ్చేసిన భక్తులకు అన్ని సామాజిక సత్రాలలో భోజన సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

కంభం : శివరాత్రి కంభం, అర్ధవీడు మండలాల్లోని శివాలయాలకు భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుంచే దేవాలయాల్లో భక్తులు బారులు తీరారు. కంభం శివాలయం, కోటేశ్వరాలయం, చిన్నకంభంలోని వీరభద్ర స్వామి ఆలయం, రావిపాడు శివాలయం, తురిమెళ్లలోని కనక సురభేశ్వరాలయం, అర్ధవీడు మండలంలోని యాచవరం శివాలయం, మొహిద్దీన్‌పురంలో కల్పమేశ్వరాలయంలో భక్తులు పోటెత్తారు. ఆయా దేవాలయాల్లో అన్నదానం నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

గిద్దలూరు: దక్షిణ కాశిగా పేరొందిన గిద్దలూరులోని శ్రీపాతాళ నాగేశ్వరస్వామి దేవస్థానానికి శుక్రవారం తెల్లవారుజాము నుంచే భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము 2 గంటల నుంచే స్వామి వారికి అభిషేకాలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే పిడతల సాయికల్పన స్వామి వారికి తొలి అభిషేకం చేశారు. అర్ధరాత్రి 12గంటల సమయంలో జరిగిన లింగోద్భవ అభిషేక కార్యక్రమంలో ఎమ్మెల్యే కె.నాగార్జునరెడ్డి పాల్గొన్నారు. దేవస్థాన కమిటీ చైర్మన్ శివపురం రమాదేవి ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దాతల సహకారంతో అన్నదానం నిర్వహించారు. కెఎస్‌పల్లి సమీపంలోని శ్రీభీమలింగేశ్వరస్వామి దేవాలయంలో మహాశివరాత్రి వేడుకలు వైభవంగా జరిగాయి. పలుపులవీడు, పొదలకొండపల్లి, తిమ్మాపురం, బోధీశ్వరాలయంలలో శివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. నల్లమల అటవీ ప్రాంతంలోని గుండ్లబ్రహ్మేశ్వరస్వామి దేవాలయానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. శుక్రవారం రాత్రి ఆయా దేవాలయాల ఆవరణలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు.

బేస్తవారపేట : మండలంలోని పలు శైవక్షేత్రాల్లో శుక్రవారం మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని మోక్షగుండం, బేస్తవారపేట దరగ కొండపై, పిటికాయగుళ్ల, ఒందుట్ల సమీపంలోని శివాలయాలతోపాటు మండలంలోని పలు శివాలయాల్లో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

కొమరోలు : మండలంలోని పెద్దచెరువు పమీపంలోని శ్రీ భైరవేశ్వరాలయం, గోపానిపల్లి గ్రామంలోని శ్రీ త్రిపురాంతకేశ్వరాలయం, పామూరుపల్లి శ్రీ సాంబసదాశివాలయం, ముత్తరాసుపల్లిలో ముత్తేశ్వరాలయంల్లో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం ఆయా దేవాలయాల్లో ఆది దంపతుల కల్యాణం నిర్వహించారు. సాయంత్రం శివనామస్మరణచేస్తూ రాత్రి భక్తులు జాగారం చేశారు.

పొదిలి : పట్టణంలో వెలసిన శ్రీపార్వతీ సమేత నిర్మమహేశ్వర ఆలయంలో శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వామివార్లను వేదపండితులు సుబ్బనరసయ్య, వాసుల ఆధ్వర్యంలో విశేష పూజలు, అభిషేకాలు చేశారు. భక్తులు దేవాలయం చుట్టూ ప్రదక్షణలు చేస్తూ, దీపాలు వెలిగించారు. దర్శనం చేసుకొని కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారిని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి, జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి దర్శించుకున్నారు. వారికి సాంప్రదాయబద్ధంగా పూర్ణకుంభంతో ఆలయ ఈవో శ్రీనివాసరావు స్వాగతం పలికారు. అనంతరం వేదపండితులు సుబ్బనర్సయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు.

పుల్లలచెరువు : మండలంలోని చాపలమడుగులోని శివాలయంలో వేకువజామునే అహాభిషేకంతో పూజలు మొదలయ్యాయి. భక్తులు పెద్దఎత్తున చేరుకోని భక్తులు విశేష పూజలు చేశారు. మండలంలోని ప్రధాన దేవాలయమైన ప్రకాశం మర్రివేముల సరిహద్దు ప్రాంతల్లో వెలసిన మాన్నేపల్లి లక్ష్మి నరసింహస్వామి, శివకేశవునికి భక్తులు పూజలు చేశారు. ఇక్కడ విశేషంగా శివరాత్రి రోజున శివుడికి, శ్రీలక్ష్మి నరసింహ స్వాముల ఇద్దరికి ప్రత్యేక పూజలు జరిగాయి. చూట్టూ ప్రక్కల గ్రామాల వారు రాత్రి పూట కోలాటం,భజనులు,నాటకాలతో పాటు పలు సంస్కాృతిక కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు రాత్రి కోలాటం, భజనులు, నాటకాలతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో పలువురు భక్తులు రాత్రి అంతా జాగారం చేశారు. మండలం నుంచి భక్తులు పెద్దఏత్తున శ్రీశైలం, త్రిపురాంతకం, కోటప్పకొండ శైవ క్షేత్రాలకు పెద్దఏత్తున తరలివెళ్లారు.

పెద్ద దోర్నాల : మహాశివరాత్రి సందర్భంగా స్థానిక శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలోని చెన్నమల్లేశ్వర స్వామి దేవాలయంలో, మోట్ల మల్లికార్జున దేవాలయంలో తిమ్మాపురం రామలింగేశ్వరకొండపై వెలిసిన శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈశ్వరునికి అభిషేకం చేశారు. భక్తులతో శైవక్షేత్రాలు కిక్కిరిశాయి. దక్షిణ కాశీగా పేరొందిన శ్రీశైలంలో మార్చి ఒకటవ తేదీనుండి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో దిగువ శ్రీశైలంగా పిలువబడుతున్న దోర్నాల నుంచే భక్తులు అధిక సంఖ్యల్లో శ్రీశైలం తరలి వెళుతుంటారు. దీంతో దోర్నాలలో భక్తులతో రద్దీ ఏర్పడింది. అందుకనుగుణంగా దేవస్థానం అధికారులు భక్తుల్లో ఆధ్యాత్మికతను కలుగజేసేందుకు నటరాజ్ ముఖద్వారాన్ని విద్యుద్దీపాలతో అలంకరించారు. పలు స్వచ్ఛంద సంస్థలు భక్తుల సౌకర్యార్ధం అన్నదానం, తాగునీరు, మజ్జిగ అందజేశారు. వైద్య ఆరోగ్య శాఖాధికారులు వైద్యశిబిరాలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. యాత్రికులు ప్రశాంత వాతావరణంలో శ్రీశైలం దైవదర్శనం చేసుకొని తిరిగి వెళ్లే క్రమంలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు.

మార్కాపురం వన్‌టౌన్ : మార్కాపురంలోని జగదాంబ సమేత మార్కండేశ్వర స్వామి ఆలయం శివనామస్మరణలతో మార్మోగింది. మహాశివరాత్రి పురస్కరించుకొని శుక్రవారం తెల్లవారుజామున 3గంటల నుంచే ఆదిదంపతుల దర్శనానికి భక్తులు బారులు తీరారు. ఆలయ అర్చకులు వరుణ్‌తేజశర్మ, ఆంజనేయశర్మలు మహాశివునికి, జగదాంబ అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు చేశారు. గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు మార్కండేశ్వర స్వామికి పూజలు నిర్వహించారు. భక్తులు నాగశిలలకు పూజలు చేసి మార్కండేశ్వరునికి అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అధ్యక్షులు కేశవరావు, ఈవో చెన్నకేశవరెడ్డి, సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు.

తర్లుపాడు : మండలంలోని కేతగుడిపిలో వెలసిన శ్రీ గంగాపార్వతీ సమేత కేదరేశ్వరస్వామి ఆలయంలో తర్లుపాడులోని వీరభద్రస్వామి ఆలయంలో, నీలకంఠేశ్వర స్వామి ఆలయం, సహస్ర లింగేశ్వర స్వామి ఆలయాల్లో మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా ఆలయాల్లో అర్చకులు వివిధ అభిషేకాలు, అర్చనలు చేసి పూజలు నిర్వహించారు. కేధరేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారికి ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి తనయుడు మాగుంట రాఘవరెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమాలు అభిషేకాలు నిర్వహించారు. మార్కాపురం నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు తనయుడు కృష్ణ చైతన్య స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమం చేశారు. తర్లుపాడులోని గంగా భవానీ నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఉదయం స్వామి వారికి కల్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ధర్మకర్త నేరెళ్ల కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పలు ఆలయాల్లో ధర్మకర్తలు ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






త్రిపురాంతకంలో పూజల్లో పాల్గొన్న మాగుంట రాఘవరెడ్డి దంపతులు, విద్యుత్ దీపాలంకరణలో శ్రీశైల ముఖద్వారం, మార్కాపురంలో బారులు తీరిన భక్తులు చాపలమడుగులో పూజలందుకుంటున్న మహాశివుడు

మార్కాపురంలో కేంద్ర బలగాల కవాతు



కవాతు ప్రారంభిస్తున్న పోలీస్ బలగాలు, డీఎస్పీ, సీఐ, ఎస్ఐలు

మార్కాపురం రూరల్, మార్చి 8: పట్టణంలోని ప్రధాన వీధుల్లో శుక్రవారం డీఎస్పీ బాలసుందరరావు ఆధ్వర్యంలో కేంద్ర పోలీసు బలగాలతో కలిసి కవాతు నిర్వహించారు. పట్టణంలోని కాలేజీ రోడ్డులోని ఆర్టీసీ డిపో వద్ద నుంచి దోర్నాల బస్టాండ్ గడియార స్తంభం సెంటర్ కోర్టు సెంటర్‌ల మీదుగా ప్రధాన వీధులలో కవాతు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ బాలసుందరరావు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ ఆవుల వెంకటేశ్వర్లు, ఎస్ఐలు వెంకటేశ్వర్లు నాయక్, అబ్దుల్ రెహమాన్, సువర్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బీఎస్ఎఫ్ జవాన్ల కవాతు



కవాతు నిర్వహిస్తున్న జవాన్లు, పోలీసులు

పెద్ద దోర్నాల, మార్చి 8: దోర్నాలలో శుక్రవారం బీఎస్ఎఫ్ జవాన్లు కవాతు నిర్వహించారు. మార్కాపురం డీఎస్పీ బాలసుందరం ఆధ్వర్యంలో ఎర్రగొండపాలెం సీఐ రాములూ నాయక్‌తో కలిసి 50 మంది బీఎస్ఎఫ్ జవాన్లు పోలీసు స్టేషను నుంచి నట రాజ్ కూడలి మీదుగా అయ్యప్ప స్వామి దేవాలయం వరకు కవాతు నిర్వహించారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఉండేందుకు కేంద్ర బలగం దోర్నాలలో కవాతు నిర్వహించినట్లు ఎస్సై అంకమరావు తెలిపారు.

రథోత్సవ ఏర్పాట్లు పరిశీలన



ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి

పొదిలి, మార్చి 8 :పట్టణంలోని నిర్మామహేశ్వరస్వామి ఆలయంలో శనివారం రథోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఉత్సవానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. వేలాదిగా భక్తులు తరలివస్తారని అందుకు తగినట్లు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. నిర్మామహేశ్వరస్వామి దేవాలయం నుంచి చిన్నబస్టాండ్, పెద్దబస్టాండ్, నిమ్మయ్య హోటల్, రాఘవేంద్ర సినిమాహాల్ మీదుగా జరిగే రథోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. రథోత్సవ ఏర్పాట్లపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. డీఎస్పీ అశోక్‌వర్ధన్ మాట్లాడుతూ రథోత్సవాన్ని తిలకించేందుకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు వాహనాలను పెద్దబస్టాండ్ దాటిన తరువాత ఆర్టీసీ ఖాళీ ప్రదేశంలో పార్కింగ్ చేసుకోవాలని సూచించారు. రథోత్సవం రోజున ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా మధ్యాహ్నం ఒంటిగంట నుండి నాలుగు గంటల వరకు పట్టణంలో ట్రాఫిక్ మళ్లించేందుకు తగు తీసుకుంటునామన్నారు. ఆయన వెంట సీఐ మల్లిఖార్జునరావు, ఎస్ఐ కోటయ్య, సిబ్బంది ఉన్నారు.

వైసీపీ అరాచకాలను నిలువరిద్దాం

బేస్తవారపేట మాజీ సర్పంచ్ విశ్వనాథం

బేస్తవారపేట, మార్చి 8 : అధికార వైసీపీ చేస్తున్న అరాచకాలను ప్రజలు నిలువరించే సమయం వచ్చిందని బేస్తవారిపేట మాజీ సర్పంచ్ గాజుల విశ్వనాథం అన్నారు. బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బేస్తవారపేట పట్టణంలోని మండలంలోని కోనపల్లె లోయగ్రామాల్లో మండల పార్టీ అధ్యక్షులు సోరెడ్డి మోహన్‌రెడ్డితో పాటు పర్యటించారు. ఇంటింటికి తిరిగి టీడీపీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలోని అంశాలను మహిళలకు, ప్రజలకు వివరించారు వైసీపీ పాలనలలో జరుగుతున్న అరాచకాలను ప్రజలకు గుర్తు చేశారు. టీడీపీని రాష్ట్రంలో గెలిపించుకోవాల్సి బాధ్యత మనపై ఉందని అన్నారు. కార్యక్రమంలో ముప్పూరి రాము, గాజుల విశ్వనాధం, సోరెడ్డి మోహన్‌రెడ్డి, పూనూరు భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.



బేస్తవారపేటలో పత్రాలు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

కొమరోలు, మార్చి 9: రాష్ట్రంలో పెత్తందారి పరిపాలన సాగుతోందని, టీడీపీ మండల అధ్యక్షుడు బోనేని వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని దద్దవాడ గ్రామంలో 'బాబు ష్యూరిటీ-భవిషత్తుకు గ్యారెంటీ' కార్యాక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వైసీపీ పాలనలో బడుగు, బలహీన వర్గాలకు అన్యాయం జరుగుతోందన్నారు. రాష్ట్రంలో సమగ్రాభివృద్ధి, సంక్షేమాన్ని అందించే సత్తా చంద్రబాబుకే ఉందన్నారు. అబద్దపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డికి రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం చేయడం చేతకాని జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపుదామన్నారు. మరోసారి చంద్రన్న రాజ్యాన్ని సాధించుకొని గిద్దలూరుకు ముత్తుముల అశోక్‌రెడ్డిని గెలిపించుకుదామన్నారు. అశోక్‌రెడ్డి టీడీపీ హయాంలో నియోజకవ్గంలో చేపిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కోరారు. నాడు టీడీపీ హయాంలో గిద్దలూరు నియోజవర్గంలో గ్రామీణ ప్రాంతంలో తాగునీరు, సిమెంట్ రోడ్లు పక్కాగృహాలు, ముఖ్యమంత్రి సహాయనిధి, బీమాచెక్కులను ఇచ్చిన ఘనత అశోక్‌రెడ్డిదేనన్నారు. అనంతరం ఇంటింటికి తిరిగి 'బాబు ష్యూరిటీ-భవిషత్తుకు గ్యారెంటీ' కరపత్రాలను పంపిణీచేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మాజీ సభ్యులు ముత్తుముల సంజీవరెడ్డి, టీడీపీ మండల ఉపాధ్యక్షుడు బిజ్జాల తిరుమలరెడ్డి, సీనియర్ నాయకులు బిజ్జం వెంకట్రామిరెడ్డి, నాయకులు ఎంపీటీసీ మాజీ సభ్యులు బోనేని జయలక్ష్మి, కృష్ణమోహన్‌రెడ్డి, గోపాలకృష్ణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



దద్దవాడలో మేనిఫెస్టో పత్రాలు అందజేస్తున్న వెంకటేశ్వర్లు

మనోధైర్యమే మహిళల విజయానికి ఆయుధం

ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు బైసాని వెంకటరామకృష్ణ

కంభం, మార్చి 8 : మనోధైర్యమే మహిళల విజయానికి ఆయుధమని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు బైసాని వెంకటరామకృష్ణ తెలిపారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా స్థానిక బాలికల గురుకుల కళాశాలలో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఐదుగురు మహిళ ఉపాధ్యాయినులను ఘనంగా సన్మానించారు. కంభం ఎంపీపీ చేగిరెడ్డి తులసమ్మ, కళాశాల ప్రిన్సిపాల్ పి.చాముండేశ్వరి తదితరులు మాట్లాడుతూ సమాజంలో మహిళ బాధ్యతలలో బందీ అయ్యిందన్నారు. ప్రతి పురుషుడి విజయం వెనుక స్త్రీ ఉంటుందని ఎలా భావిస్తామో ప్రతి మహిళ విజయం వెనుక పురుషుడి ప్రోత్సాహం ఉంటుం దన్నారు. కార్యక్రమాన్ని పులి శ్రీనివాస ప్రసాద్‌ను అభినందించారు.



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న నిర్వాహకులు



ఎంపీపీని సన్మానిస్తున్న మహిళలు

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

కొమరోలు, మార్చి 8 : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మండల పరిషత్ అధ్యక్షురాలు కామూరి అమూల్య అన్నారు. స్థానిక ఎస్‌టీబీ వీధిలోని స్త్రీశక్తి కార్యాలయంలో మహిళా దినోత్స వ వేడుకల్లో శుక్రవారం ఎంపీపీ అమూల్య పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆమె కేకు కట్ చేశారు. ఎంపీపీ అమూల్య మాట్లాడుతూ మహిళలు లేకుంటే సృష్టేలేదని, మహిళలు సమాజంలో ఆర్థికంగా నిలబడేందుకు ప్రభుత్వాలు ఇంకా బాగా పనిచేయాలన్నారు. వారి అభివృద్ధితోనే ఆకుటుంబం ఆధారపడుతుందన్నా రు. ప్రస్తుతం మహిళలు పురుషులకు దీటుగా అన్ని వృత్తి, ఉద్యోగ, వ్యాపార రంగాల్లో రాణించా లన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని యువత అభివృద్ధి చెందాలన్నారు. కార్యాక్రమంలో నూర్జహాన్, బేగం, రమిజా తదితరులు పాల్గొన్నారు

భాగ్యలక్ష్మికి సన్మానం

మార్కాపురం వన్‌టౌన్ : మార్కాపురం పట్టణ మహిళాసమాఖ్య అధ్యక్షురాలు, 8వ వార్డు కౌన్సిలర్ దొడ్డా భాగ్యలక్ష్మి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ చేతుల మీదుగా షీల్డ్ అందుకున్నారు. ఒంగోలు కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని జిల్లాలోని ప్రతి మున్సిపాలిటీ నుంచి మహిళలు పాల్గొనగా దొడ్డా భాగ్యలక్ష్మికి షీల్డ్ ఇచ్చి సన్మానించారు.

అవీ..ఇవీ..

మహిళల అభివృద్ధికి టీడీపీ అధిక ప్రాధాన్యం



మాట్లాడుతున్న మహాలక్ష్మి

కంభం, మార్చి 8 : మహిళలకు టీడీపీ అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆ పార్టీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు తోట మహాలక్ష్మి పేర్కొన్నారు. కంభంలో ఆమె శుక్రవారం విలేకర్లతో మాట్లాడారు. ఏ ఆడ్డబిడ్డ చదువుకు దూరం కాకూడదని టీడీపీ 'కలలకు రెక్కలు' పేరుతో సరికొత్త పథకానికి శ్రీకారం చుడుతోందన్నారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ఆ మేరకు ముందడుగు వేశారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏ ఆడబిడ్డ కూడా చదువుకు సంబంధించి డబ్బుకొరతతో ఇంటికే పరిమితం కాకూడదనే ఉద్దేశ్యంతో నూతన పథకాన్ని తీసుకొచ్చారన్నారు. ఏపీలో మహిళలకు వృత్తిపరమైన విద్యకుమార్గాలను అందించడంతోపాటు వారికి మరిన్ని అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన మహిళలు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ పథకం కింద కోర్సుల కోసం మహిళలు తీసుకునే రుణంవడ్డీని టీడీపీ, జనసేనల ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. కోర్సును అభ్యసించే వరకు వడ్డీని ప్రభుత్వమే భరిస్తుందన్నారు. అనంతరం మహిళలు బ్యాంక్‌లకు రుణం చెల్లించాల్సి ఉంటుందన్నారు. ప్రస్తుతం ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకోవాలన్నారు. లింకు పొందడానికి 9261292612 మిస్డ్‌కాల్ ఇవ్వాలన్నారు. టీడీపీ, జనసేనల ప్రభుత్వం వచ్చిన వెంటనే బ్యాంక్‌ల నుండి రుణాలు పొందవచ్చన్నారు.

కొమరోలు ఎస్సైకి సీఐగా ఉద్యోగోన్నతి

కొమరోలు, మార్చి9 : కొమరోలుకు ఇటీవల బదిలీపై వచ్చిన ఎస్సై కోటేశ్వర రావుకు సీఐగా ఉద్యోగోన్నతి పొందారు. కోటేశ్వరరావు గతంలోనే సీఐగా ప్రమోషన్ ఉందని తెలిసినా ఎన్నికల విధుల్లో భాగంగా బదిలీలు చేశారు. గుంటూరు జిల్లా నుంచి కొమరోలు ఎస్సైగా ఇక్కడకు వచ్చారు. ఎస్సైకి ప్రమోషన్ వచ్చినందుకు పలువురు అభినందించారు.

ఉత్సాహంగా రాష్ట్రస్థాయి ఎడ్ల బలప్రదర్శన

మార్కాపురం రూరల్, మార్చి 8: మండలంలోని తిప్పాయపాలెం గ్రామంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీ మునీశ్వరాలయం వద్ద రాష్ట్ర స్థాయి ఎడ్ల బలప్రదర్శన పోటీలను ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం నిర్వహించారు. ఎడ్ల బల ప్రదర్శన కార్యక్రమాన్ని తిలకించేందుకు పరిసర ప్రాంత ప్రజలు, రైతులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఉదయం ఆరు పండ్ల సైజు ఎడ్ల బల ప్రదర్శన పోటలను నిర్వహించారు. సాయంత్రం న్యూ కేటగిరి విభాగంలో ఎడ్ల బల ప్రదర్శన పోటీలను కమిటీ సభ్యులు నిర్వహించారు. పరిసర ప్రాంత భక్తులు వేలసంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయం వద్ద మహాశివరాత్రి సందర్భంగా కోలాటం, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఏకలవ్యలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

పెద్ద దోర్నాల, మార్చి 8 : స్థానిక ఏకలవ్యలో 24-25 విద్యా సంవత్సరానికి గానూ 6వ తరగతిలో ప్రవేశం కోసం గిరిజన బాలురు, బాలికలు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలని ఐటీడీఏ పీవో రవీంద్రారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24లో 5వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ నెల 31వ తేదీ లోపు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 13న రాత పరీక్ష ఉంటుందన్నారు. పూర్తి సమాచారం కోసం ప్రిన్సిపాల్ పీ.శ్యామూల్ జోబ్ 7330769942, 9441622761 నంబర్లను సంప్రదించాలన్నారు.

గౌరవ వేతనం వెంటనే చెల్లించాలి

మార్కాపురం వన్‌టౌన్, మార్చి 8 : మసీదులలో పని చేసే మౌజన్‌లు, ఇమామ్‌లకు గౌరవ వేతనం వెంటనే చెల్లించాలని ఇండియన్ యూనియన్ ముస్లీం లీగ్ పార్టీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఇస్మాయిల్ సబ్ కలెక్టర్ రాహుల్ మీనాను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో క్రమం తప్పకుండా ఇమామ్‌లు, మౌజన్‌లకు గౌరవ వేతనం కింద ప్రభుత్వం రూ.15వేలు ఇచ్చేదన్నారు. కానీ గత ఏడు నెలల నుంచి ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదని తెలిపారు. గత ప్రభుత్వంలో మసీద్‌ల మరమ్మతులకు, పెయింటింగ్ ఖర్చులకు రూ.25వేలు మంజూరు చేసేదని ఈ ప్రభుత్వం ఒక్కసారి కూడా ఆ నిధులు కేటాయించలేదన్నారు. ఇమామ్‌లు, మౌజన్‌ల గౌరవ వేతనం, మసీదుల మరమ్మతుల నిధులు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అల్లాభక్షు, కాశీం, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

రెండు వేర్వేరు ప్రమాదాలు ఇద్దరు మృతి




మృతిచెందిన గంగమ్మ, ప్రమాదానికి గురైన ఆటో

త్రిపురాంతకం, మార్చి 8: మండలంలోని రెండు చోట్ల శుక్రవారం వేర్వేరుగా జరిగిన ప్రమాదాల్లో ఇద్దరు మృతిచెందారు. యర్రగొండపాలెం మండలం తమ్మడపల్లి నుంచి మిర్చి కూలీలు ఆటోలో వినుకొండ వెళుతుండగా గొల్లపల్లి వద్ద ఎదురుగా వస్తున్న మరో ఫోర్‌వీల్ ఆటో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గోపిదేశి గంగమ్మ(70) వృద్ధురాలు మృతి చెందారు. ఆటోల డ్రైవర్లతోపాటు మరో ఇద్దరు మహిళలకు స్వల్ప గాయాలయ్యాయి. శ్రీనివాసనగర్ వద్ద జరిగిన మరో ప్రమాదంలో శ్రీశైలం నుండి విశాఖపట్నం వెళుతున్న కారును ఎదురుగా వస్తున్న లారీ ఢీ కొట్టింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న కంచర్ల హరికృష్ణకు తీవ్ర గాయాలయ్యాయి. స్వామికి స్వల్ప గాయాలయ్యాయి. హరికృష్ణ(40)ను వినుకొండ వైద్యశాలకు తరలిస్తున్న క్రమంలో మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ప్రమాద స్థలాలను పరిశీలించి, వివరాలు సేకరించి కేసు నమోదు చేశారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఎర్రగొండపాలెం, వినుకొండ ప్రభుత్వ వైద్యశాలలకు తరలించారు.



ప్రమాదంలో నుజ్జయిన కారు

ప్రజాగళాన్ని విజయవంతం చేయండి



ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎరిక్షన్‌బాబు

ఎర్రగొండపాలెం, మార్చి 8: మండలంలోని గురిజేపల్లిలో ఈ నెల 11న జరిగే నారా చంద్రబాబునాయుడి ప్రజాగళం సభను విజయంతం చేయాలని ఆ పార్టీ ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు కోరారు. శుక్రవారం ఆయన సభ స్థలం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయ రహదారి వెంబడి ప్రైవేటు స్థలంలో సభా వేదిక సిద్ధం చేసినట్లు తెలిపారు. వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అదే విధంగా హెలిప్యాడ్ స్థలాన్ని శుభ్రం చేయించారు. నియోజకవర్గం నుంచి 25 వేలమంది టీడీపీ కార్యకర్తలు అభిమానులు హాజరయ్యేలా చూస్తున్నామన్నారు. టీడీపీ ముఖ్యనాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. నియోజకవర్గంలో టీడీపీ విజయానికి సభ నుంచి నాంది పడుతోందన్నారు. చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రిని చేసేందుకు నియోజకవర్గం నుంచి తన గెలుపును కానుకగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆయన వెంట పలువురు టీడీపీ కార్యకర్తలు నాయకులు ఉన్నారు.



మహిళా దినోత్సవం సందర్భంగా ఎంపీపీ ఉషామురళిని సన్మానిస్తున్న వైకేపీ ఉద్యోగులు, సిబ్బంది

మహిళలు చైతన్యవంతులు కావాలి

● ఎంపీపీ ఉషామురళి

దొనకొండ, మార్చి 8 : మహిళలు అన్నీ రంగాల్లో రాణించి తమ ప్రతిభను చాటుకోవాలని, మారుతున్న కాలానికి అనుగుణంగా మహిళలు చైతన్యం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి పేర్కొన్నారు. స్థానిక వైకేపీ కార్యాలయంలో ఏపీఎం జి. వెంకటేశ్వరరావు అధ్యక్షతన శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న స్వయం ఉపాధి పథకాలను మహిళలు అందిపుచ్చుకొని ఆర్థికంగా స్థిరపడాలని కోరారు. అనంతరం మహిళలకు లెమన్‌స్పూన్ మ్యూజికల్ చైర్ తదితర ఆటలపోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉషామురళి, ఐసీడీఎస్ సీడీపీవో భారతి, సర్పంచ్ కొంగలేటి గ్రేస్‌రత్నకుమారి, దేవానంద్, మరికొందరు మహిళలను శాలువా, పూలమాలలతో సన్మానించారు. వీవోఏలు, పొదుపు గ్రూపుల మహిళలు, పలువురు అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

దర్శి తహసీల్దార్‌కు సన్మానం

దర్శి, మార్చి 8 : మండలంలో అంతర్జాతీయ మహిళాదినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తహసీల్దార్ జి. సుజాతను అధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రవిశంకర్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ దేవప్రసాద్, మండల సర్వేయర్ రాజు, అధికారులు, సిబ్బంది వీఆర్వోలు పాల్గొన్నారు. అదేవిధంగా లైన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి మహిళాదినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లైన్స్‌క్లబ్ అధ్యక్షుడు తమ్మవరపు ఫణిబాబు, కార్యదర్శి సత్యనారాయణగుప్తా ఆధ్వర్యంలో ఆరోగ్యసిబ్బంది, ఏఎన్‌ఎంలను ఘనంగా సన్మానించారు. వారికి నూతన వస్త్రాలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో లైన్స్‌క్లబ్ జిల్లా కోఆర్డినేటర్ విద్యాసాగర్‌రెడ్డి, సంఘసేవకుడు జీవీ రత్నం తదితరులు పాల్గొన్నారు.



మహిళా దినోత్సవ సభలో మాట్లాడుతున్న శంకర్

ఉద్యమాల ద్వారానే చట్టాల అమలు

పామూరు, మార్చి 8 : మహిళల రక్షణకై పోరాడి సాధించుకొన్న రక్షణ చట్టాలను ఉద్యమాల ద్వారానే అమలు చేసుకోవాలని జేవీవీ నాయకులు కే శంకర్ కోరారు. స్థానిక సుందరయ్య భవన్‌లో అంత ర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఐద్వా సంఘం నాయకురాలు షేక్ మదారమ్మ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. అవాజ్ నాయకులు సయ్యద్ గౌస్‌బాష, ఐద్వా కమిటీ సభ్యులు ఖాదర్‌ఉన్నిసా, అంజలి, రమీజీ పాల్గొన్నారు.

శంభో శివ శంభో..

శివనామ స్మరణతో మారుమోగిన శివాలయాలు

భక్తులతో కిటకిటలాడిని శైవక్షేత్రాలు

నందనమారెళ్ళ, భైరవకోన, మిట్టపాలెంలో ఎంపీ మాగుంట, డాక్టర్ ఉగ్ర పూజలు

కనిగిరి, మార్చి 8 : శివరాత్రి సందర్భంగా శివాలయాలు శివనామస్మరణతో మారుమోగాయి. ఉదయం నుంచి రాత్రి వరకు దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మహాశివరాత్రి పండుగ సందర్భంగా కనిగిరి నియోజకవర్గంలో శైవక్షేత్రాలు ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలతో శుక్రవారం విరాజిల్లాయి. కనిగిరి పట్టణంలోని కొండపైన విజయమార్తేండేశ్వరస్వామి ఆలయంలో, మండలంలోని నందనమారెళ్ళలోని బాలార్కకోటేశ్వరస్వామి, పునుగోడు గ్రామంలోని సిద్దేశ్వరస్వామి దేవాలయం, సీఎస్‌పురంలోని భైరవకోనలోని భైరవేశ్వర స్వామి ఆలయంలో, మిట్టపాలెం శ్రీనారాయణస్వామి ఆలయంలో భక్తులు అశేషంగా పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా శివాలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. కనిగిరి కొండపై విజయమార్తేండేశ్వరస్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. దిగువ శివాలయంలో 108 శివలింగాలకు భక్తులు పాలభిషేకం, తైలాభిషేకాలతో ప్రత్యేక



విద్యుత్ దీపాలతో విరాజిల్లుతున్న మిట్టపాలెం నారాయణస్వామి ఆలయం

పూజలు చేశారు. ఎంతో ప్రాముఖ్యత కలిగిన పునుగోడు శివాలయానికి కనిగిరి నలుమూలల నుంచి భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని అభిషేకాలు అర్చనలు చేశారు. పునుగోడు సిద్దేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా గ్రామస్థులు ప్రత్యేక ప్రభలతో ఊరేగింపు నిర్వహించి ఆలయంలో పూజలు చేశారు. ఆలయంలో అన్నదానం నిర్వహించారు. కనిగిరి ప్రాంతంలోని మాచవరం, చాకిరాల, చీర్లదిన్నె, కొత్తూరు, కనకపట్టణం శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. అదేవిధంగా సీఎస్‌పురంలోని మిట్టపాలెం నారాయణస్వామి ఆలయం ప్రత్యేక ప్రభలతో, విద్యుత్ దీపాలతో విరాజిల్లింది. శివరాత్రి సందర్భంగా శివాలయాల్లో ఆధ్యాత్మికతను సంతరించుకున్నాయి.

భైరవకోనలో ఎంపీ మాగుంట, డాక్టర్ ఉగ్ర ప్రత్యేక పూజలు

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఎంపీమాగుంట, ఆయన తనయుడు రాఘవరెడ్డి, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి కనిగిరి మండలంలోని నందనవమారెళ్ళ బాలార్క కోటేశ్వర స్వామి ఆలయంలో, సీఎస్‌పురంలోని భైరవకోన శివాలయంలో, మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ పండితులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. అనంతరం వారు శివలింగాలకు అభిషేకాలు చేశారు. పండితులు వేదమంత్రోశ్చరణల నడుమ అభిషేకాలు, పూజా కృతువులు నిర్వహించారు.



భైరవకోనలోని శివలింగానికి అభిషేకం చేస్తున్న ఎంపీ మాగుంట, డాక్టర్ ఉగ్ర

ముండ్లమూరులో..

ముండ్లమూరు :ముండ్లమూరులోని మల్లవరాంబ సమేత మల్లిఖార్జున స్వామి, పెదరావిపాడులోని శ్రీ రాజ రాజ మల్లేశ్వర స్వామి, పులిపాడులోని శ్రీ గంగా పార్వతి సమేత ఊర్దేశ్వర స్వామి, పెద ఉల్లగల్లులోని కాశీ అన్నపూర్ణేశ్వర స్వామి, పసుపుగల్లు కాశీ అన్నపూర్ణ విశ్వేశ్వర స్వామి, మారెళ్ళలోని చెన్నమల్లేశ్వర స్వామి, ఈదరలోని రాజ మల్లేశ్వర స్వామి, పోలవరం, అగ్రహారం గ్రామాల్లో శివాలయాలు భక్తులతో పోటెత్తాయి. దేవతా మూర్తులకు ప్రత్యేక అలంకరణ చేశారు. పెద్ద ఎత్తున శివాలయాల వద్ద అన్నదానం నిర్వహించారు. ముండ్లమూరులోని మల్లిఖార్జున స్వామి ఆలయంలో దర్శి నియోజక వర్గ జనసేన పార్టీ నాయకులు గరికపాటి వెంకట్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.



దొనకొండ : పెద్దగుడిపాడు శివాలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

పామూరులో..

పామూరు : స్థానిక కనిగిరి రోడ్డులోని పురాతన శివాలయంలో కోనూరి వంశస్థు, భక్తులు అడ్డంకులు తొలగించి శివరాత్రి వేడుకలు నిర్వహించారు, శివాలయంలోని ఆదిపరాశక్తి సమేత పార్వతి పరమేశ్వర అమ్మవారికి ఉదయం నుంచి నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో కోనూరు వంశస్థులు, భక్తులు పాల్గొన్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు, అలాగే పట్టణంలోని శ్రీవల్లిభుజంగేశ్వర, విరాట్ నగర్‌లోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని పడమరకట్టకిందపల్లిలోని శ్రీకామాక్షి సమేత మల్లేశ్వరుడు, దాదిరెడ్డిపల్లిలోని శ్రీ పార్వతి సమేత నీలకంఠేశ్వరుడు, బొట్లగూడూరులోని శ్రీరామలింగేశ్వరుడు, మోపాడులోని గొంధిమల్లేశ్వరుడు దూబగుంట అనుమునిగిరి దేవస్థానాల్లో శివరాత్రి వేడుకలను భక్తులు ఘనంగా జరుపుకొన్నారు.



పామూరు : ఆదిపరాశక్తి దేవస్థానంలో పూజలు చేస్తున్న భక్తులు

దొనకొండలో..

దొనకొండ : మండలంలోని పలు గ్రామాల్లో మహాశివరాత్రి వేడుకలను ప్రజలు భక్తిశ్రద్ధలతో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. దేవాలయాల్లో భక్తులు చేపట్టిన భజనలు, శివనామస్మరణలతో పరిసర ప్రాంతాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పెద్దగుడిపాడు గ్రామంలోని శివాలయంలో దొండపాడు గ్రామానికి చెందిన యరగొర్ల బసవయ్య దంపతులు కల్యాణ వేడుకలు నిర్వహించారు. ప్రజలకు అన్నదానం చేశారు. పలు గ్రామాలకు చెందిన భక్తులు పుణ్యక్షేత్రాలైన శ్రీశైలం, మహానంది, కోటప్పకొండ తదితర ప్రాంతాలకు తరలివెళ్లారు.



పునుగోడు శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

పోతవరం శివాలయాల్లో ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఆలయాల వద్ద రాత్రిపూట భక్తుల కోసం సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

పీసీపల్లిలో..

పీసీపల్లి : మండలంలోని పెదయిర్లపాడులోని మల్లేశ్వరస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. అర్చకులు పలకూరి సుబ్బారావు ఉదయంవేళ గణపతి పూజ, రుద్రాభిషేకం, బిల్వార్చన పూజలు చేశారు. అనంతరం శ్రీ భమరాంబ మల్లేశ్వర స్వామి వార్ల కల్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా జరిపించారు. భక్తులకు అన్నసంతర్పణ చేశారు.



దర్శిలోప్రత్యేక అలంకరణలో శివపార్వతులు

తాళ్లూరులో..

తాళ్లూరు : మండలంలోని శివాలయాలు శుక్రవారం భక్తుల శివనామస్మరణలతో మారు మోగాయి. శివరాంపురం సమీపాన గల అతి పురాతన అగస్తేశ్వరాలయంలో ఈశ్వరునికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. తాళ్లూరులోని రామలింగేశ్వరాలయంలో వేకువ జామున పంచామృత అభిషేకాలు జరిగాయి.లక్కవరం కాశీవిశ్వేశ్వరాలయంలో కృష్ణ స్వామిఆధ్వర్యంలో,పురాతన శివాలయం వద్ద, బొద్దికూరపాడు గ్రామంలో శ్రీగంగా పర్వతీవర్దిని సోమేశ్వర దేవాలయం, మాధవరంలో గంగా పార్వతీ సమేత నీలకంఠేశ్వరస్వామి ఆలయం, గుంటిగంగలోని శివాలయం, గంగాభవానీ ఆలయాలలో ప్రత్యేక పూజలు జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం గ్రామోత్సవం, కల్యాణం నిర్వహించారు.



తాళ్లూరు: ప్రత్యేక అలంకరణలో మాధవరం నీలకంఠేశ్వరస్వామి

దర్శిలో వైభవంగా వేడుకలు

దర్శి :మహాశివరాత్రి వేడుకలను మండలంలో ప్రజలు శుక్రవారం అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శివాలయాల్లో హరహర మహదేవ శంబో అంటూ శివనామస్మరణతో మార్మోగింది. దర్శి పట్టణంలోని శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో ఉదయం నుంచి అధికసంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు. శివపార్వతుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని కొర్లమడుగు శివాలయం, పొతకమూరు శివాలయం,



ముండ్లమూరులో మల్లిఖార్జున స్వామికి పూజలు నిర్వహిస్తున్న జనసేన పార్టీ నాయకులు గరికపాటి వెంకట్



ఎంపీ మాగుంటను శాలువాతో సత్కరిస్తున్న పామూరు టీడీపీ శ్రేణులు

మాగుంటకు స్వాగతం పలికిన టీడీపీ శ్రేణులు

పామూరు, మార్చి 8 : మహాశివరాత్రి పండుగ సందర్భంగా సీఎస్‌పురం మండలంలోని శ్రీ మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానానికి కనిగిరి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ముక్కు ఉగ్రనరసింహారెడ్డితో కలిసి ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి శుక్రవారం విచ్చేశారు. ఈ సందర్భంగా పామూరు టీడీపీ శ్రేణులు కలిసి శాలువాతో వారిని ఘనంగా సత్కరించారు. మాగుంటను కలిసిన వారిలో టీడీపీ మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ జి. దశరథరాములు, ఎంపీటీసీ బొల్లా నరసింహారావు, జిల్లా కమిటీ సభ్యులు సయ్యద్ అమీర్‌బాబు, యారవ శ్రీనివాసులు, ఆర్‌ఆర్‌పి, పువ్వాడి వెంకట్‌చౌదరి, మాజీ ఎంపీటీసీ ఇర్రికోటిరెడ్డి తదితరులు ఉన్నారు. అలాగే మాగుంట తనయుడు మాగుంట రాఘవరెడ్డిని కలిసి శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.



బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి తరపున అంకమ్మ తల్లి దేవర గుడికి రూ. 50వేలు విరాళం అందజేస్తున్న మేకల వెంకటేశ్వరరెడ్డి

అంకమ్మ తల్లి గుడి నిర్మాణానికి రూ. 50వేలు విరాళం

ముండ్లమూరు, మార్చి 8: మండలంలోని ఈదర గ్రామంలో వేంచేసి ఉన్న గ్రామ దేవత అష్ట పద్మాల అంకమ్మ తల్లి దేవర గుడికి దర్శి మాజీ ఎమ్మెల్యే, వైసీపీ ఇన్‌చార్జ్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి రూ. 50 వేలు అందజేశారు. ఈ నగదును జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షుడు మేకల వెంకటేశ్వరరెడ్డి చేతుల మీదుగా ఆలయ కమిటీ నిర్వాహకులకు అందించారు. ఈ కార్యక్రమంలో అబ్బన అంజిరెడ్డి, నాగమల్లి రుద్రయ్య, అంకమరావు, ఇరుగుల కొండారెడ్డి, మాజీ సర్పంచ్ గురుస్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏకపక్షంగా నియమించడం తగదు

దర్శి, మార్చి 8 : టీడీపీ దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జిగా గోరంట్ల రవికుమార్‌ను నియమించడంపై స్థానిక టీడీపీ నేతలు అసంతృప్తి వ్యక్తం చేశారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఐదు మండలాలకు చెందిన పార్టీ అధ్యక్షులు చిట్టే వెంకటేశ్వర్లు, ఎం. శివకోటేశ్వరరావు, నెమలయ్య, ఓబుల్‌రెడ్డి, శ్రీనివాసరావు తదితర నేతలు మాట్లాడుతూ అధిష్ఠానం స్థానిక నేతలతో సంప్రదించకుండా రవికుమార్‌ను ఇన్‌చార్జిగా నియమించడం సరికాదన్నారు. ఆయనకు తాము సహకరించబోమని, ఈ విషయంపై అధిష్ఠానం పునరాలోచించాలని కోరారు. సమావేశంలో మాజీ ఎంపీపీ వెంకట్రావు, యాదగిరి వాసు పాల్గొన్నారు.

టీడీపీ దర్శి ఇన్‌చార్జిగా రవికుమార్ నియామకం

దర్శి, మార్చి 8 : టీడీపీ దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జిగా గోరంట్ల రవికుమార్ నియమితులయ్యారు. పార్టీ అధినేత చంద్రబాబు ఆదేశాల మేరకు రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు శుక్రవారం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. రవికుమార్ దర్శి నియోజకవర్గంలో టీడీపీ పటిష్ఠతకు కొంత కాలంగా శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారు. పార్టీ కార్యక్రమాల నిర్వాహణకు పూర్తి సహకారం అందిస్తున్నారు. దర్శి సీటు జనసేనకు కేటాయించటంతో పార్టీ కార్యక్రమాల నిర్వహణకు రవికుమార్‌ను ఇన్‌చార్జిగా నియమించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ పార్టీ అప్పగించిన బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వహిస్తానన్నారు. టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తానన్నారు.



రవికుమార్

ఎస్‌ఐకు సీఐగా ఉద్యోగోన్నతి

ముండ్లమూరు, మార్చి 8 : స్థానిక పోలీసు స్టేషన్‌లో ఎస్‌ఐగా పనిచేస్తున్న వై.నాగరాజుకు సీఐగా ఉద్యోగోన్నతి కల్పిస్తూ గుంటూరు రేంజ్ ఐజీ పాల్‌రాజ్ నుంచి శుక్రవారం ఉత్తర్వులు అందాయి. ఈయన వారం రోజుల క్రితం ముండ్లమూరు ఎస్‌ఐగా బాధ్యతలు స్వీకరించారు. ఎస్‌ఐ నాగరాజుకు ఉద్యోగోన్నతి రావటంతో స్టేషన్ ఏఎస్‌ఐలు బీ పవన్ కుమార్, ఏ వెంకటేశ్వరరావు, సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.



ఉద్యోగోన్నతి పొందిన నాగరాజు



మహిళలను సన్మానిస్తున్న డాక్టర్ ఉగ్ర

కలలకు రెక్కలు పథకం మహిళలకు ఎంతో ప్రయోజనం : ఉగ్ర

పామూరు, మార్చి 8 : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా టీడీపీ, జనసేన పార్టీలు అధికారంలోకి వచ్చిన తరువాత 'కలలకు రెక్కలు' అనే సరికొత్త పథకాన్ని తీసుకొని వస్తుందని, ఆ పథకంతో మహిళలకు ప్రయోజనం చేకూరుతుందని టీడీపీ కనిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. స్థానిక సత్యదేవుని కల్యాణ మండపంలో సూర్యచంద్రసేవా సంస్థ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉగ్ర పాలొన్నారు. ఈ సందర్భంగా శంకర్ మాస్టర్‌చే నిర్వహించిన శివతాండవ నృత్యరూపాన్ని ప్రదర్శించారు. అనంతరం టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కే సుభాషిణి ఎం చందనను శాలువాలతో సత్కరించి మెమెంటో అందజేసారు. ఈ కార్యక్రమంలో ఉగ్ర మాట్లాడుతు చంద్రబాబు ప్రకటించిన మహిళాశక్తి పథకాలతో పాటు కలలకు రెక్కలు అనే పథకం ద్వారా చదువుకున్న మహిళలు ఆర్థికంగా బలోపేతం చెందేందుకు బ్యాంకుల ద్వారా రుణాలు అందించే కొత్త పథకాన్ని ప్రకటించారని తెలిపారు. మహిళలందరూ టీడీపీకి మద్దతు ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పువ్వాడి వెంకటేశ్వర్లు, జి. దశరథరామయ్య, షేక్ ఖాజారహంతుల్లా, పాలపర్తి వెంకటేశ్వర్లు, దేవరపు మాల్యాద్రి, ఉప్పలపాటి హరిబాబు, సయ్యద్ అమీర్ బాబు, ఇర్రి కోటిరెడ్డి పాల్గొన్నారు.

ఈదరలో వైఎస్‌ఆర్ విగ్రహావిష్కరణ

ముండ్లమూరు, మార్చి 8 :మండలంలోని ఈదర గ్రామంలో దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని శుక్రవారం రాత్రి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు మెచ్చిన నేత దివంగత రాజశేఖర రెడ్డి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివ ప్రసాదరెడ్డి, ఎంపీపీ సుంకర సునీత బ్రహ్మానందరెడ్డి, జడ్పీటీసీ రత్నరాజు, వైస్ ఎంపీపీ బంకా నాగిరెడ్డి, జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షుడు మేకల వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ వంగల పద్మావతి శ్రీనివాసరెడి తదితరులు ఉన్నారు.

నూతన ట్రాన్స్‌ఫార్మర్ ను ప్రారంభించిన జడ్పీచైర్‌పర్సన్

గ్రామంలో లో వోల్టేజీ సమస్య పరిష్కారానికి నూతనంగా 63 కెపాసిటీ గల ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశామని ట్రాన్స్‌కో ఏడీఈ కే పిచ్చయ్య అన్నారు. శుక్రవారం జడ్పీ చైర్‌పర్సన్ వెంకాయమ్మ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శివప్రసాదరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో వ్యవస్థలు ధ్వంసం

● ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

● టీడీపీలో చేరిన మోటుపల్లి సర్పంచ్

చినగంజాం, మార్చి 8: నాలుగున్నరేళ్ల వైసీపీ పాలనలో ప్రభుత్వ వ్యవస్థలన్నీ ధ్వంసం అయ్యాయని టీడీపీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. మార్టూరు మండలం ఇసుకదర్శిలోని క్యాంపు కార్యాలయంలో చినగంజాం మండలం వైసీపీ మోటుపల్లి సర్పంచ్ వడ్లమూడి సాంబశివరావు శుక్రవారం ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో టీడీపీలో చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎక్కడా అభివృద్ధి జరిగిన దాఖలాలు లేవని అన్నారు. ప్రజలతో ఎన్నుకోబడిన గ్రామ సర్పంచ్‌లను ఉత్సవ విగ్రహాలుగా మార్చిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదేన్నారు. టీడీపీని అధికారంలోనికి తీసుకురావాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఎమెల్యే ఏలూరి సమక్షంలో మోటుపల్లి సర్పంచ్ వడ్లమూడి సాంబశివరావుతో పాటు వడ్లమూడి నాగరాజు, బాలసత్యం, భద్రయ్య, శ్రీను, మంగయ్య, లక్ష్మయ్య, వెంకటసుబ్బారావు, కోటేశ్వరరావు, హరినారాయణ, వెంకటస్వామి, సత్యనారాయణ, కావేరి అంకయ్యతో పాటు 72 కుటుంబాల వారు టీడీపీలో చేరారు. వారందరికీ టీడీపీ కండువాలు కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు పాద వీరయ్య, యార్లగడ్డ లక్ష్మీ, నక్కల వీరరాఘవులు, వడ్లమూడి వెంకయ్య, వడ్లమూడి సత్యనారాయణ, కొక్కిలిగడ్డ రాములు, చినగంజాం సర్పంచ్ రాయని ఆత్మారావు, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో టీడీపీలో చేరిన మోటుపల్లి సర్పంచ్

సమర్థవంతంగా విధులు నిర్వహించాలి

ఐజీ పాల్‌రాజు సూచన

మేదరమెట్ల , మార్చి 8: సిద్ధం సభలో బందోబస్తును సమన్వయంతో సమర్థవంతంగా విధులు నిర్వహించాలని గుంటూరు రేంజ్ ఐజీ పాల్‌రాజు తెలిపారు. శుక్రవారం మేదరమెట్లలో బందోబస్తు నిర్వహించడానికి వచ్చిన పోలీస్ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 10న జరిగే సిద్ధం సభకు దాదాపు పది లక్షలు మంది వచ్చే అవకాశం ఉందన్నారు. పార్కింగ్ , వాహనాల దారి మళ్లింపు ప్రదేశాల్లో విధులు నిర్వహించే అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. హెలిప్యాడ్, సభావేదిక, ర్యాంప్, గ్యాలరీలలో విధులు నిర్వహించే పోలీసు అధికారులు ఒకరికొకరు సమన్వయంతో పని చేయాలన్నారు. అడ్మిన్ ఐజీ ఎం. రవీంద్రనాథ్ బాబు, బాపట్ల ఎస్పీ వకుల్ జిందాల్, ప్రకాశం ఎస్పీ పి. పరమేశ్వరరెడ్డి, నెల్లూరు ఎస్పీ కె.తిరుమలేశ్వరరెడ్డి, తదితరులు బందోబస్తు నిర్వహించడానికి వచ్చిన అధికారులకు పలు సూచనలు, సలహాలు చేశారు.




ప్రత్యేక అలంకరణలో త్రికోటేశ్వరస్వామి

శివాయ.. రుద్రాయ

- అంతటా శివనామస్మరణ
- భక్తులతో కిటకిటలాడిన శైవక్షేత్రాలు
- నేత్రపర్వంగా లింగోద్భవ అభిషేకాలు
- కిక్కిరిసిన కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి సన్నిధి
- స్వామికి పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి


పట్టు వస్త్రాలు తెస్తున్న గోపిరెడ్డి దంపతులు

ఓం నమః శివాయ.. శంభో శంకరా.. శివాయ రుద్రాయ.. నామస్మరణతో శైవక్షేత్రాలు మారుమోగాయి. మహాశివరాత్రి పర్వదినం.. కోటయ్యస్వామి తిరునాళ్లతో శుక్రవారం భక్తులు పులకించి.. తరించారు. శైవక్షేత్రాలు భక్తజనంతో నిండిపోయాయి. శివయ్య దర్శనానికి భక్త జనసందోహం పోటెత్తింది. స్వామి వార్లను దర్శించుకుని భక్తులు విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. వీఐపీలు, ప్రముఖుల తాకిడితో కోటప్పకొండ, క్వారీ, గోవాడలతో పాటు అమరావతి, పెదకాకాని ఆలయాలు కిటకిటలాడాయి. విద్యుత్ దీపాలంకరణలతో నిర్మించిన ప్రభలను ఉత్సవంగా ఆలయాల వద్దకు భక్తులు తరలించారు. హర.. హరా.. చేదుకో కోటయ్య.. చేదుకో వయ్యా.. అంటూ తెలుగు రాష్ట్రాల నుంచే కాక ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు కోటయ్య క్షేత్రానికి లక్షలాదిగా తరలివచ్చారు. త్రికోటేశ్వరస్వామి తిరునాళ్ల కన్నుల పండువగా జరిగింది.


కోటప్పకొండపై భక్తుల రద్దీ

కోటప్పకొండ(నరసరావుపేట), మార్చి 8: ప్రఖ్యాత శైవక్షేత్రం కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి సన్నిధి శుక్రవారం భక్తులతో పోటెత్తింది. కొండ ప్రాంత మంతా జన సంద్రమైంది. సాయంత్రం నుంచి యాత్రికుల రద్దీ అంతకంతకు పెరిగింది. అర్ధరాత్రి స్వామికి లింగోద్భవ అభిషేకం వైభవంగా జరిగింది. తిరునాళ్లకు రాష్ట్ర పండుగ హోదా కల్పించడంతో స్వామికి ప్రభుత్వం తరఫున ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పట్టు వస్త్రాలు, వెండి ప్రభను సమర్పించారు. తెల్లవారుజామున అర్చకులు బిందె తీర్థంతో స్వామికి అభిషేకాలు నిర్వహించారు. పంచామృతాలతో ఘనంగా అభిషేకాలు జరిపి స్వామికి విశేష అలంకారం చేశారు. అనంతరం స్వామి దర్శనానికి భక్తులను అనుమతించారు. కొండ దిగువన బొచ్చు కోటయ్యస్వామి వద్ద తల నీలాలను భక్తులు సమర్పించారు. కొండపైన ఉన్న పాతకోటేశ్వర స్వామి, పాపవినాశేశ్వర స్వామి, దిగువన ఉన్న విఘ్నేశ్వరస్వామి, సోపానమార్గం లోని ఆనందవల్లి ఆలయాల్లో భక్తులు పూజలు చేశారు. ధ్యాన శివుడు, విఘ్నేశ్వరుడు, నంది, నాగేంద్రస్వామి పుట్ట వద్ద భక్తులు పూజలు చేశారు. రెండు అభిషేక మండపాల్లో వేలాది మంది భక్తులు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఆలయం వద్ద ఏర్పాట్లను ఎప్పటికప్పుడు ఈవో శ్రీనివాసరెడ్డి, ట్రస్టీ రామకృష్ణ కొండలరావు పర్యవేక్షించారు. 3,000 మంది పోలీసులు బందోబస్తులో పాల్గొన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కలెక్టర్ శివశంకర్, జేసీ శ్యాంప్రసాద్, ఐజీ పాలరాజు, ఎస్పీ రవిశంకర్‌రెడ్డి, ఆర్డీవో సరోజ డీఎస్పీ వర్మలతో పాటు వివిధ శాఖల అధికారులు ఏర్పాట్లను పరిశీలిస్తూ భక్తులకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నారు. నరసరావుపేట, వినుకొండ, చిలకలూరిపేట ప్రాంతాల నుంచి 528కి పైగా ప్రత్యేక ఆర్టీసీ బస్సులను కొండకు ఏర్పాటు చేశారు. యాత్రికులకు వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలతో పాటు సత్యసాయి సేవా సమితి, స్కౌట్ విద్యార్థులు క్యూల్లోని భక్తులకు మంచి నీటి ప్యాకెట్లను పంపిణీ చేశారు. కొండ దిగువన పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. దివ్యాంగుల కళా పరిషత్, నవ భారత దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభా వంతులు దివ్యాంగుల చేత సంగీత విభావరి నిర్వహించారు. కొండ దిగువన వివిధ ప్రభుత్వ శాఖల స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు.

కనువిందు చేసిన ప్రభలు

త్రికోటేశ్వరస్వామి తిరునాళ్లకు వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన 21 భారీ విద్యుత్ ప్రభలు కొండలో కొలువుదీరాయి. ఉదయం 11 గంటల కల్లా భారీ విద్యుత్ ప్రభలు కొండకు చేరుకున్నాయి. చిలకలూరిపేట రహదారిలో విద్యుత్ ప్రభల ఉత్సవం శోభాయమానంగా సాగింది. నరసరావుపేట రహదారిలో సాధారణ ప్రభలతో కోలాహలం నెలకుంది. ఆలయం, ప్రభల వెలుగులతో కొండ ప్రాంతం దేదీప్యమానంగా వెలుగొందింది. ప్రభల విద్యుత్ కాంతులు భక్తులకు కనువిందు చేశాయి. తెల్లవార్లు ప్రభలపై సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు.

ట్రాఫిక్ జామ్.. భక్తులు అవస్థలు

కోటప్పకొండ ఘాట్ రోడ్డులో ట్రాఫిక్ జామైంది. వీఐపీ బస్సు బ్రేక్ డౌన్‌తో పెద్దసంఖ్యలో బస్సులు నిలిచిపోయాయి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దాదాపు గంటన్నర పాటు బస్సులు లేక భక్తులు అల్లాడిపోయారు. నరసరావుపేట కోటప్పకొండ రోడ్డులో గురవపాలెం సమీపంలో ట్రాఫిక్ నిలిచిపోయింది. కొండకు వెళ్లే భక్తులకు ట్రాఫిక్ కష్టాలు ఎదురయ్యాయి. పోలీసులు వన్ వే నిర్వహించినా వాహన చోదకులు నిబంధన పాటించకపోవడంతో పలుచోట్ల ట్రాఫిక్ జామైంది. పెట్లూరివారిపాలెం గ్రామం వద్ద వినుకొండ రోడ్డులో కొండకు ప్రభను తరలిస్తున్న సమయంలో సుమారు రెండు కిలో మీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది.


స్వామి వారి అభిషేకాన్ని తిలకిస్తున్న భక్తులు


తలనీలాలు సమర్పిస్తున్న భక్తులు


కొండ ఘాట్‌రోడ్డులో ఆగిపోయిన బస్సు


భక్తులకు దారి పొడవునా ట్రాఫిక్ కష్టాలే...




- ప్రభల వద్ద రికార్డింగ్ డాన్సులు

వేలల్లో పాసులు.. ఆదాయానికి గండి

త్రికోటేశ్వరస్వామి దర్శనానికి వీఐపీ, వీవీఐపీ పాసులను పెద్దసంఖ్యలో జారీ చేశారు. డీఆర్వో కార్యాలయం నుంచి 20 వేలకు పైగా పాసులు పంపిణీ చేసినట్లు సమాచారం. వీఐపీల పేరుతో వేలాది మంది స్వామి దర్శనం చేసుకున్నారు. ఒక్కొక్క వీఐపీ వెంట అధిక సంఖ్యలో వారి అనుచరులు తరలివచ్చారు. వీఐపీల కారణంగా ఉచిత, రూ100 క్యూల్లోని భక్తులు స్వామిదర్శనం కోసం ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భారీగా వీఐపీ పాసుల జారీతో ఆలయ ఆదాయానికి గండి పడింది. వీఐపీల వాహనాలను కొండపైకి అనుమతించడంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వీఐపీల సేవలో కొందరు అధికారులు తరించారు.




గోవాడలో మహిళల పొంగళ్లు



గోవాడకు భక్తుల తాకిడి

అమృతలూరు: ప్రసిద్ధి చెందిన శైవక్షేత్రం గోవాడ శ్రీబాలకోటేశ్వరస్వామి ఆలయం భక్త జన సందోహంతో కిటకిటలాడింది. ప్రత్యేక పూజలు అనంతరం అర్ధరాత్రి 1 గంట నుంచి స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులను అనుమతించారు. స్వామి దర్శనానికి శుక్రవారం ఉదయం నుంచి భక్తుల తాకిడి ప్రారంభమైంది. అభిషేక మండపంలో అభిషేకాలకు భక్తులు బారులు తీరారు. ఆలయ ప్రాంగణంతో పాటు స్టాల్స్ ఏర్పాటు చేసిన ప్రాంతంలో భక్తుల రద్దీ నెలకుంది. ట్రాక్టర్లపై రైతులు తరలివచ్చారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేశారు. భక్తులకు తాగునీటి ప్యాకెట్లు, పులిహోర ప్రసాదాలను పంపిణీ చేశారు. సామాజిక సత్రాల్లో భక్తులకు అన్నప్ర సాద వితరణ జరిగింది.

అమరేశ్వరుడికి అభిషేకాలు

అమరావతి: పంచారామాల్లో ప్రసిద్ధమైన అమరారామంలోని బాలచాముండికా సమేత అమరేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు కన్నుల పండువగా జరిగాయి. శుక్రవారం తెల్లవారుజాము నుంచి స్వామివారికి బిందె తీర్థం, అభిషేకాలు జరిగాయి. కృష్ణానదిలో, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన షవర్లు వద్ద భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకు నేం దుకు క్యూల్లో బారులు తీరారు. లింగోద్భవకాలంలో అభిషేకాలు జరిగాయి.


అమరావతిలో భక్తుల క్యూ

క్వారీకి పోటెత్తిన భక్తులు

పొన్నూరుటౌన్: మహిమాన్విత శైవక్షేత్రం క్వారీ బాలకోటేశ్వరస్వామి ఆలయం భక్తులతో పోటెత్తింది. చేబ్రోలు పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు పొంగళ్లను వండి స్వామికి నైవేద్యంగా సమర్పించారు. వడ్లమూడి నారాకోడూరు, చేబ్రోలు, వేజండ్ల, సుద్దపల్లి తదితర గ్రామాలకు చెందిన భక్తులు భారీ విద్యుత్ ప్రభలను నిర్మించి స్వామి ఆలయానికి తరలించారు. స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో భక్తులకు మంచినీరు, మజ్జిగ, ప్రసాదాలను పంపిణీ జరిగింది. మాజీ ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ పలు ప్రభల వద్ద ప్రత్యేక పూజలు చేశారు.


క్వారీలో విద్యుత్ ప్రభ

కాకాని మల్లన్నసన్నిధి.. కిటకిట

పెదకాకాని: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కాకానిలోని మల్లన్నసన్నిధి భక్తులతో కిటకిటలాడింది. స్వామివారి దర్శనానికి శుక్రవారం తెల్లవారుజాము నుంచే భక్తులు బారు లు తీరారు. ఆలయం ఎదుట ఉన్న యజ్ఞాల బావి వద్ద భక్తులు పవిత్ర స్నానం ఆచరించి, ఆలయం చుట్టూ ప్రదక్షిణ నిర్వహించి మల్లేశ్వరస్వామి వారికి అభిషేకాలు జరిపించారు. భ్రమరాంబ అమ్మవారికి కుంకుమ పూజ జరిపించారు. లింగోద్భవ కాలం లో స్వామివారికి ఏకాదశ ద్రవ్యాలతో వేదపండితులు అభిషే కాన్ని జరిపించారు.

గ్రానైట్ ఫ్యాక్టరీలపై దాడులకు.. సిద్ధం

- టీడీపీ సానుభూతిపరుల ఆర్థిక మూలాలే లక్ష్యం

బాపట్ల, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): ఇప్పటికే ఒకసారి వాయిదా పడిన మేదరమెట్ల సిద్ధం సభ.. ఆదివారం జరిగే సభకు ఆశించిన స్థాయిలో జనం రారేమోనని భయం వైసీపీలో నెలకొంది. ఈ నేపథ్యంలో సిద్ధం సభకు జనసమీకరణతో పాటు ఆర్థిక అండదండలు అందించే వారిపై ప్రభుత్వం కన్నేసింది. ఈ క్రమంలో సభ జరగనున్న అద్దంకి పరిధిలోని బల్లికురవ, పర్చూరు, మార్టూరుల్లోని గ్రానైట్ ఫ్యాక్టరీలు, క్వారీల్లోని యజమానులపై ఒత్తిడి తెచ్చింది. అయితే వారు సహకరించేందుకు ససేమిరా అనడంతో సభ ముగిసిన మరుసటి రోజే(మార్చి 11) విజిలెన్స్ తనిఖీలకు ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. టీడీపీ సానుభూతిపరుల ఆర్థిక మూలాలే లక్ష్యంగా ఈ దాడులకు ప్రభుత్వం సిద్ధమైందన్న ఆరోపణలున్నాయి. ప్రభుత్వ వేధింపులను తట్టుకోలేమంటూ ఫ్యాక్టరీల మూసివేతకు గ్రానైట్ అసోసియేషన్ నిర్ణయం తీసుకుంది. మార్టూరు తనిఖీల ఎపిసోడ్‌లో వివాదస్పద వైఖరితో విమర్శలు ఎదుర్కొన్న అధికారులనే సోమవారం చేపట్టే తనిఖీలకు ప్రభుత్వం నియమించింది. తనిఖీలు చేపట్టే ఏడుగురు చొప్పున ఏర్పాటు చేసిన రెండు బృందాలకు మచిలీపట్నం మైనింగ్ అధికారి ప్రతాప్‌రెడ్డి, నెల్లూరు జిల్లా విజిలెన్స్ అధికారి బాలాజీనాయక్ నేతృత్వం వహించనున్నట్లు సమాచారం. మళ్లీ ఇప్పుడు వారికే తనిఖీ బాధ్యతలు అప్పగించడం అంటే పాలకపార్టీ బరి తెగింపు ఏవిధంగాఉందో అర్థం చేసుకోవచ్చనిటీడీపీ విమర్శిస్తోంది.

మా వల్ల కాదు.. మూసివేస్తాం...

అనేక కష్టనష్టాలు ఎదుర్కొంటున్నప్పటికీ వేల మంది ఉపాధిని దృష్టిలో పెట్టుకుని గ్రానైట్ ఫ్యాక్టరీలను నడుపుతున్నామని, కానీ తమ వెతలను పట్టించుకోకపోగా ప్రభుత్వం దాడుల పేరిట భయభ్రాంతులకు గురిచేయడాన్ని గ్రానైట్ అసోసియేషన్ తప్పుబట్టింది. ప్రభుత్వ తనిఖీల ఆదేశాల నేపథ్యంలో మార్టూరులో గ్రానైట్ ఫ్యాక్టరీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ శుక్రవారం సమావేశమై మూసివేత నిర్ణయం తీసుకుంది. 11న ప్రభుత్వ తనిఖీలకు ఉత్తర్వులిచ్చిన నేపథ్యంలో సిద్ధం సభ జరిగే 10 నుంచే ఫ్యాక్టరీలను నిరవధికంగా మూసివేసి నిరసన తెలపాలని వారు నిర్ణయించుకున్నారు. 500 గ్రానైట్ పాలిషింగ్ ఫ్యాక్టరీలు, 30 క్వారీల మూసివేతతో వేల మంది ఉపాధికి గండపడనున్నది.

గతంలో మారణాయుధాలతో సోదాలు..

పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు లక్ష్యంగా జనవరి 30న ప్రభుత్వం మైనింగ్ అధికారులను దాడులకు ఉసిగొల్పిన సంగతి తెలిసిందే. తనిఖీల పేరిట ప్రైవేటు సైన్యాన్ని వెంటేసుకుని మారణాయుధాలతో అధికారులు వ్యవహరించిన తీరు వివాదస్పదమైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో బాధితులుగా మిగిలిన గ్రానైట్ యజమానులనే నిందితులుగా చేర్చి కేసు నమోదు చేయడం, ఎమ్మెల్యే ఏలూరి అరెస్టుకు పోలీసులు యత్నించడం ఆనక కోర్టు చీవాట్లతో నోటీసులతో సరిపెట్టి తనిఖీల వ్యవహారాన్నే అపహాస్యం చేసిన ఘనతను ప్రభుత్వం మూటగట్టుకుంది.



ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో టీడీపీలో చేరిన మోటుపల్లి సర్పంచ్

వైసీపీ పాలనలో వ్యవస్థలు ధ్వంసం

- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు
- టీడీపీలో చేరిన మోటుపల్లి సర్పంచ్

చినగంజాం, మార్చి 8: నాలుగున్నరేళ్ల వైసీపీ పాలనలో ప్రభుత్వ వ్యవస్థలన్నీ ధ్వంసం అయ్యాయని టీడీపీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. మార్టూరు మండలం ఇసుకదర్శిలోని క్యాంపు కార్యాలయంలో చినగంజాం మండలం వైసీపీ మోటుపల్లి సర్పంచ్ వడ్లమూడి సాంబశివరావు శుక్రవారం ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో టీడీపీలో చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎక్కడా అభివృద్ధి జరిగిన దాఖలాలు లేవని అన్నారు. ప్రజలతో ఎన్నుకోబడిన గ్రామ సర్పంచ్‌లను ఉత్సవ విగ్రహాలుగా మార్చిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదేన్నారు. టీడీపీని అధికారంలోనికి తీసుకురావాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఎమెల్యే ఏలూరి సమక్షంలో మోటుపల్లి సర్పంచ్ వడ్లమూడి సాంబశివరావుతో పాటు వడ్లమూడి నాగరాజు, బాలసత్యం, భద్రయ్య, శ్రీను, మంగయ్య, లక్ష్మయ్య, వెంకటసుబ్బారావు, కోటేశ్వరరావు, హరినారాయణ, వెంకటస్వామి, సత్యనారాయణ, కావేరి అంకయ్యతో పాటు 72 కుటుంబాల వారు టీడీపీలో చేరారు. వారందరికీ టీడీపీ కండువాలు కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు పొద వీరయ్య, యార్లగడ్డ లక్ష్మీ, నక్కల వీరరాఘవులు, వడ్లమూడి వెంకయ్య, వడ్లమూడి సత్యనారాయణ, కొక్కిలిగడ్డ రాములు, చినగంజాం సర్పంచ్ రాయని ఆత్మారావు, తదితరులు పాల్గొన్నారు.

పూరాతన వేంకటేశ్వరస్వామి విగ్రహం లభ్యం

- గుండ్లకమ్మలో బయటపడిన వైనం

గిద్దలూరు, మార్చి 8 : గుండ్లకమ్మ వాగులో పురాతనమైన వేంకటేశ్వరస్వామి విగ్రహం బయటపడింది. రాచర్ల మండలం సురభేశ్వరకోన గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకనక సురభేశ్వర స్వామి కోన దేవస్థాన సమీపంలో ఇది వెలుగు చూసింది. మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని సహస్ర లింగాల ఏర్పాటు కోసం ఎక్స్‌కవేటర్‌తో గుండ్లకమ్మ వాగులో పనులు చేస్తున్నారు. ఈక్రమంలో వేంకటేశ్వరస్వామి విగ్రహం లభ్యమైంది. దీనితో ఆ విగ్రహాన్ని ఆలయ సమీపానికి చేర్చి ప్రత్యేక పూజలు చేశారు. గతం నుంచే ఈదేవస్థానం ఆవరణలో వేంకటేశ్వరస్వామి పాదాలు ఉన్నాయని, ఆ ప్రదేశంలో విగ్రహాన్ని ఉంచి గుడి నిర్మిస్తామని ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు.



గుండ్లకమ్మ నదిలో లభించిన వేంకటేశ్వరస్వామి విగ్రహం



సిద్ధం సభ బందోబస్తు గురించి ఆదేశాలు ఇస్తున్న ఐజీ పాల్‌రాజు

సమర్థవంతంగా విధులు నిర్వహించాలి

మేదరమెట్ల , మార్చి 8: సిద్ధం సభలో బందోబస్తును సమన్వయంతో సమర్థవంతంగా విధులు నిర్వహించాలని గుంటూరు రేంజ్ ఐజీ పాల్‌రాజు తెలిపారు. శుక్రవారం మేదరమెట్లలో బందోబస్తు నిర్వహించడానికి వచ్చిన పోలీస్ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 10న జరిగే సిద్ధం సభకు దాదాపు పది లక్షలు మంది వచ్చే అవకాశం ఉందన్నారు. పార్కింగ్ , వాహనాల దారి మళ్లింపు ప్రదేశాల్లో విధులు నిర్వహించే అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. హెలిప్యాడ్, సభవేదిక, ర్యాంప్, గ్యాలరీలలో విధులు నిర్వహించే పోలీసు అధికారులు ఒకరికొకరు సమన్వయంతో పని చేయాలన్నారు. భద్రత పరంగా తీసుకోవాల్సిన చర్యలు గురించి, సభలో తీసుకోవాల్సిన చర్యలు గురించి ఆయన దిశా నిర్ధేశం చేశారు. అడ్మిన్ ఐజీ ఎం. రవీంద్రనాథ్‌బాబు, బాపట్ల ఎస్పీ వకుల్ జిందాల్, ప్రకాశం ఎస్పీ పి. పరమేశ్వరరెడ్డి, నెల్లూరు ఎస్పీ కె.తిరుమలేశ్వరరెడ్డి, తదితరులు బందోబస్తు నిర్వహించడానికి వచ్చిన అధికారులకు పలు సూచనలు, సలహాలు చేశారు.



లేడీస్ జిమ్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే బలరాం తదితరులు

అతివలకు అందుబాటులో వ్యాయామశాల

- ఎమ్మెల్యే కరణం బలరాం

చీరాల, మార్చి 8: దైనందిన జీవితంలో ప్రతిఒక్కరికి వ్యాయామం అవసరమని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. ఎస్ఆర్అండ్‌పీఎం హైస్కూల్ ప్రాంగణంలో రూ.20 లక్షలతో పురపాలక సంఘం ఏర్పాటుచేసిన మహిళల జిమ్‌ను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా బలరాం మాట్లాడుతూ జిమ్‌ను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైసీపీ నియోజవర్గ ఇన్‌చార్జ్ కరణం వెంకటేష్ సతీమణి గీత, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, పలువురు కౌన్సిలర్లు, వైసీపీ మహిళా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కరణం వెంకటేష్ అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వెంకటేష్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. వెంకటేష్ సతీమణి గీత కేక్ కట్‌చేశారు. అనంతరం గంగా, భ్రమరాం సమేత పునుగు రామలింగేశ్వరస్వామి ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

మండలంలోని కావూరివారిపాలెం, గవినివారిపాలెం గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా లబ్ధిపొందిన వారితో ముఖాముఖి నిర్వహించారు.

రాజకీయ నేతలకు డబ్బులు..
వచ్చేవారికి రోజుకూలీ
అదనంగా పలావు పొట్లాలు, లిక్కర్ బాటిళ్లు
పశ్చిమప్రాంతంలో కౌన్సిలర్‌కు రూ.2లక్షల చొప్పున పంపిణీ
వలంటీర్లకు డబ్బులతోపాటు విలువైన బహుమతులు
మార్కాపురంలో రైస్ కుక్కర్ల అందజేత
సభకు జనం సిద్ధం కాకపోవడంతో వైసీపీ నేతల బెంబేలు

ప్రలోభాలతో 'సిద్ధం'

వైసీపీ నిర్వహిస్తున్న సిద్ధం సభకు వెళ్లేందుకు జనం సుముఖంగా లేరని తేలిపోయింది. దీంతో బెంబేలెత్తిన ఆపార్టీ అభ్యర్థులు అటు నాయకులకు, ఇటు సభకు వచ్చే వారికి భారీ ఎత్తున తాయిలాల పంపిణీకి శ్రీకారం పలికారు. మండల, గ్రామాల వారీ వాహనాలను సిద్ధం చేసినా పార్టీ శ్రేణులే కదలక పోవడాన్ని గుర్తించి వారికి నగదు ఎరగా చూపుతున్నారు. మరోవైపు వలంటీర్లకు డబ్బులకు తోడు అదనంగా బహుమతులు ఇచ్చి ప్రలోభపెడుతున్నారు. మార్కాపురంలో గురువారం ప్రతి వలంటీర్‌కు ఒక రైస్‌కుక్కర్ పంపిణీ చేయడం అందుకు నిదర్శనం. ఇప్పటికే గిద్దలూరు, కనిగిరి, మార్కాపురం, పొదిలి ప్రాంతాల్లో వైసీపీ కౌన్సిలర్లకు డబ్బులు పంపిణీ చేయగా, మిగిలిన చోట్ల కూడా అందుకు రంగం సిద్ధమైంది. నాయకులు కదిలినా ప్రజల నుంచి స్పందన లేదన్న విషయాన్ని గుర్తించి సభకు వచ్చే వారికి ఆయా ప్రాంతాల్లో రోజుకూలితోపాటు పలావు ప్యాకెట్, అడిగిన వారికి లిక్కర్ బాటిల్ ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. తద్వార మేదరమెట్ల వద్ద జరిగే సిద్ధం సభకు జనసమీకరణలో ముందున్నామని అనిపించుకునేందుకు వైసీపీ అభ్యర్థులు నానా తంటాలు పడుతున్నారు.

ఆంధ్రజ్యోతి, ఒంగోలు

రాష్ట్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా సిద్ధం పేరుతో భారీ సభలను వైసీపీ నిర్వహిస్తోంది. అందులో భాగంగా ఆదివారం ఉమ్మడి జిల్లాలోని కొరిశపాడు మండలం మేదరమెట్ల సమీపంలో సభ జరగనుంది. సీఎం జగన్ పాల్గొననున్నారు. నిజానికి 3వ తేదీ జరగాల్సిన సభను జనసమీకరణ కోసం 10వ తేదీకి వాయిదా వేశారు. తదనుగుణంగా ఉమ్మడి జిల్లాలోని పార్టీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు లేనిచోట్ల ప్రస్తుత ఇన్‌చార్జిలకు బాధ్యతలు అప్పగించారు. ఒంగోలులో ఆపార్టీ నాయకులతో విజయసాయిరెడ్డి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి నియోజకవర్గాల వారీ జనసమీకరణకు టార్గెట్ విధించారు. బుధవారం వెలిగొండ ప్రాజెక్టు వద్ద సభ ఏర్పాటు చేస్తే తిరిగి ఆప్రాంతం నుంచి 'సిద్ధం'కు జనసమీకరణ కష్టమవుతుందని భావించి అక్కడ సభను రద్దు చేసుకున్నారు. సీఎం కూడా ఈ విషయాన్ని నాయకులకు గుర్తు చేస్తూ సిద్ధం సభకు రెడీ కావాలని స్పష్టం చేసి వెళ్లారు. దీంతో రంగంలోకి దిగిన వైసీపీ అభ్యర్థులకు ప్రజల నుంచే కాక పార్టీ శ్రేణుల నుంచి సమస్యలు ఎదురయ్యాయి. మీరు వాహనాలు పంపగానే మేము జనాన్ని తరలించేందుకు సిద్ధంగా లేమంటూ కిందిస్థాయి నాయకులు అనేకచోట్ల తేల్చిచెప్పారు. దీంతో ఆగమేఘాలపై లోక్‌సభ స్థాయి అభ్యర్థి, ఇతర నాయకులు జోక్యం చేసుకొని మీరేమైనా చేయండి భారీగా జనసమీకరణ జరగాల్సిందేనంటూ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థులకు హుకుం జారీ చేశారు. అయినప్పటికీ.. ఇటు పార్టీ నాయకులను, అటు శ్రేణులను కదిలించేందుకు ఇప్పటి నుంచే మేమెక్కడ ఖర్చు పెట్టాలంటూ కొందరు అభ్యర్థులు వెనకడుగు వేసినట్లు తెలిసింది. దీంతో ఒంగోలు లోక్‌సభ పరిధిలో ఎక్కువ నియోజకవర్గాలకు ఎంపీ అభ్యర్థి ద్వారా రూ.కోటి నుంచి రూ.నాలుగు కోట్ల వరకు పంపినట్లు తెలుస్తోంది. ఉమ్మడి జిల్లాలో ఇలా డబ్బులు అందిన అసెంబ్లీ నియోజకవర్గాల్లో సభకు రెడీ కావాలంటూ తాయిలాల పంపిణీ ప్రారంభించారు. నిధులు అందని చోట వాహనాలు వస్తాయి సిద్ధం కావాలంటూ ఖర్చులకు డబ్బులు ఇస్తామని మాత్రం చెబుతున్నారు. ఏదిఏమైనా వైసీపీ సభకు వెళ్లేందుకు పార్టీ శ్రేణులే సుముఖంగా లేరని తేలిపోయింది.

కీలక నాయకులకు డబ్బుల పంపిణీ

ముందుగా పట్టణ ప్రాంతాల్లోని కీలకమైన నాయకులను కదిలించేందుకు డబ్బుల పంపిణీని ప్రారంభించారు. ఇప్పటికే గిద్దలూరు, కనిగిరి నగర పంచాయతీలు, మార్కాపురం మున్సిపాలిటీలోని వైసీపీ కౌన్సిలర్లు, కౌన్సిలర్లు లేని వార్డుల్లో గతంలో పోటీ చేసి ఓడిపోయిన నాయకులకు డబ్బులు పంపారు. ఒక్కొక్కరికి రూ.2లక్షల చొప్పున అందజేసినట్లు తెలిసింది.


మార్కాపురం నియోజకవర్గంలోని పొదిలిలో మాత్రం ఒక్కొక్కరికి రూ.లక్ష ఇచ్చినట్లు తెలుస్తోంది. దర్శిలోని కౌన్సిలర్లకు ముందుగానే ఖర్చుల కింద కొంత మొత్తం ముట్టజెప్పినట్లు సమాచారం. అద్దంకి, చీరాల కందుకూరులోనూ ఇదే తంతుకు రంగం సిద్ధమైంది. ఒంగోలులో గుట్టుచప్పుడు కాకుండా ఈ వ్యవహారం సాగించబోతున్నట్లు తెలిసింది. పూర్తిగా గ్రామీణ వాతావరణంతో ఉన్న కొండపి, పర్చూరు నియోజకవర్గాల్లో గ్రామాల వారీ ఎలా ముందుకు పోవాలన్న విషయంపై లెక్కలు వేస్తున్నారు.

వలంటీర్లకు అదనపు తాయిలాలు

వలంటీర్లకు ఇప్పటికే ఇచ్చిన రూ.5 వేల నగదుతోపాటు సిద్ధం సభకు ప్రజలను తరలించాలంటూ మరికొన్ని బహుమతులు ఇవ్వడం ప్రారంభించారు. గురువారం మార్కాపురంలోని ఒక కళాశాలలో ఒక్కో వలంటీర్‌కు ఒక్కో రైస్‌కుక్కర్ ఇచ్చినట్లు సమాచారం. ఇలా డబ్బులు, గిఫ్టులు ఇచ్చే సమయంలో వారి వద్ద సెల్‌ఫోన్ లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు సమాచారం.

మాకు సరే.. వచ్చే వారికి ఏంటి?

వైసీపీలోని కిందిస్థాయి నాయకులకు డబ్బులు ఇస్తూ భారీగా బస్సులు, ఇతర వాహనాలు పంపుతాము జనాన్ని తీసుకురావాలని వైసీపీ అభ్యర్థులు చెబుతున్నారు. అయితే నాయకులు మాత్రం వాహనం పెట్టగానే జనం ఎక్కే పరిస్థితి లేదని, సభకు వచ్చే వారి విషయం ఏంటని ప్రశ్నిస్తున్నట్లు తెలిసింది. ఆయా ప్రాంతాల వారీ రోజువారీ వ్యవసాయ, ఇతర పనులకు దినసరి కూలీకి వెళ్లే వారికి కూలిస్థాయిలో డబ్బులు ఇస్తేనే వాహనం ఎక్కే పరిస్థితి ఉందని కిందిస్థాయి నాయకులు చెబుతున్నట్లు తెలుస్తోంది. దీంతో ఆయా ప్రాంతాలను బట్టి సభకు వచ్చే వారికి ఒక్కొక్కరికి రూ.300 నుంచి రూ.600 వరకు చెల్లించేందుకు కూడా డబ్బులు సమకూర్చుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీనికితోడు వాహనాల్లో ఎక్కే వారికి పలావు పొట్లాలు, అవసరమైన వారికి క్వార్టర్ లిక్కర్ బాటిల్ కూడా ఏర్పాటు చేస్తామని చెబుతున్నట్లు తెలిసింది. ప్రత్యేక వాహనాలను ఎక్కువ సంఖ్యలో వైసీపీ రాష్ట్ర నాయకత్వమే పంపుతోంది. అందుకు అనుగుణంగా రాష్ట్రంలోని ఇతక ప్రాంతాల నుంచి కూడా ఆర్టీసీ బస్సులు సమకూర్చుతున్నారు. ఎక్కడికక్కడ స్థానిక విద్యా సంస్థల బస్సులు, ఇతర ప్రైవేట్ వాహనాలను సమకూర్చుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. సిద్ధం సభ కూడా ఆదివారమే జరుగుతున్నందున విద్యా సంస్థల యాజమాన్యాలపై ఒత్తిడి పెంచి వాహనాలను ఏర్పాటు చేస్తున్నారు.



పెద్ద సంఖ్యలో జనసమీకరణ టార్గెట్

సిద్ధం సభకు ఉమ్మడి ప్రకాశం, ఉమ్మడి గుంటూరు, ఉమ్మడి నెల్లూరు జిల్లాల నుంచి ఎక్కువ మంది ప్రజలను తరలించాలని వైసీపీ అధిష్ఠానం ఆదేశించినట్లు సమాచారం. మరీముఖ్యంగా ఉమ్మడి ప్రకాశం అందులోనూ అద్దంకి, చీరాల, పర్చూరు. ఒంగోలు, దర్శి, కొండపి ప్రాంతాల నుంచి ఎక్కువ జనసమీకరణ చేయాలని నేతలను ఆదేశించారు. దూరంగా ఉన్న ఇతర నియోజకవర్గాలకు కూడా పెద్దమొత్తంలో టార్గెట్ ఇచ్చారు. ఒంగోలు నియోజకవర్గంలో గ్రామానికి 10 బస్సులు పంపుతామని నాయకత్వం చెప్పడంతో జనసమీకరణ బాధ్యత చూసే కిందిస్థాయి నాయకులు బిత్తరపోతున్నారు. ఇదెలా సాధ్యమని వారు ప్రశ్నించినట్లు తెలిసింది. సంతనూతలపాడు నియోజకవర్గంలో అయితే కొన్ని గ్రామాల వారు మాకు ఒకట్రెండు వాహనాలు చాలంటూ ఎదురు తిరుగుతుండటంతో తాయిలాలు మరింతగా ఇస్తామంటూ వారిని మైమరపిస్తున్నట్లు తెలిసింది. అద్దంకిలో వైసీపీ అభ్యర్థి ముందుగానే డబ్బులతోపాటు వాహనాలు ఇస్తూ అందరికంటే మనమే ముందుండాలంటూ.. ఏవిషయంలోనూ వెనక్కు తగ్గకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసింది. ఇన్ని రకాల వ్యవహారాలు సాగిస్తున్నప్పటికీ అధిష్ఠానం ఇచ్చిన టార్గెట్‌కు అనుగుణంగా జనసమీకరణ జరిగే అవకాశాలు కనిపించడం లేదని వైసీపీలోని కిందిస్థాయి నాయకులు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తుండటం గమనార్హం.

మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలి

జిల్లా ప్రధాన న్యాయాధికారి భారతి పిలుపు

ఒంగోలు (కలెక్టరేట్), మార్చి 8 : మహిళలు ఆత్మవిశ్వాసం, ఆశావహ దృక్పథంతో ముందడుగు వేసి ప్రతి రంగంలోనూ రాణించాలని జిల్లా ప్రధాన న్యాయాధికారి ఎ.భారతి పిలుపునిచ్చారు. ఆదిశగా వారిని ప్రోత్సహించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్త్రీశిశు సంక్షేమశాఖ, డీఆర్‌డీఏ, మెప్మా ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో నిర్వహించిన వేడుకల్లో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం భారతి మాట్లాడుతూ అసంబద్ధ ధోరణులను అధిగమించి నేడు మహిళలు ముందడుగు వేస్తున్నారన్నారు. వీరికి అందరూ వెన్నుదన్నుగా నిలవాలన్నారు. జిల్లాలో పనిచేస్తున్న 32 మంది న్యాయాధికారుల్లో 16మంది మహిళలు ఉన్నారని చెప్పారు. లింగ వివక్ష చూపకుండా మహిళల ఆసక్తిని తెలుసుకొని కుటుంబం, సమాజం మద్దతుగా నిలిస్తే దేశానికి వారు సమర్థవంతంగా సేవలను అందించగలుగుతారని తెలిపారు. కలెక్టర్ దినేష్‌కుమార్ మాట్లాడుతూ మహిళా సాధికారత కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలను అమలు చేస్తున్నాయని తెలిపారు. దేశ ప్రగతిని వేగవంతం చేసేందుకు మహిళలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాయన్నారు.

జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి శ్యాంబాబు మాట్లాడుతూ ఆపదలో ఉన్న మహిళలపై ఎలాంటి ఆర్థికభారం పడకుండా డీఎల్ఎస్ఎ న్యాయ సహకారం అందిస్తున్నదన్నారు. మహిళలు బాధితులుగా ఉన్న కేసులలో వారికి అవసరమైన సహాయం, ఆర్థిక ప్రయోజనం సత్వరమే అందేలా చూస్తున్నట్లు తెలిపారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న జిల్లా ప్రధాన న్యాయాధికారి భారతి, కలెక్టర్ దినేష్‌కుమార్

అనంతరం ఉత్తమ సేవలందించిన ఐసీడీఎస్, డీఆర్‌డీఏ, మెప్మా విభాగాల్లో పనిచేస్తున్న మహిళలను పురస్కారాలతో సత్కరించారు. కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, డీఆర్‌డీఏ పీడీ వసుంధర, మెప్మా పీడీ రవికుమార్, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ మాధురి, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

వెల్‌డన్ ఎరిక్షన్

- ఫోన్‌లో మాట్లాడిన టీడీపీ అధినేత చంద్రబాబు
- అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని డాక్టర్ రవీంద్రకు సూచన

ఆంధ్రజ్యోతి, ఒంగోలు

'ఎర్రగొండపాలెంలో మన గెలుపు ఖాయం. మీ పనితీరు బాగుంది. అన్ని వర్గాలను కలుపుకుపోతున్నారు. ఏమాత్రం అలసత్వం వహించకుండా ముందుకు సాగండి' అని అక్కడి టీడీపీ అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబుకు పార్టీ అధినేత చంద్రబాబు సూచించారు. అదేసమయంలో ఆ నియోజకవర్గానికి చెందిన జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు డాక్టర్ మన్నె రవీంద్రకు కూడా ఆయన ఫోన్ చేశారు. అలకలు, అసంతృప్తులు మాని పార్టీ అభ్యర్థి గెలుపునకు మీ వంతు కృషి చేయండి అని సూచించారు. శుక్రవారం ఢిల్లీ నుంచి చంద్రబాబునాయుడు రాష్ట్రంలోని కొన్ని అసెంబ్లీ నియోజకవర్గాల పార్టీ అభ్యర్థులు, నాయకులతో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. అందులో భాగంగా ఎరిక్షన్‌బాబుకు ఫోన్ చేశారు. 'మిమ్మల్ని అభ్యర్థిగా అధికారికంగా ప్రకటించాక పరిస్థితిని కూడా పరిశీలించాం. పూర్తి అనుకూలంగా ఉంది. అక్కడ మనం గెలుస్తున్నాం. అన్ని వర్గాల మద్దతు కూడగట్టుకోవడంలో సఫలీకృతులవుతున్నారు. ఇదే పంథాలో ముందుకు సాగండి' అని చెప్పారు. ఒకట్రెండు అంశాలపై ఎరిక్షన్‌బాబు వివరణ ఇచ్చారు. ఆ వెంటనే డాక్టర్ రవీంద్రకు కూడా చంద్రబాబు ఫోన్ చేశారు. ఎరిక్షన్‌బాబు పట్ల రవీంద్ర అసంతృప్తిగా ఉన్నారంటూ ఇటీవల ప్రచారం జరిగింది. దీంతో చంద్రబాబు ఫోన్‌లోనే 'అలకలు, అసంతృప్తులకు ఇది సమయం కాదు. పార్టీ గెలుపునకు మీ వంతు కృషి చేయండి. తగిన ప్రాధాన్యత ఇస్తాం. ఏదైనా పొరపాటు జరిగితే ఉపేక్షించేది లేదు' అని హెచ్చరించినట్లు తెలిసింది.

కొవిడ్ కార్మికులకు వెంటనే వేతనాలు చెల్లించాలి

సీఐటీయూ నాయకులు, కార్మికుల డిమాండ్
ఒంగోలులో ఎమ్మెల్యే బాలినేని ఇంటి వద్ద నిరసన

ఒంగోలు (కలెక్టరేట్), మార్చి 8: కొవిడ్ విపత్కర సమయంలో పనిచేసిన మునిసిపల్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న ఆరునెలల వేతనాన్ని వెంటనే ఇప్పించాలని సీఐటీయూ నాయకులు, కార్మికులు డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి నివాసం వద్ద శుక్రవారం వారు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ నగర కార్యదర్శి టి.మహేష్ మాట్లాడుతూ కొవిడ్ సమయం నుంచి సుమారు 150 మంది వరకు అదనపు కార్మికులుగా పనిచేస్తున్నారన్నారు. నెలల తరబడి వేతనాలు రాకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి కేవలం రూ.10వేల వేతనం మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. వారిని ఆప్కాస్‌లోకి తీసుకొని రూ.21వేల కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే బాలినేనిని కలిసి వినతిపత్రం అందజేయగా ఆయన సానుకూలంగా స్పందించి మునిసిపల్ శాఖ మంత్రి సురేష్, సీడీఎం అధికారి శ్రీలక్ష్మికి ఫోన్ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో యూనియన్ బాధ్యులు యు.రత్నకుమారి, టి.విజయ, కె.వంశీ, బి.దివ్య వాను, కమల, కె.పద్మావతి, థామస్, శ్రీను, భారతి, మరియమ్మ, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.



బాలినేనికి వినతిపత్రం ఇస్తున్న కార్మికులు

టీడీపీ దర్శి ఇన్‌చార్జిగా రవికుమార్ నియామకం

దర్శి, మార్చి 8 : టీడీపీ దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జిగా గోరంట్ల రవికుమార్ నియమితులయ్యారు. పార్టీ అధినేత చంద్రబాబు ఆదేశాల మేరకు రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు శుక్రవారం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. రవికుమార్ దర్శి నియోజకవర్గంలో టీడీపీ పటిష్టతకు కొంతకాలంగా శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారు. పార్టీ కార్యక్రమాల నిర్వాహణకు పూర్తి సహకారం అందిస్తున్నారు. దర్శి సీటు జనసేనకు కేటాయించటంతో పార్టీ కార్యక్రమాల నిర్వహణకు రవికుమార్‌ను ఇన్‌చార్జిగా నియమించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ పార్టీ అప్పగించిన బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వహిస్తానన్నారు. టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తానన్నారు.



రవికుమార్

హాకీ పోటీలు ప్రారంభం

మొదటిరోజు ప్రతిభ చూపిన ప్రకాశం జిల్లా

సంతనూతలపాడు, మార్చి 8: మండలపరిధిలోని మైనంపాడు జడ్పీ హైస్కూల్ క్రీడామైదానంలో సీనియర్ మహిళా అంతర్‌జిల్లా హాకీ చాంపియన్ షిప్-2024 పోటీలను మంత్రి మేరుగ నాగార్జున శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల వలన మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యం బాగుంటుందన్నారు. క్రీడల్లో గెలుపోటలమును సమానంగా స్వీకరించాలన్నారు. కొంతసేపు మంత్రి నాగార్జున క్రీడలను తిలకించారు. మొదటిరోజు జరిగిన పోటీల్లో 13 జిల్లాలనుంచి పాల్గొన్నారు. కాగా పోటీల్లో ఎన్‌టీఆర్ జిల్లాతో తలపడిన ప్రకాశం 2-0తో ఎన్‌టీఆర్ జిల్లాపై విజయం సాధించారు. ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్న కాజ్ సంస్థ ప్రతినిధి చక్రవర్తి 50 మంది క్రీడాకారులకు షూస్‌ను ఉచితంగా అందజేసారు.హాకీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు బీఎం. చాణుక్యరాజు,థామస్ పీటర్, జ్ఞానేశ్వరరెడ్డి, ఏ.సుందర రామి రెడ్డి, రవిరాజు, హెచ్‌ఎం. నరసింహారావు, గొడుగుమస్తాన్, డైట్ ప్రిన్సిపాల్ సుబ్బారావు, జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి వనజ, పాల్గొన్నారు.

నేడు ఎస్‌జీటీల సర్టిఫికెట్ల పరిశీలన

ఒంగోలు(విద్య), మార్చి 8 : అర్హులైన సెకండరీ గ్రేడ్ టీచర్లకు స్కూలు అసిస్టెంట్ స్పెషల్ ఎడ్యుకేషన్ ఉద్యోగోన్నతులు ఇచ్చేందుకు శనివారం ఒంగోలులోని జిల్లా విద్యాశాఖాధికార్యాలయంలో సర్టిఫికెట్ల పరిశీలన నిర్వహిస్తున్నట్లు డీఈవో సుభద్ర శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు తమ సేవా పుస్తకాలు, విద్యార్హతల సర్టిఫికెట్లు, ఇతర ధృవీకరణ పత్రాలతో హాజరు కావాలన్నారు. సర్టిఫికెట్ల పరిశీలన అనంతరం ఉద్యోగోన్నతి కౌన్సెలింగ్ జరుగుతుందని ఆమె పేర్కొన్నారు.



మహిళలను సన్మానిస్తున్న డాక్టర్ ఉగ్ర

కలలకు రెక్కలు పథకం మహిళలకు ఎంతో ప్రయోజనం : ఉగ్ర

పామూరు, మార్చి 8 : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా టీడీపీ, జనసేన పార్టీలు అధికారంలోకి వచ్చిన తరువాత 'కలలకు రెక్కలు' అనే సరికొత్త పథకాన్ని తీసుకొని వస్తుందని, ఆ పథకంతో మహిళలకు ప్రయోజనం చేకూరుతుందని టీడీపీ కనిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. స్థానిక సత్యదేవుని కల్యాణ మండపంలో సూర్యచంద్రసేవా సంస్థ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉగ్ర పాలొన్నారు. ఈ సందర్భంగా శంకర్ మాస్టర్‌చే నిర్వహించిన శివతాండవ నృత్యరూపాన్ని ప్రదర్శించారు. అనంతరం టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కే సుభాషిణి ఎం చందనను శాలువాలతో సత్కరించి మెమెంటో అందజేసారు. ఈ కార్యక్రమంలో ఉగ్ర మాట్లాడుతు చంద్రబాబు ప్రకటించిన మహిళాశక్తి పథకాలతో పాటు కలలకు రెక్కలు అనే పథకం ద్వారా చదువుకున్న మహిళలు ఆర్థికంగా బలోపేతం చెందేందుకు బ్యాంకుల ద్వారా రుణాలు అందించే కొత్త పథకాన్ని ప్రకటించారని తెలిపారు. మహిళలందరూ టీడీపీకి మద్దతు ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పువ్వాడి వెంకటేశ్వర్లు, జి. దశరథరామయ్య, షేక్ ఖాజారహంతుల్లా, పాలపర్తి వెంకటేశ్వర్లు, దేవరపు మాల్యాద్రి, ఉప్పలపాటి హరిబాబు, సయ్యద్ అమీర్ బాబు, ఇర్రి కోటిరెడ్డి పాల్గొన్నారు.

సంగమేశ్వరునికి ప్రత్యేక పూజలు

పొన్నలూరు(కొండపి): శివరాత్రి పండుగ సందర్భంగా ప్రసిద్ధి చెందిన సంగమేశ్వర ఆలయంలో టీడీపీ రాష్ట్ర అర్గనైజింగ్ కార్యదర్శి దామచర్ల సత్యనారాయణ సతీ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

శంభో శివశంభో..

» ఆలయాలకు పోటెత్తిన భక్తులు

» మార్మోగిన శివనామస్మరణం

అద్దంకి, మార్చి 8: మహాశివరా త్రి సందర్భంగా శుక్రవారం ఉదయం నుంచే శివాలయాలకు భక్తులు పోటెత్తారు. అద్దంకి మండలం కుంకుపాడులోని శివాలయంలో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. చినకాశీగా పేరుగాంచిన మణికేశ్వరంలో మల్లేశ్వరస్వామి దేవాలయంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉత్సవ విగ్రహాలను గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. అర్ధరాత్రి సమయంలో పూజారి నడింపల్లి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జరిగిన మహన్యాస పూర్వక రుద్రాభిషేకంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ చైర్‌పర్సన్ ఈదా విజయలక్ష్మి శ్రీనివాసరెడ్డి, ఈవో కృష్ణారెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు. అద్దంకి పట్టణంలోని పాతశివాలయంలో కల్యాణోత్సవము వైభవంగా జరిగింది. మున్సిపల్ చైర్‌పర్సన్ ఎస్తేరమ్మ దంపతులు, పలువురు కౌన్సిలర్‌లు పాల్గొన్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వేయిస్తంభాల గుడి, కమఠేశ్వరాలయంతో పాటు పలు శివాలయాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.

చీరాలలో.. చీరాల, మార్చి 8: నియోజకవర్గంలోని శివాలయాల్లో శుక్రవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా దేవాలయాల్లో వేకువ జామున ప్రత్యేక అభిషేకాలతో ప్రారంభమైన పూజలు తెల్లవారేవరకు కొనసాగాయి. శివాలయాలకు భక్తులు పోటెత్తారు. పేరాల శివాలయంలో తామూర్తులను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంగులూరు, చందలూరు పరిసర గ్రామాలలో భక్తులు శివనామం స్మరిస్తూ భజనలు చేశారు. రామకూరు కొండపైగల రామలింగేశ్వరస్వామి ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు పోటెత్తడంతో కొండపై ఆధ్యాత్మిక సందడి నెలకొంది.

మేదరమెట్లలో.. మేదరమెట్ల, మార్చి 8: మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని అన్ని శివాలయాల్లో వేకువజాము నుంచే ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం వేకువజాము నుంచే మహాశివుడికి అభిషేకాలు, విశేషపూజలు, రుద్రనామాలు నిర్వహించారు. దైవాల భస్మాభిషేకం ప్రత్యేక పూజల్లో పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతర భక్తులకు ప్రసాద వితరణ జరిగింది.

పర్చూరులో.. పర్చూరు, మార్చి 8: మహాశివ రాత్రి పర్వదిన వేడుకలు మండలంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. పంచామృతాభిషేకాలతో స్వామివార్లకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పర్చూరులోని భీమేశ్వర ఆలయం, పర్చూరు, చెరుకూరు, దేవరపల్లి, అడుసుమల్లిలోని గౌరీశంకర ఆలయం, ఉప్పుటూరు, నూతలపాడు తదితర గ్రామాల్లోని శివాలయాల్లో విశిష్ట పూజాకార్యక్రమాలు చేపట్టారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయాలను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.

పంగులూరులో.. పంగులూరు, మార్చి 8: మహాశివరాత్రి వేడుకలను మండల ప్రజలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాలలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో ఆలయాలకు చేరుకుని దేవ



అద్దంకి: మణికేశ్వరంలో ప్రత్యేక అలంకరణలో మల్లేశ్వర స్వామి






చినగంజాం: ప్రత్యేక అలంకరణలో రామకోటేశ్వరస్వామి, ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన విద్యుత్ ప్రభలు



మేదరమెట్లలోని మల్లేశ్వరస్వామి ఆలయంలో పూజలలో పాల్గొన్న ఎమ్మెల్యే రవికుమార్



చినగంజాం: ప్రత్యేక అలంకరణలో బాలకోటేశ్వరస్వామి



అద్దంకిలోని పాత శివాలయంలో కల్యాణోత్సవంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఎస్తేరమ్మ దంపతులు, కౌన్సిలర్‌లు



చీరాల: పేరాల శివాలయంలో ప్రత్యేక అలంకరణలో లింగాకారంలోని స్వామివారు



పర్చూరు: అడుసుమల్లిలోని గౌరీశంకర ఆలయంలో ప్రత్యేక అలంకరణలో స్వామివారు

రావూరులోని ఉమామహేశ్వర ఆలయం, మేదరమెట్లలోని మల్లేశ్వరస్వామి, కనకదుర్గ మల్లేశ్వరస్వామి ఆలయం, బొడ్డువానిపాలెంలోని భవ్యలింగేశ్వరస్వామి ఆలయం, కొరిశపాడు, రావినూతల, ప్రాసంగులపాడు, పమిడిపాడు గ్రామాల్లోని శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి కల్యాణోత్సవం అనంతరం ఊరేగింపు నిర్వహించారు. మేదరమెట్లలోని కనకదుర్గ మల్లేశ్వరస్వామి ఆలయంలో అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆయన వెంట ఆలయ చైర్మన్ వడ్లమూడి సుబ్బారావు, టీడీపీ నాయకులు మేదరమెట్ల శ్రీనివాసరావు, మన్నె హనుమంతరావు, కర్నాటి సుబ్రహ్మణ్యం తదితరులు ఉన్నారు.

చినగంజాంలో.. చినగంజాం, మార్చి 8: మండలంలోని సోపిరాల గ్రామంలోని లలితా పరమేశ్వరి సమేత రామకోటేశ్వర స్వామి ఆలయం, కొత్తపాలెం గ్రామంలోని బాలకోటేశ్వర స్వామి ఆలయాలలో మహాశివరాత్రి తిరునాళ్లను శుక్రవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. మహాశివ రాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. లింగోద్భవ కాలం నుంచే భక్తులు కైలాసనాధుని దర్శించుకొన్నారు. శైవ క్షేత్రాలు శివనామసర్మణతో మార్మోగాయి. రామకోటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించుకున్న ప్రతి భక్తునికి లడ్డు, ప్రసాదం, మినరల్ వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు.

బాలకోటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో బాలకోటేశ్వరస్వామి అన్నదాన కమిటీ సభ్యులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఆలయాల వద్ద డిజిటల్ మరియు విద్యుత్ దీపాలతో ఏర్పాటు చేసిన శివపార్వతులు, కనకదుర్గ అమ్మవారు, లక్ష్మీదేవి, విఘ్నేశ్వరుడు, సుబ్రమణ్యస్వామి, అయ్యప్ప స్వామి, దేవాలయాల కటౌట్‌లు, ఈఫిల్ టవర్ కటౌట్‌లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

తిరునాళ్ల సందర్భంగా రామకోటేశ్వరస్వామి ఆలయం వద్ద మూడు భారీ డిజిటల్ ప్రభలు, బాలకోటేశ్వర స్వామి ఆలయం వద్ద ఆరు భారీ విద్యుత్ ప్రభలను ఏర్పాటు చేశారు. విద్యుత్ ప్రభల వద్ద సినీ, టీవీ కళాకారులచే ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఢీ టీమ్, జబర్దస్త్ సభ్యులు చేసిన కార్యక్రమాలు భక్తులను అలరింపజేశాయి. రామకోటేశ్వరస్వామి ఆలయం వద్ద మహిళలు వేసిన కోలాటం భక్తులను ఆకట్టుకుంది.

కడవకుదురు గంగా పార్వతి గోకర్ణేశ్వరస్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. చినగంజాం గంగాపార్వతి సమేత చిదంబరేశ్వరాలయం, పెదగంజాం ఈశ్వరాలయం, సంతరావూరు రామలింగేశ్వరస్వామి ఆలయంతోపాటు పలు గ్రామాల్లోని శివాలయాలకు వేకువజాము నుంచే భక్తులు పోటెత్తారు. నేత్రపర్వంగా లింగోద్భవ అభిషేకాలు నిర్వహించారు. శైవక్షేత్రాలు విద్యుత్ వెలుగులతో దేదీప్యమానంగా వెలుగులీనాయి. తిరునాళ్లకు వివిధ ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఆలయాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చీరాల డీఎస్పీ బేతపూడి ప్రసాద్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటుచేశారు.

ఆత్మలు స్వీయ ఫాం- 7 దరఖాస్తులు

» చనిపోయిన వ్యక్తుల పేర్లతో వ్యవహారం

» ఇప్పటివరకు అధికారుల లాగిన్‌లోకి 1,099 దరఖాస్తులు

» మరో 1,500కు పైగా ఉంటాయన్న అనుమానాలు

» ఓట్ల తొలగింపునకు కొత్త ఎత్తుగడ

అద్దంకి, మార్చి 8: ఓట్ల తొలగింపు దరఖాస్తులలో చిత్రాలు చోటు చేసుకుంటున్నాయి. ఏకంగా ఎప్పుడో చనిపోయిన ఓటర్ల పేరుతో స్వీయ ఫాం-7 దరఖాస్తులు అందటం పలువురిని విస్మయానికి గురిచేస్తుంది. అలాంటి ఓట్లను ఫాం- 7 ద్వారా తొలగించ వచ్చు, లేదా బీఎల్‌వోలు విచారణ చేసి తొలగించవచ్చు. అలాకాకుండా వాళ్ళే తమ ఓట్లు తొలగించాలని దరఖాస్తు చేసుకున్నట్లు స్వీయ ఫాం- 7 దరఖాస్తులు అందటం అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఆత్మలు వచ్చి దరఖాస్తులు చేశాయేమో అని నవ్వుకుంటున్నారు. దీనిని బట్టి ప్రత్యర్థుల ఓట్ల తొలగింపునకు అధికారపార్టీ నేతలు పడరాని పాట్లు పడుతున్నట్లు తేటతెల్లం అవుతుంది.

ఈక్రమంలో టీడీపీ సానుభూతిపరుల ఓట్లను వాళ్ళే స్వయంగా తొలగించమని దరఖాస్తు చేసుకున్నట్లు వైసీపీ నేతలు కుట్రలు పన్ని వేరే లాగిన్‌ల నుంచి దరఖాస్తు లు చేసినట్లు టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. అద్దంకి నియోజకవర్గంలో శుక్రవారం వరకు బీఎల్‌వోల లాగిన్ కు 1099 స్వీయ ఫాం- 7 దరఖాస్తులు అసైన్ అయినట్లు తెలుస్తుంది. ఇంకా బీఎల్‌వోల లాగిన్‌కు రాని స్వీయ ఫాం-7 దరఖాస్తులు మరో 1500 వరకు ఉంటాయన్న అనుమనాలను ఆయా గ్రామాల టీడీపీ నేతలు అభి ప్రాయపడుతున్నారు.

కొన్ని గ్రామాలలో అందిన స్వీయ ఫాం- 7 దరఖాస్తులను పరిశీలిస్తే బల్లికురవ మండలం గుంటుపల్లి, కొత్తపాలెంకు చెందిన గుంటుపల్లి శ్రీరామమూర్తి, ఏల్చూరి అంజమ్మ, సంపతి రాజ్యం మృతి చెందారు. వాళ్ళ పేర్లతో స్వీయ ఫాం- 7 లు దాఖలుయ్యాయి. ఇక అద్దంకి పట్టణంలో కొల్లిపర వీరయ్య, తాళ్ళూరి సత్యనారాయణ, జవ్వాజి పద్మజ, బొగ్గరపు నాగేశ్వరరావు మృతి చెందినా స్వీయ ఫాం- 7లు అందాయి. ఇలా నియోజకవర్గంలోని అత్యధిక గ్రామాలో అందినట్లు తెలుస్తుంది. ఓటర్ల ప్రమేయం లేకుండా వీటిని దాఖలు చేసిన వ్యక్తులపై అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు టీడీపీ నేతలు కోరుతున్నారు. తమ పేర్లతో స్వీయ ఫాం- 7 లు దాఖలు పై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని పలువురు ఓటర్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిని కలిసి ఫిర్యాదు చేసేందుకు కూడా సిద్ధం అవుతున్నట్లు తెలుస్తుంది. అదే సమయంలో పోలీస్ స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేయనున్నట్లు సమాచారం.

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

» టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొండయ్య

చీరాల, మార్చి 8: మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎంఎం కొండయ్య అన్నారు. శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో జరిగిన మహిళా దినోత్సవ వేడుకల్లో ఆయన మాట్లాడారు. మహిళలు అన్నిరంగాల్లో ముందడుగు వేస్తూ పురుషులకు దీటుగా తమ శక్తియుక్తులను చాటుతున్నారన్నారు. అనంతరం కేక్ కట్‌చేసి మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ మహిళా శ్రేణులతో పాటు, నియోజకవర్గంలోని పలుప్రాంతాల నుంచి మహిళలు పాల్గొన్నారు.

కాగా, మహాశివరాత్రి పర్వదిన ప్రత్యేక పూజల్లో కొండయ్య పార్టీ శ్రేణులతో కలసి పాల్గొన్నారు. గొల్లపాలెంలోని గంగమ్మ గుడి, చీరాల శివాలయాల్లో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



చీరాలలో మాట్లాడుతున్న టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొండయ్య

ఆదర్శమూర్తులు.. అతివలు

చినగంజాం, మార్చి 8: పలు రంగాల్లో ఎంతో మంది విజేతలను వెనుక ఉండి నడిపించిన ఆదర్శమూర్తులు అతివలు అని ఎంపీడీవో యాబీ వరప్రసాద్, చినగంజాం సర్పంచ్ రాయని ఆత్మారావు అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశపు హాల్‌లో కార్యాలయ ఏవో బి.కల్పన, ఏపీవో గోలి లక్ష్మీదేవి, రాజుబంగారుపాలెం సర్పంచ్ డి.భూలక్ష్మి, మోటుపల్లి, మున్నంవారిపాలెం, రాజుబంగారుపాలెం గ్రామ కార్యదర్శులు కత్తి శైలజ, కొండూరి సునీత, జి.ఉషనాగేశ్వరిలను ఎంపీడీవో, పలుశాఖల అధికారులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ డీఈ పి.విభీషణ, ఏఈ డి.దాసు, ఏపీఎం అంజిబాబు, సంతరావూరు, చినగంజాం, పల్లెపాలెం, కొత్తపాలెం గ్రామ కార్యదర్శులు కె.కృపారావు, ఎ.మస్తాన్‌రావు, కె.నాగేంద్రబాబు, కె.బాబురావు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం

అద్దంకిటౌన్, మార్చి 8: అంతర్జాతీయ మహిళ దినోత్సవం వేడుకలు వివిధ సంస్థల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. స్థానిక కోర్టు ఆవరణంలోని కక్షిదారుల భవనంలో రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ, మండల న్యాయసేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో మహిళ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయాధికారి ఎం.బుజ్జప్ప, అడిషినల్ జూనియర్ సివిల్ న్యాయాధికారి ఎన్.శ్రావణిప్రియదర్శినితో పాటు రోటరీ క్లబ్ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కేక్‌ను కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. న్యాయాధికారి శ్రావణిప్రియదర్శినితో పాటు రోటరీ క్లబ్ మహిళ సభ్యులను, మహిళ న్యాయవాదులను రోటరీ సభ్యులు సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు చిన్ని మురళీకృష్ణ, సభ్యులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



అద్దంకి కోర్టు ఆవరణలో కేక్ కట్ చేస్తున్న న్యాయాధికారి శ్రావణి ప్రియదర్శిని, తదితరులు

అలాగే, ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ భవనంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలను నక్కా కాంతారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా మహిళ పారిశుధ్య కార్మికులతో పాటు ఇతర రంగాలలో సేవా కార్యక్రమాలు చేసే 25 మంది మహిళలను సన్మానించారు. పట్టణంలో ని హెచ్‌ఈఎల్‌పీ -టీఐ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళ మండలి సభ్యులు బి.ఫణికుమారి, టీఎల్ఎఫ్ సభ్యులు నాగలక్ష్మి తదితరులు హాజరై కేక్ కట్ చేశారు.

బల్లికురవలో.. బల్లికురవ: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా మోర్చా ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. మండలంలోని అంబడిపూడిలో శు క్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు కాశీదేవి, కాలేషాబాబు, కొండ్రగుంట శ్రీనివాసరావు, సుబ్రహ్మణ్యం, విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

స్వయం శక్తితో రాణించాలి

పంగులూరు, మార్చి 8: మహిళలు స్వయం శక్తితో ఎదిగి అన్ని రంగాలలో రాణించాలని సీకేఎస్ ఫౌండేషన్ నిర్వాహకుడు షడక్ అన్నారు. పంగులూరులోని సీకేఎస్ ఫౌండేషన్ వృద్ధుల ఆశ్రమ ప్రాంగణంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళాదినోత్సవం నిర్వహించారు. విశ్రాంత ఉపాధ్యాయిని మిడిదొడ్డి లక్ష్మిని ఫౌండేషన్ ప్రతినిధులు సత్కరించారు. కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు.

మహిళలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబాలు అభివృద్ధి

» ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



క్యాంపు కార్యాలయంలో వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, తదితరులు

మార్టూరు, మార్చి 8: మహిళలకు ఆస్తి హక్కులో సగ భాగం హక్కు కల్పించి ఆర్థిక స్వావలంబనకు పునాది వేసింది టీడీపీ అని ఆపార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. శుక్రవారం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇసుక దర్శిలోని ఏలూరి క్యాంపు కార్యాలయంలో సెంటినీ, హెచ్‌సీజీ విజయవాడ, ఏలూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో మహిళా వైద్య శిబిరం నిర్వహించారు. తొలుత ఎన్‌టీఆర్, ఏలూరి నాగేశ్వరరావుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మహిళలకు వైద్యులు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.

ఈసందర్భంగా ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉన్నపుడే కుటుంబాలు అన్ని విధాలా అభివృద్ధి చెందుతాయన్నారు. మహిళా సంక్షేమం పట్ల తెలుగుదేశం పార్టీ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందని చెప్పారు. మహిళల అభివృద్ధి కోసం చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ మరో కీలకముందడుగు వేసి కలలకు రెక్కలు అనే సరి కొత్త పథకానికి రూపకల్పన చేశారన్నారు. ఆర్థికపరమైన ఇబ్బందులతో మహిళలు చదువుకు ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశంతో నూతన పథకాన్ని శ్రీకారం చుట్టారన్నారు. రానున్నది తెలుగుదేశం జనసేన ఉమ్మడి ప్రభుత్వమేనని చెప్పారు. మహిళల అభివృద్ధికి మరిన్ని సంక్షేమ పథకాలను అమలులోకి తీసుకువస్తారన్నారు. కార్యక్రమంలో జరుగుల సంధ్య, జయమ్మ, రమాదేవి, కృష్ణవేణి, శారద, నాగేంద్రమ్మ, రావిపాటి సంధ్య, పార్టీ నాయకులు తొండెపు ఆదినారాయణ, తొట్టెంపూడి భుజంగరావు, తాటి నాగేశ్వరరావు, తేల ప్రోలు సాంబశివరావు, శివరాత్రి శ్రీను, మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

అక్కా చెల్లెమ్మలకు నమ్మకద్రోహం

» చేయూత కాదు... జగన్‌రెడ్డి చేతివాటం

» ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ధ్వజం

అద్దంకి, మార్చి 8: ఆర్థిక సాయం పేరుతో రాష్ట్రంలోని అక్కా చెల్లెమ్మలకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి నమ్మక ద్రోహం చేస్తున్నారని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. అద్దంకి పట్టణంలో శుక్రవారం పలు కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే రవికు మార్ స్థానిక నేతలతో మాట్లాడారు. సీఎం ఇచ్చేది చేయూత కాదని చేతివాటమని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని కూడా రాష్ట్రంలో మహిళలు ఆనందంగా జరుపుకునే పరిస్థితి లేదన్నారు. ఎన్నిక లకు ముందు చేయూత పథకం కింద 45ఏళ్ళు దాటిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మహిళలకు రూ.3 వేల పెన్షన్ ఇస్తానని హామీ ఇచ్చి అధికారం లోకి వచ్చాక, పెన్షన్ ఇవ్వకుండా ఐదేళ్ళకు కలిపి రూ.75 వేలు ఆర్థిక సహాయమని మడమ తిప్పటం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. జగన్‌మోహన్‌ర రెడ్డి చేసిన మోసంతో ఒక్కో మహిళకు లక్షా ఐదు వేల రూపాయల నష్టం జరిగిందన్నారు.

తెలుగుదేశం పార్టీ మహిళలను తోబుట్టువులుగా చూసి ఆస్తిలో సగభాగం అందించిన ఏకైక పార్టీ అని రవికుమార్ పేర్కొన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు చంద్రబాబు అమలుచేసిన అనేక పథకాలను జగన్‌రెడ్డి రద్దు చేశారన్నారు. సొంత చెల్లికి ఆస్తిలో సగభాగం ఇవ్వని జగన్‌రెడ్డి మోసగాడు కాదా అని ప్రశ్నించారు. సొంత చెల్లికే న్యాయం చేయలేని జగన్‌రెడ్డి రాష్ట్రంలోని ఆడబిడ్డలను ఉద్ధరిస్తాడా అని అన్నారు. జీతాలు పెంచాలని వేడుకున్న అంగన్‌వాడీ, ఆశా వర్కర్లను పోలీసులతో లాఠీచార్జ్ చేయించటం, రాష్ట్రాన్ని అత్యాచారాలకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చటం మహిళల పట్ల జగన్‌రెడ్డి చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. జగన్‌రెడ్డి చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరని, రాబోయే ఎన్నికలలో వైసీపీ ప్రభుత్వాన్ని మహిళలే గద్దె దించుతారని ఎమ్మెల్యే రవికుమార్ అన్నారు.



కాకానిపాలెంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

గొట్టిపాటికి సంఘీభావం తెలిపిన ముస్లిం నేతలు

అద్దంకి, మార్చి 8: అద్దంకి పట్టణంలోని 19వ వార్డుకు చెందిన పలువురు ముస్లిం నేతలు, మహిళలు ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్‌ను శు క్రవారం చిలకలూరిపేటలోని ఆయన నివాసంలో కలిసి సంఘీభావం తెలిపారు.

టీడీపీ నేతలు దామా హనుమంతరావు, షేక్ మాబు, షేక్ రసూల్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో ముస్లిం నేతలు, మహిళలు వెళ్లి సంఘీభావం తెలిపి టీడీపీ విజయానికి కృషి చేస్తామని తెలిపారు.

వాహనచోదకులు, ప్రయాణికులకు కష్టాలే!

» సిద్ధం సభతో జాతీయ రహదారిపై రాకపోకలు నిలిపివేత

మేదరమెట్ల, మార్చి 8: సీఎం జగన్‌మోహనరెడ్డి హాజరయ్యే సిద్ధం సభతో జాతీయ రహదారిపై రాకపోకలు పూర్తిగా నిలిపివేయనున్నారు. దీంతో దూరప్రాంత వాహనచోదకులు, ప్రయాణికులకు కష్టాలు తప్పవు. మేదరమెట్ల సమీపంలోని పి.గుడిపాడు వద్ద జాతీయ రహదారి పక్కన ఈనెల 10న సిద్ధం సభను భారీ ఎత్తున నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈక్రమంలో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేయనున్నారు. జాతీయ రహదారి పై త్రోవగుంట వద్ద నుంచి బొల్లాపల్లి టోల్‌ప్లాజా వరకు సిద్ధం సభకు వచ్చే వాహనాలు మినహా మిగిలిన అన్ని వాహనాలను దారి మళ్ళించేందుకు పోలీస్ అధికారులు ఏర్పాట్లు చేశారు. నెల్లూరు వైపు నుంచి హైదరాబాద్ వైపు వెళ్ళే భారీ వాహనాలను ఒంగోలు నుంచి చీమకుర్తి, పొదిలి మీదుగా మళ్ళిస్తున్నారు. హైదరాబాద్ వైపు నుంచి ఒంగోలు వైపు వచ్చే భారీ వాహనాలను సంతమాగులూరు అడ్డరోడ్డు నుంచి వినుకొండ, మార్కాపురం, పొదిలి మీదుగా మళ్ళిస్తున్నారు. నెల్లూరు వైపు నుంచి హైదరాబాద్ వెళ్ళే సాధారణ వాహనాలను అద్దంకి మీదుగా నామ్ రోడ్డులో అనుమతిస్తారు.

ఒంగోలు వైపు నుంచి విశాఖపట్నం వైపు ఎన్‌హెచ్ 16పై వెళ్ళే వాహనాలను త్రోవగుంట, చీరాల, బాపట్ల మీదుగా మళ్ళిస్తారు. ఒంగోలు వైపు నుంచి చిలకలూరిపేట వైపు, చిలకలూరిపేట వైపు నుంచి ఒంగోలు వైపు వెళ్ళే సాధారణ వాహనాలను త్రోవగుంట, చీరాల, పర్చూరు మీదుగా మళ్ళిస్తారు. ఆదివారం ఉదయం 10 గంటల నుంచి 16వ నెంబరు జాతీయ రహదారిపై గ్రోత్‌సెంటర్ నుంచి బొల్లాపల్లి టోల్‌ప్లాజా వరకు సిద్ధం సభకు వచ్చే వాహనాలను మాత్రమే అనుమతి ఇస్తామని, మిగిలిన వాహనాలను అనుమతించేది లేదని పోలీస్ అధికారులు ప్రకటన విడుదల చేశారు. దీంతో ఆదివారం వాహన చోదకులు, ప్రయాణికులు కష్టాలు, చుట్టూ తిరుగుడు ప్రయాణం చేయాల్సిన పరిస్థితి.

పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే రవికుమార్



రామాయపాలెంలో పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

అద్దంకి, మార్చి 8: పలు కుటుంబాలను ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ శుక్రవారం పరామర్శించారు. మండలంలోని రామాయపాలెంలో గొట్టం రాంబాబు వెన్నుపూస ఆపరేషన్ చేయించుకొని విశ్రాంతి తీసుకుంటుండగా పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న నాగబాము చినలింగయ్య, గుంటుపల్లి తిరుపతిస్వామిలను పరామర్శించారు.

అద్దంకి పట్టణంలోని కాకానిపాలెంలో కోటయ్యను పరామర్శించారు. ఇటీవల మృతి చెందిన మలాది స్వాములు కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట టీడీపీ నేతలు నాగినేని రామకృష్ణ, కరి పరమేష్, సందిరెడ్డి శ్రీనివాసరావు, కాకాని అశోక్, బొడ్డపాటి రవిబాబు తదితరులు ఉన్నారు.

దేవాలయం అభివృద్ధికి విరాళం

చీరాల, మార్చి 8: టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎంఎం కొండయ్య చీరాల మండలం బోయినవారిపాలెం దేవాలయం అభివృద్ధికి రూ.లక్షా 16వేల నగదును అందజేశారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బోయినవారిపాలెం ఆలయాన్ని ఆయన సందర్శించారు. ఈసందర్భంగా ఆలయ అభివృద్ధికి భూరి విరాళం అందజేసి మాట్లాడారు. దైవకృప కోసం ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మిక చింతన అవసరమన్నారు. ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనసేన సమన్వయకర్త పదవికి స్వాములు రాజీనామా

చీరాల, మార్చి 8: జనసేన పార్టీ చీరాల నియోజకవర్గ సమన్వయకర్తగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆమంచి స్వాములు(శ్రీనివాసరావు) ఆ బాధ్యతల నుంచి తప్పుకుంటు న్నట్లు శుక్రవారం ప్రకటించారు. ఆమేరకు జనసేన పార్టీ కార్యాలయానికి తన రాజీనామా లేఖను పంపారు. కొన్ని వ్యక్తిగత కారణాల వల్ల సమన్వయకర్త బాధ్యతల నుంచి తప్పుకుంటున్నట్టు రాజీనామా లేఖలో పేర్కొన్నారు. అయితే, పార్టీలో కొనసాగనున్నారు. దీనిపై పార్టీశ్రేణులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

మాజీ జవాన్‌కు ఎమ్మెల్యే ఏలూరి నివాళి



జవాన్‌కు నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

పర్చూరు, మార్చి 8: పర్చూరు అంబేడ్కర్ కాలనీకి చెందిన మాజీ జవాన్ గేరా రాజేంద్రప్రసాద్‌కు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నివాళులర్పించారు. జవాన్ మృతి చెందిన వార్త అందుకున్న ఏలూరి శుక్రవారం పర్చూరులోని రాజేంద్రప్రసాద్ నివాశానికి చేరుకొని మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతుని కుమారుడు గేరా స్వరాజ్‌ను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. జవాన్ సేవలను కొనియాడారు. నివాళులర్పించిన వారిలో టీడీపీ నాయకులు షేక్ షంషుద్దీన్, అగ్నిగుండాల వెంకటకృష్ణారావు, కొండ్రగుంటి శివనాగేశ్వరరావు, పఠాన్ సమీర్, మల్లాది నరేంద్ర, చెరుకూరి చింపయ్య, కొల్లా శివరాంప్రసాద్, తంగెళ్ళ మల్లికార్జునరావు, లక్కిపోగు సుమన్, నందు ప్రసాద్ తదితరులు ఉన్నారు.

'ఉపాధి కల్పనే లక్ష్యం'

సంతమాగులూరు, మార్చి 8: మండలంలోని పుట్టావారిపాలెం గ్రామంలో తెలుగు మహిళ నియోజకవర్గ విభాగం ఆధ్వర్యంలో "కలలకు రెక్కలు" కరపత్రం, గోడపత్రికలను శుక్రవారం ఆవిష్కరించారు. మహిళలకు వృత్తిపరమైన విద్యకు మార్గాలను అందించడంతో పాటు వారికి మరింత ఉపాధి అవకాశాలు కల్పించడం ఈ పథకం ప్రధాన లక్ష్యమని చెప్పారు. ఇంటర్మీడియట్ విజయవంతంగా పూర్తి చేసిన మహిళలు ఈ పథకం కింద దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని అన్నారు.

కార్యక్రమంలో బాపట్ల పార్లమెంటు తెలుగు మహిళా విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి నాగబోతు సుజాత, సంతమాగులూరు మండలం తెలుగు మహిళ అధ్యక్షురాలు కొనికి గోవిందమ్మ, కామేపల్లి సర్పంచ్ గుండపునేని విజయలక్ష్మి, సయ్యద్ గౌసియా తదితరులు పాల్గొన్నారు.

రేపు గంగవరంలో మెడికల్ క్యాంపు

గంగవరం(ఇంకొల్లు), మార్చి 8: మండలంలోని గంగవరంలో ఆరోగ్య సంక్షేమ వేదిక ఆధ్వర్యంలో ఈనెల 10న మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ బాచంద్రం తెలిపారు. స్థానిక మంచాల వెంకటరామయ్య, రంగమ్మ కల్యాణ మండపంలో ఆదివారం ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని పరిసరగ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలి

మేదరమెట్ల, మార్చి 8: సిద్ధం సభకు భారీ సంఖ్యలో ప్రజలు వస్తున్నందున వారి ఆరోగ్యానికి సంబంధించిన విషయంలో జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి ఎస్.విజయమ్మ తెలిపారు. శుక్రవారం మేదరమెట్ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి వచ్చిన ఆమె వైద్యాధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రజల ఆరోగ్యంపై సమీక్షించారు. ఎండ వేడిమికి సొమ్మసిల్లి పడిపోవడం, ప్రమాదాలు, ఇతరత్రా అనారోగ్య కారణాల వల్ల మెడికల్ క్యాంపు వద్దకు వచ్చే వారిపట్ల జాగ్రత్తలు తీసుకొని చికిత్స చేయాలన్నారు.

అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా వైద్యులు ఆమెను సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్ చిట్టిబాబు, డాక్టర్ అనిష్, నవ్య, జైసింహా, హరి, మనోజ్, అక్షిత, తదితరులు పాల్గొన్నారు.



సీతారామపురం : ఘటిక సిద్దేశ్వరంలో పూజలు చేస్తున్న భక్తులు





నెల్లూరు : మూలస్థానేశ్వరాలయంలో భక్తుల రద్దీ

శివోహం

శివనామస్మరణతో మారుమోగిన జిల్లా

భక్తులతో కిక్కిరిసిన శైవక్షేత్రాలు

చర్మాంభరాయ శివభస్మ విలేపనాయ
ఫాలేక్షణాయ మణికుండల మండితాయ
మంజీరపాదయుగళాయ జటాధరాయ
దారిద్ర్య దుఃఖ దహనాయ నమశ్శివాయ

నెల్లూరు (సాంస్కృతికం) : శివనామస్మరణతో శైవక్షేత్రాలు పోటెత్తాయి. శుక్రవారం మహాశివరాత్రి సందర్భంగా జిల్లావ్యాప్తంగా శివాలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. శివలింగానికి పాలభిషేకం చేసేందుకు ఉదయం నుంచే భక్తులు బారులు తీరారు. మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, గిన్నెభిక్ష వేడుకలు, రుద్రహోమాలు జరిగాయి. సాయంత్రం పూలంగిసేవ, లింగోద్భవ అభిషేకాలు కన్నుల పండువగా జరిగాయి. శనివారం తెల్లవారుజామున నందిసేవలో శివపార్వతులకు నగరోత్సవాలు జరిగాయి. తరలివస్తున్న భక్తులు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ పాలకవర్గం సకల ఏర్పాట్లు చేసింది. నెల్లూరులోని మూలస్థానేశ్వరుడు, కావలిలోని శివాలయం, జొన్నవాడ, గండవరం ఉదయకాశేశ్వరస్వామి ఆలయాలతో పాటు అన్ని మండలాల్లోని శివాలయాల్లో భక్తులు పూజలు చేశారు. కాటేపల్లి, కోడూరు, మైపాడు, రామతీర్థం, తదితర సముద్ర తీర ప్రాంతాల్లో వేలాది మంది సముద్ర స్నానాలు చేసి, సైకత శివలింగాలకు పూజలు చేశారు. శివరాత్రి సందర్భంగా భక్తులకు అన్నప్రసాదాలు వితరణలు చేశారు. ఇక 'వెలుగొండ'ల్లోని దొరువుల్లో వెలసిన ఆలయాలకు భక్తులు చేరుకుని పూజలు చేశారు. జిల్లా సరిహద్దులోని భైరవకోన, ఘటిక సిద్దేశ్వరానికీ భక్తులు పోటెత్తారు.

● నెల్లూరులోని మూలస్థానేశ్వరాలయంలో తెల్లవారుజాము నుంచే భక్తులు పాలభిషేకాల కోసం బారులుతీరారు. మహాన్యాసపూర్వక రుద్రాభిషేకాల్లో శివనామస్మరణలు మారుమోగాయి. గిన్నెభిక్ష ఉత్సవం వైభవంగా జరిగింది. భువనేశ్వరి అమ్మవారికి నిత్యపూజలు, విశేష అలంకారం జరిగింది. జిల్లా న్యాయాధికారి యామిని, కార్పొరేషన్ కమిషనర్ వికాస్‌మర్మత్, ఎస్పీ తిరు మలేశ్వరరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఆదిదంపతులను దర్శనం చేసుకున్నారు. రాత్రి భక్తిశ్రద్ధలతో లింగోద్భవ అభిషేకాలు జరిగాయి. తెల్లవారు జామున శివపార్వతులు వెండినందిపై విహరించారు. ఆలయ చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి, ఈవో వేణుగోపాల్, ధర్మకర్తలు, ఉభయకర్తలు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



ఆత్మకూరు : శివాలయంలో అన్నపూర్ణ సమేత విశ్వేశ్వరుడి కల్యాణం



సంగం : భీమేశ్వరాలయంలో శివలింగానికి అభిషేకాలు చేస్తున్న దృశ్యం



కావలిలో రావణాసురుడిపై మల్లన్న



నెల్లూరులో శివలింగాన్ని అభిషేకిస్తున్న భక్తులు



తోటపల్లిగూడూరు : మైపాడులో సముద్ర స్నానం చేస్తున్న ప్రజలు



బుచ్చిరెడ్డిపాళెం : ఆదిదంపతుల దర్శనం కోసం క్యూలైన్‌లో ఉన్న భక్తులు

అవస్థలకు 'సిద్ధం' కండి!

భద్రత ఉండదు.. బస్సులూ ఉండవు!

నేటినుంచి మూడు రోజులు తిప్పలే!

మేదరమిట్లలో రేపు సీఎం సభ

జిల్లా పోలీసులంతా అక్కడకు పయనం

బాపట్లకు పరుగులు తీసిన ప్రగతి చక్రాలు

జిల్లావాసులకు ముఖ్య గమనిక. మూడు రోజులపాటు జిల్లాలో భద్రత, బస్సులు రెండవు ఉండవు. ఏదైనా నేరం జరిగితే పోలీసు స్టేషన్‌కు చేరుకోవడానికి బస్సులుండవు. ఏదో ఒక బాధపడి స్టేషన్‌కు చేరుకున్నా భద్రత కల్పించడానికి పోలీసులు ఉండరు. ఈ మూడు రోజులపాటు ఈ రెండు దొరకాలంటే బాపట్ల జిల్లా మేదరమిట్లలో జరిగే సిద్ధం సభ వద్దకు వెళ్లాల్సిందే. ఎందుకంటే జిల్లాలోని 90 శాతం మంది పోలీసులను ఈ సభకు హాజరయ్యే సీఎం బందోబస్తుకు తరలించారు. అలాగే జనసమీకరణ కోసం జిల్లాలోని 90 శాతం ఆర్టీసీ బస్సులనూ దారి మళ్లించారు. జిల్లాలో ఈ రెండు శాఖలు సంపూర్ణంగా అందుబాటులోకి రావాలంటే మంగళవారం వరకు ఆగాల్సిందే!

నెల్లూరు (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఐదు పోలీస్ సబ్ డివిజన్లు ఉండగా, 53 పోలీస్‌స్టేషన్లు ఉన్నాయి. ఏఆర్, సివిల్, స్పెషల్ పార్టీలు అన్నీ కలిపి సుమారు 3వేల మంది వరకు పోలీసులు ఉన్నారు. వీరిలో 80 శాతం మందిని ఆదివారం మేదరమిట్లలో జరిగే 'సిద్ధం' సభ బందోబస్తుకు వేశారు. ఒక్కో స్టేషన్‌లో 1ప్లస్2 అంటే ఒక రైటర్, ఇద్దరు కానిస్టేబుళ్లను మాత్రమే ఉంచి మిగిలిన వారందరికి బందోబస్తు డ్యూటీ వేశారు. వీరంతా శనివారం ఉదయానికల్లా మేదరమిట్లలో రిపోర్టు చేసుకోవాల్సి ఉంటుంది. అంటే శుక్రవారం రాత్రి నుంచే స్టేషన్లు ఖాళీ. తిరిగి వీరంతా విధుల్లో చేరేది 12వ తేది. అంటే ఈ మూడు రోజులు జిల్లాలో పోలీసు సేవలు నామమాత్రంగానే అందనున్నాయి.

● **500లకుపైగా బస్సులు**

జిల్లాలో 628 ఆర్టీసీ బస్సులు ఉన్నాయి. వీటిలో 332 బస్సులను సిద్ధం సభకు జనాన్ని తరలించడానికి కేటాయించినట్లు ఆర్టీసీ యాజమాన్యం తెలిపింది. అయితే, అనధికారికంగా 500 బస్సులకు పైగా కేటాయించనున్నట్లు ఆర్టీసీ యూనియన్ నాయకుల సమాచారం. అంటే సుమారు 80శాతం బస్సులు సీఎం సభకు కేటాయించారు. శనివారం ఉదయం నుంచే వీటిని రూట్ల వారీగా విభజించారు. మధ్యాహ్నానికే ఈ బస్సులన్నీ డిపోలకు చేరుకుంటాయి. రాత్రికి వాటికి కేటాయించిన ప్రాంతాలకు బయలుదేరి వెళతాయి. ఆదివారం వేకువజాము నుంచి జనాన్ని మేదరమిట్లకు తరలిస్తాయి. ఈ బస్సులు తిరిగి జిల్లావాసులకు పూర్తి స్థాయిలో అందుబాటులోకి రావాలంటే సోమవారం మధ్యాహ్నం దాటుతుంది. అంటే శనివారం మధ్యాహ్నం నుంచి సోమవారం మధ్యాహ్నం వరకు రెండు రోజుల పాటు ప్రజలకు ఆర్టీసీ బస్సులు ఉండవు. దూర ప్రాంతాలకు వెళ్లే బస్సులు తప్ప అంతర్‌జిల్లా రూట్లలో తిరిగే బస్సులు, ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాలకు తిరిగే సర్వీసులు ఉండవు. శనివారం నుంచి సోమవారం మధ్యాహ్నం వరకు జిల్లా ప్రజలు ప్రయాణాలను వాయిదా వేసుకోక తప్పనిపరిస్థితి. కాగా, సోమవారం ఉదయం ఇంటర్ పరీక్షలు రాసే విద్యార్థులకూ రవాణా కష్టాలు తప్పేలా లేవు.

బస్సులు ఇవ్వాల్సిందే!

ప్రైవేటు విద్యాసంస్థల నిర్వాహకులకు రవాణా శాఖ అధికారుల హుకుం

కందుకూరు, మార్చి 8 : వైసీపీ ఎన్నికల సన్నాహంలో భాగంగా మేదరమిట్ల వద్ద సిద్ధం పేరుతో ఆదివారం నిర్వహిస్తున్న సీఎం జగన్మోహనరెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయడం కోసం రవాణాశాఖ అధికారులు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. శనివారం సాయంత్రానికల్లా ప్రైవేటు విద్యాసంస్థల బస్సులన్నీ తమకు స్వాధీనం చేయాలని ఆ శాఖ అధికారులు హుకుం జారీచేశారు. ప్రస్తుతం ఇంటర్ పరీక్షలు జరుగుతున్నాయి. 18 నుంచి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కాబోతున్నాయి. ఈ దశలో రేయింబవళ్లు స్టడీ అవర్స్ పెట్టుకుని పరీక్షలకు సిద్ధమవుతున్న వేళ విద్యార్థులను తీసుకురావడం, మరలా వారిని ఇళ్లకు పంపించడం బస్సులు లేకుండా కష్టమని.. ఈ విడతకు తమను వదిలేయమని విద్యాసంస్థల నిర్వాహకులు ప్రాధేయపడినా ససేమీరా అంటున్నారు. ఉన్నతాధికారుల నుంచి తమపై వత్తిడి అధికంగా ఉందనీ, బస్సులు ఇవ్వాల్సిందేనంటూ బెదిరింపు ధోరణితో మాట్లాడటంతో చేసేది లేక శని, ఆదివారాలు సెలవులు ప్రకటించేసి బస్సులను అప్పగిస్తున్నారు.

సాధారణంగా ఎన్నికల కోడ్ వస్తోందంటే అధికారులు, ఉద్యోగుల్లో భయం పెరుగుతుంటుంది. ఎన్నికల విధుల నిర్వహణ కత్తిమీద సాము లాంటిది కావడంతో తీవ్ర ఒత్తిడిని ఎదుర్కోవాల్సి ఉంటుందని మథనపడుతుంటారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో ఎన్నికల కోడ్ ఎప్పుడు వస్తుందా!? అని వారంతా ఎదురుచూస్తున్నారు. అందుకు కారణం అధికార పార్టీ నేతల నుంచి ఒత్తిళ్లు ఎక్కువ కావడమే. ఆ పని చేయండి.. ఈ పని చేయండి.. ఆ ఆర్డర్ ఇవ్వడం.. ఈ ఆర్డర్ ఇవ్వండి.. అంటూ నిబంధనలకు విరుద్ధంగా వైసీపీ నేతలు ఆదేశాలు ఇస్తుండటంతో అధికారులు, ఉద్యోగులు తట్టుకోలేకపోతున్నారు. ఈ ఒత్తిడి కన్నా ఎన్నికల ఒత్తిడే మేలంటూ వ్యాఖ్యానిస్తున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.

కోడ్ ఎప్పుడొస్తుంది!?

ఆత్రుతగా ఎదురుచూస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు

పెరుగుతున్న అధికార పార్టీ నేతల ఒత్తిళ్లు

● నిబంధనలకు విరుద్ధంగా పనులు చేయాలంటూ ఆదేశాలు ● ఒత్తిడి తట్టుకోలేక సతమతం

నెల్లూరు, మార్చి 8 (ఆంధ్రజ్యోతి) : ప్రధానంగా రెవెన్యూ, ఇంజనీరింగ్, మున్సిపల్ శాఖల్లోని అధికారులు, ఉద్యోగులపై ఒత్తిళ్లు పెరుగుతున్నాయి. దీపం ఉండగానే ఇళ్లు చక్కబెట్టుకోవాలన్న ధోరణి వైసీపీ నాయకుల్లో కనిపిస్తోంది. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఓటమి ఖాయమని సర్వేలు చెబుతున్న నేపథ్యంలో ఇప్పుడే తమ పనులు పూర్తి చేసుకోవాలని అధికారులు, ఉద్యోగులపై తీవ్ర ఒత్తిడి తెస్తున్నారు. అదే సమయంలో వీటన్నిటినీ గమనిస్తున్న ప్రతిపక్ష నేతలు.. వైసీపీ నేతలు చెప్పినట్లు చేస్తే రేపు తాము అధికారంలోకి వచ్చాక విచారణలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నారు. దీంతో ముందు నుయ్యి.. వెనుక గొయ్యి అన్నట్లుగా తయారైంది వారి పరిస్థితి.

● **నలిగిపోతున్న అధికారులు, ఉద్యోగులు**

అసైన్‌మెంట్ పట్టాల పంపిణీ, ఇరవై ఏళ్లు దాటిన అసైన్‌మెంట్ పట్టాలకు హక్కులు కల్పించడం వంటి ప్రక్రియల్లో భారీగా అక్రమాలు జరిగినట్లు మొదటి నుంచీ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అర్హులు కాని వారిని కూడా అసైన్‌మెంట్ జాబితాలో చేర్చినట్లు ప్రచారం జరిగింది. ఇప్పటికే పలు విడతల జాబితాను ఆమోదించారు. ఈ క్రమంలో మరికొన్ని భూములకు సంబంధించిన వ్యవహారాలను కూడా పూర్తి చేసేలా తెరవెనుక ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే రెవెన్యూ అధికారులపై తీవ్ర ఒత్తిళ్లు కొనసాగుతున్నాయి. ఇరిగేషన్ శాఖలో పనులు చేయకుండానే బిల్లులు పెడుతున్న వ్యవహారాలు ఇటీవల వెలుగులోకి వచ్చాయి. తూతూమంత్రంగా పనులు చేయడం, ఇష్టారీతిన ఎస్టిమేషన్లు రివైజ్ చేయడం వంటివి జరిగిపోతున్నాయి. అధికార పార్టీ నేతల ఒత్తిళ్లకు ఇన్నాళ్లూ తలొగ్గి వ్యవహరించిన అధికారులు, ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తప్పులు చేసేందుకు వెనకాడుతున్నారు. ఆర్అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖల్లో అనేక మార్లు టెండర్లు పిలిచినా రోడ్లు బాగు చేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు. కొన్ని వర్కులకు టెండర్లు వేసిన తర్వాత కూడా ప్రభుత్వం బిల్లులు చెల్లించని తీరుతో కాంట్రాక్టర్లు పనులు చేయడం లేదు. ఇది వైసీపీకి తీవ్ర నష్టం చేస్తుండడంతో ఎలాగైనా రోడ్డు పనులు మొదలుపెట్టించాలని ఆయా శాఖల అధికారులపై ప్రజా ప్రతినిధుల ఒత్తిళ్లు ఎక్కువయ్యాయి. బ్లాక్ లిస్టులో పెడతామంటూ కాంట్రాక్టర్లను బెదిరించాలని సూచిస్తుండడం, ప్రస్తుతం ఎవ రెన్ని చెప్పినా పనులు చేసే స్థితిలో కాంట్రాక్టర్లు లేకపోవడంతో మధ్యలో ఇంజనీర్లు నలిగిపోతున్నారు. ఉపాధి హామీ పథకం కింద కూడా పలు చోట్ల పనులు చేయకుండానే చేసినట్లుగా బిల్లులు రికార్డు చేయాలంటూ క్షేత్రస్థాయి సిబ్బంది పై తీవ్ర ఒత్తిళ్లు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటువంటి పరిస్థితులు అధికార, ఉద్యోగ వర్గాలు ఎదుర్కొంటుండడంతో త్వరగా ఎన్నికల కోడ్ వస్తే తాము ఈ ఒత్తిళ్ల నుంచి తప్పించుకుంటామని భావిస్తున్నారు.





మహిళా దినోత్సవం సందర్భంగా నెల్లూరులోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి బీద జ్యోతికి తినిపిస్తున్న మాజీ మంత్రి నారాయణ

ఆత్మకూరు నుంచే పోటీ చేస్తా

● మాజీ మంత్రి ఆనం

చేజర్ల, మార్చి 8 : తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఆత్మకూరు నుంచే తాను పోటీ చేయనున్నట్లు మాజీ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం కోటితీర్థం శివాలయానికి వెళుతూ చేజర్ల మండలంలోని పెరుమాళ్ల పాడు సమీపంలోని ఆనం ఫాం హౌస్‌లో టీడీపీ నాయకులతో ఆయన మాట్లాడారు. అనంతరం స్థానిక విలేకరులతో ఆనం మాట్లాడుతూ పదేళ్లుగా ఆత్మకూరు వాసులు అభివృద్ధికి దూరంగా ఉన్నారని, ఏ కుటుంబం సంతోషంగా లేదని అన్నారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం, ప్రజాప్రతినిధుల వైఫల్యమేమని అన్నారు. రాబోయే రోజుల్లో తిరిగి అభివృద్ధి చెందుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. కాగా ఆనం ప్రకటనతో కొంత కాలంగా ఆత్మకూరు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థిపై నెలకొన్న ఉత్కంఠ వీడినట్టు అయ్యింది.

నేడు బీజేపీ క్లస్టర్ సమావేశం

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట) : నెల్లూరులోని కస్తూరిదేవి గార్డెన్స్‌లో బీజేపీ క్లస్టర్ సమావేశం శనివారం జరగనుంది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి తదితరులు పాల్గొంటున్నారు.

సోమశిలలో 14.393 టీఎంసీల నిల్వ

అనంతసాగరం, మార్చి 8 : సోమశిల పూర్తిసామర్థ్యం 77.988 టీఎంసీలు కాగా, శుక్రవారం జలాశయంలో 14.393 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు. దిగువ డెల్టాకు 1950, ఉత్తరకాలువకు 600, దక్షిణ కాలువకు 450 క్యూసెక్కుల నీటిని సరఫరా చేస్తున్నారు.

హరహర మహాదేవ్

● శివాలయాల్లో పోటెత్తిన భక్తులు ● ఘనంగా మహాశివరాత్రి

నియోజకవర్గంలోని అన్ని ఆలయాల్లో శుక్రవారం మహాశివరాత్రి వేడుకలను భక్తులు, నిర్వాహకులు, ఆలయపూజారులు వైభవంగా నిర్వహించారు. ముందుగా నదీ జలాల తో అభిషే కం చేసి ప్రత్యేక పూజలు.. శివపా ర్వతులకు కల్యాణం చేశా రు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకుని రాత్రంతా జాగరణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహ కులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

ఆత్మకూరు, మార్చి 8: అన్నపూర్ణ సమేత విశ్వేశ్వరస్వామి కల్యాణంలో జెడ్పీ మాజీ ఛైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, కవిత దంపతులు, ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పాల్గొన్నారు. తిరునాళ్ళతిప్ప కాశీనాయన ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని చేశారు. కాలభైరవుని విగ్రహం ఆకట్టుకుంది. భూదేవి శ్రీదేవి సమేత అలఘునా థస్వామి, వెంకటేశ్వరస్వామి, కన్య కాపరమేశ్వరి, అభయాంజనేయస్వామి, శ్రీనివా సేశ్వరస్వామి, శ్రీషిర్డిసాయిబాబా ఆలయాలను విద్యుత్ దీపాలంకరణతో అలంకరించారు.



కందుకూరులో..

సంగం: సంగమేశ్వరాలయంలో తెల్లవారుజామున పినాకినీ నది నుంచి మేళతాళాలతో జలాలు తీసుకొచ్చి క్షీర, పంచామృత అభిషేకాలు నిర్వహించారు. మాతృ శ్రీశారదమ్మతో శ్రీ మద్భగవద్గీతా పారాయణం చేశారు. ఆల యంలోని పాతాళగంగ శివలింగానికి, వంగల్లు భీమేశ్వరుడు అర్ధరాత్రి నం దివాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చారు. సాయంత్రం స్వామి కల్యాణం జరిగింది. తిరుమనకొండపై వెలసి ఉన్న రాజరాజేశ్వరీదేవి సమేత కాశీ విశ్వేశ్వరస్వామి జ్ఞానపీఠంలో అభిషేకాలు, హోమంతో చేపట్టారు. సంగం మెయి న్ బజార్‌లోని ఆంజనేయస్వామి ఆలయంలో, గాంధీ జనసంఘంలోని చం ద్రమౌళేశ్వరాలయాలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కామాక్షిదేవి భీమేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాలకు గజ పూలమాలలతో అలంకరించారు.

అనంతసాగరం: చిలకమర్రి మల్లెంకొండేశ్వరాలయం, సోమశిలలోని శివాలయాన్ని వెంకటగిరి ఎమ్మెల్యే, టీడీపీ నాయకుడు ఆనం రామనారాయణ రెడ్డి దర్శించారు. కామిరెడ్డిపాడు దుర్గమ్మ ఆలయం, చికలమర్రి లోని మల్లెంకొండేశ్వరుని ఆలయం, సోమశిలలోని వేడుకలు ఘనంగా జరిగాయి. మల్లెంకొండేశ్వరస్వామి గ్రామోత్సవం నిర్వహించారు.

దుత్తలూరు (ఉదయగిరి రూరల్): కొండపై వెలసిన శ్రీరామలింగేశ్వర స్వామికి మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, మేకపాటి చంద్రశేఖర రెడ్డి, నియోజకవర్గ టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్‌లు, టీడీపీ ఆర్గనైజింగ్ కార్యదర్శి శాంతికు మారిలత పూజలు చేశారు. నందిపాడు, కొత్తపేట, బ్రహ్మేశ్వరం, నర్రవాడ, ఏరుకొల్లు, రాచవారిపల్లి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

ఏఎస్ పేట: చిరమన కామాక్షిదేవి చంద్రమౌళీశ్వర స్వామికి నిర్వాహకులు కాటంరెడ్డి రవీంద్రరెడ్డి, నరసింహరెడ్డి దంపతులు పూజలు చేశారు. .

కలువాయి: రాజరాజేశ్వరి సమేత నీలకంఠేశ్వర స్వామికి వెంకటగిరి మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, కలువాయి మాజీ సర్పంచు చల్లా ఇందిర, రఘురామిరెడ్డి దంపతులు పాల్గొన్నారు.

సీతారామపురం: తెలుగుదేశం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నెబోయిన చెంచల బాబుయాదవ్ ఘటిక సిద్దేశ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. భైరవకోన శివాలయంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, మాజీ శాసన సభ్యులు ఉగ్ర నరసింహా రెడ్డి పాల్గొన్నారు.

ఉదయగిరి: లింగాలదొన, కాశినాయన, గండిపాళెం, ఉదయగిరి ప్రాంతాల్లోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆర్టీసీ డిపో అధికారులు నారాయణస్వామి, సిద్దేశ్వరం, భైరవకోన ప్రాంతాలకు బస్సులను నడిపారు.

వరికుంటపాడు: మండలకేంద్రంతో పాటు పెద్దిరెడ్డిపల్లి, కాంచెరువు, నారసింహాపురంల్లో భక్తులు గోత్రనామాల తో పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ వరికుంటపాడు ఆలయంలో స్వామిని దర్శించుకొని పూజలు నిర్వహించారు.

చేజర్ల: కాకివాయి హంసరామ స్వామి ఆశ్రమం, చిత్తలూరు వీరభద్రస్వామి ఆలయం, చేజర్లలోని శివాలయాలలో వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణ రెడ్డి స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కావలిటౌన్: వెంగళరావునగర్‌లోని శివాలయం, ముసునూరు హను మత్ క్షేత్రం, పాతూరు ఆలయాలకు భక్తులు తరలివచ్చారు. కావలి నటరాజ , నెల్లూరు చెన్నకేశవ నాట్యమండలి సభ్యులు నాటకాలు ప్రదర్శించారు.



లింగసముద్రం కోటయ్యస్వామి మందిరం వద్ద భక్తులు



ఉదయగిరి రూరల్ : రామలింగేశ్వరస్వామి సన్నిధిలో కాకర్ల సురేష్



చిత్రగుంట : శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



కలువాయి: స్వామివారి కల్యాణం జరిపిస్తున్న వేదపండితులు



ఆత్మకూరు: కల్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు



అనంతసాగరం: మల్లెంకొండేశ్వర స్వామి పూజలో పాల్గొన్న ఆనం

కందుకూరు: స్కంధపురి సోమేశ్వరాలయంతో పాటు జనార్దనస్వామి ఆలయం, కనిగిరి రోడ్డులోని అయ్యప్పస్వామి, కందుకూరు అంకమ్మ ఆలయాలలో మహిళలు ఉపవాస దీక్షలు చేశారు. కందుకూరు సమీపంలోని మన్నేటికోట, లింగసముద్రం, మొగిలిచర్ల, సంగమేశ్వరం, జమ్ములపాలెం క్షేత్రాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడిపింది.

అల్లూరు: నార్తుమోపూరు, ఇస్కపల్లిల్లోని, అల్లూరు శివాలయాల్లో పూజలు నిర్వహించారు. ఇస్కపల్లిలోని అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామికి రుద్రాభిషేకం, క్షీరాభిషేకాలు చేపట్టారు. పూజల్లో టీడీపీ నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షుడు బీద గిరిధర్, సుజన దంపతులు పాల్గొన్నారు.

లింగసముద్రం: మండలకేంద్రంతో పాటు మొగలిచెర్లలోని తిరుమణిశెట్టి కోటయ్యస్వామి మందిరం, మొగిలిచెర్లలోని దత్తాత్రేయస్వామి ఆలయాలకు భక్తులు భారీగా తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. కనిగిరి ఎమ్మెల్యే, కందుకూరు వైసీపీ సమయ్వకర్త బుర్రా మధుసూదనయాదవ్ ప్రత్యేక పూజలు చేశారు. శ్రీకృష్ణ అన్నసంతర్పణ కమిటీ, అయ్యప్పస్వామి, దత్తాత్రేయస్వామి ఆలయ నిర్వాహకులు అన్నదానం ఏర్పాటు చేశారు. కందుకూరు టీడీపీ ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మజ్జిగ, మంచినీరు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లింగసముద్రం టీడీపీ అధ్యక్షుడు గాలంకి ప్రసాద్ పాల్గొన్నా రు. శ్రీ సత్యానంద కొట్టి వెంకయ్య శిష్య బృందం, నల్గొండ వారి వీఎంఆర్ వారు భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు.

వలేటివారిపాలెం: అయ్యవారిపల్లెలో పాలేటి కొండయ్య తాత ఆలయంలో ఇంటూరి నాగేశ్వరరావు పూజలు చేసి అన్నదానంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం, వలేటి నరసింహం, ఎం. కొండలరావు పాల్గొన్నారు.

కలిగిరి: పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వరస్వామి ఆలయం, సిద్దనకొండూరు సిద్దేశ్వరస్వామి ఆలయాలు ప్రభలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

చిత్రగుంట: రైల్వే ఎల్సీగేట్ 143 సమీపంలోని శివాలయంలో శివపార్వతుల కల్యాణం, విశ్వనాథరావుపేట పంచాయతీ రామస్వామిపాలెంలోని విఘ్నేశ్వర రామలింగేశ్వరస్వామికి, నాగులవరం గంగాపార్వతి నాగలింగేశ్వరునికి అభిషేకాలు చేశారు.

వింజమూరు : పట్టణంలోని శివాలయంలో అయ్యప్పస్వామి, వీరబ్రహ్మేంద్ర పోతులూరి స్వామి గుడిలో ఉత్సవాలు నిర్వహించారు. అయ్యప్పస్వామి గుడిలో శివపార్వతులకు కళ్యాణం నిర్వహించారు. అలాగే పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో భక్తులకు అన్నదానం నిర్వహిం చారు. కార్యక్రమానికి ఉభయకర్తలుగా సంక్రాంతి రమణయ్య, వెంకటరమణ దంపతులు, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

మహనీయుల విగ్రహాల నిర్మాణాలకు విరాళం

సీతారామపురం: ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రి బాయిపూలే, బాబు జగ్జీవన్‌రాం, గుర్రం జాషువా, మదర్ థెరిసా, అబ్దుల్‌కలాంల విగ్రహాల నిర్మాణ సముదా యానికి నియోజకవర్గ సమన్వయ కర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి తనయుడు మేకపాటి అభినవ్ రెడ్డి రూ.2.5లక్షల విరాళం ప్రకటించారు. శుక్రవారం దుత్తలూరులోని పార్టీ కార్యాలయంలో విగ్రహ కమిటీ అధ్యక్షుడు కలివెల ఎలీషా కుమార్‌కు ఈ నగదు చెక్కును అందజేశారు.

బీసీ డిక్లరేషన్‌పై హర్షం

దుత్తలూరు(ఉదయగిరి రూరల్): టీడీపీ, జనసేన బీసీ డిక్లరేషన్‌పై నియోజకవర్గ టీడీపీ అధికార ప్రతినిధి, వాల్మీకి సాధికార కన్వీనర్ చల్లా ప్రసాద్ శుక్రవారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో ఉండే వాల్మీకులను మాత్రమే ఎస్టీలుగా గుర్తించాలని కేంద్రానికి నివేదిక పంపడం దారుణమన్నారు. టీడీపీ, జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒకే రాష్ట్రం ఒకే రిజర్వేషన్లలో భాగంగా వాల్మీకులను ఉత్తరాంధ్ర మాదిరిగా ఎస్టీలుగా గుర్తిస్తామని బీసీ జయహో సభలో చంద్రబాబు, పవన్‌లు ప్రకటించడం అభినందనీయమని పేర్కొన్నారు.

మదారాబాదు పోస్టాఫీస్‌ను మార్చొద్దు

● గ్రామస్థుల నిరసన

ఏఎస్ పేట, మార్చి 8: మదారాబాదులోని పోస్టాఫీస్‌ను ఇతర గ్రామానికి మారుస్తున్నట్లు సమాచారం అందడంతో శుక్రవారం గ్రామస్తులు నిరసన తెలిపారు. గ్రామంలో 1959లో ఏర్పాటు చేశారని అప్పటి నుండి గ్రామస్తులు సేవలను వినియోగించుకుంటున్నామని చెప్పారు. రవాణా సౌకర్యం లేని గ్రామంలో పోస్టాఫీస్ ఉండడంతో మహిళలు, వృద్ధులు ఖాతాలు తెరిచి నగదు లావాదేవిలు జరుపుతున్నట్లు ఇపుడు పోస్టాఫీస్ మారిస్తే ఇబ్బందులు పడతామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు.

శుద్ధిజల కేంద్రానికి మరమ్మతు చేయాలని వినతి

ఉదయగిరి రూరల్, మార్చి 8: మండలంలోని బిజ్జంపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో ఉన్న శుద్ధిజల కేంద్రానికి మరమ్మత్తులు చేయించి ప్రజలు, విద్యార్థుల తాగునీటి కష్టాలు తీర్చాలని శుక్రవారం కొట్టాలు గ్రామానికి వచ్చిన నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డికి సీపీఎం నాయకులు కాకు వెంకటయ్య ఆధ్వ ర్యంలో కృష్ణారెడ్డిపల్లి, బిజ్జంపల్లి, లింగంనేనిపల్లి గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఆయన శుద్ధిజల కేంద్రానికి మరమ్మతులు చేయిస్తానని హామీ ఇచ్చారు.

6వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

సీతారామపురం: స్థానిక ఏపీ మోడల్ స్కూల్‌లో 2024-2025 విద్యా సంవత్సరంలో 6వ తరగతిలో ప్రవేశానికి విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ షేక్ ముజీబుర్ రెహమాన్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 31వ తేదీలోపు విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఓసీ, బీసీ విద్యార్థులు రూ.150, ఎస్సీ ఎస్టీ విద్యార్థులు రూ.75 ఫీజు చెల్లించి పాఠశాల వద్ద దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఏప్రిల్ 21న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మోడల్ స్కూల్‌లో 5వ తరగతి సిలబస్‌తో తెలుగు, ఇంగ్లీషు మీడియంలో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రతిభ ఆధారంగా, రిజర్వేషన్ నిబంధనల ప్రకారం సీట్లు కేటాయిస్తామని తెలిపారు.

ఆత్మకూరులో రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలి

ఆత్మకూరు, మార్చి 8: పట్టణంలోని సోమశిల రోడ్డు సెంటర్ నుంచి ఆర్టీసీ డిపో వరకు ఏళ్ల తరబడి రోడ్డు విస్తరణ పనులు చేట్టాలని సీపీఎం నాయకులు శుక్రవారం పట్టణంలోని ఎల్ ఆర్‌పల్లి వద్ద సంతకాల చేపట్టిన సేకరణ చేపట్టారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి కె.డేవిడ్‌రాజు, మున్సిపల్ మాజీ వైస్‌ఛైర్మన్ షేక్ సందాని తదితరులు పాల్గొన్నారు.



సంతకాల సేకరణలో సీపీఎం నాయకులు

వైసీపీ పరిశీలకుడిగా బొమ్మిరెడ్డి

ఉదయగిరి: నియోజకవర్గ వైసీపీ పరిశీలకుడిగా బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డిని నియమించారు. గతంలో ఈయన నెల్లూరు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్‌గా పని చేశారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం శుక్రవారం నియమించినట్లు ఓ ప్రకటన విడుదల చేసింది.

నేడు నారీశక్తి ఫిట్‌నెస్ రన్

కలిగిరి : స్థానిక కస్తూర్బా విద్యాలయంలో శనివారం ప్రజాసత్తా ఆధ్వర్యంలో నెహ్రూ యువకేంద్రం నెల్లూరు వారి సహకారంతో నారీశక్తి ఫిట్‌నెస్ రన్, నారీశక్తి సదస్సు నిర్వహించనున్నట్లు ప్రజాసత్తా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు పులగర శోభన్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

వీర మాతలకు సత్కారం



కావలిటౌన్ : సత్కారమందుకుంటున్న కోవిడ్ వారియర్స్ తల్లులు



కందుకూరు : టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలలో పాల్గొన్న నాగేశ్వరరావు, మహిళలు

కావలిటౌన్, మార్చి 8: అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శుక్రవారం పట్టణంలో ఘనంగా జరిగాయి. రెడ్‌క్రాస్ భవనంలో మహిళా రెడ్‌క్రాస్ కన్వీనర్ స్వర్ణలత పర్యవేక్షణలో జరిగిన వేడుకల్లో కోవిడ్ వారియర్స్ తల్లులను సత్కరించారు. టీంసేవియర్స్ మహిళా విభాగం అధ్యక్షురాలు కీర్తిప్రియ అధ్యక్షతన వీరమాతకు వందనం పేరిట నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మాస్టర్స్ అంతర్జాతీయ అథ్లెట్ కోటేశ్వరమ్మ పాల్గొని వీరమాతలను సత్కరించారు. డాక్టర్ నళినీపద్మ, అభయం శ్రీవాణి, సక్షం నాగమణి తదితరులు పాల్గొన్నారు.

● విట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మధుకర్ పర్యవేక్షణలో జరిగిన మహిళా దినోత్సవం వేడుకల్లో ప్రిన్సిపాల్ దత్తాత్రేయ శర్మ పాల్గొని నారీశక్తి విశిష్టత గురించి వివరించారు విద్యార్థినుల ఆటపాటలు అలరించాయి.

● పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఆకుల రమణయ్య పర్యవేక్షణలో జరిగిన వేడుకల్లో విశ్రాంత మహిళా పెన్షనర్స్ పాల్గొని వేడుకలు ఘనంగా నిర్వహించారు.

● టీడీపీ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా టీడీపీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి కేక్ కట్ చేసి మహిళాదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళ రాష్ట్ర కార్యదర్శి పోతుగంటి అలేఖ్య, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుంటుపల్లి శ్రీదేవి చౌదరి, తెలుగుదేశం, అనుబంధ సంఘాల మహిళలు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో బడుగు వర్గాల మహిళల అణచివేత

చిత్రగుంట : జగనన్న పాలనలో బడుగు వర్గాల మహిళలను అణిచివేశారని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్ మల్లి శుక్రవారం అన్నారు. బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ రామస్వామిపాలెం గిరిజన కాలనీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఇళ్లలో పనులు చేస్తున్న తుపాకుల శాంతమ్మ, మాణికల రమణమ్మలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ చైర్మన్ తుపాకుల పొట్టెయ్య, చెంచయ్య, మానికల వెంకయ్య స్థానికులు పాల్గొన్నారు.

కందుకూరు : అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న టీడీపీ ప్రభుత్వంలో మహిళలకు అనేక ప్రోత్సాహకాలు లభించనున్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఇంటూరి సౌజన్య, ముచ్చు లక్ష్మీరాజ్యం, కల్లూరి శైలజ తదితరులు పాల్గొన్నారు. అలాగే టీడీపీ నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షుడు ఇంటూరి రాజేష్ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కేకు కట్‌చేసి వేడుకలు జరిపారు. సాంస్కృతిక శాఖ నుంచి జి కామేశ్వరమ్మ, కార్మిక శాఖ అధికారి ఆర్ పద్మ, డాక్టరు శర్మిష్టరెడ్డి, మాజీ ఎంపీపీ పొడపాటి సుజాత, ఆర్టీసి కండక్టర్ శ్రీదేవి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలోని మహిళా ప్రతినిధులను సత్కరించారు.

● శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక ఏరియా హాస్పటల్‌లో పనిచేస్తున్న మహిళా డాక్టర్లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధులు చక్కా వెంకటకేశవరావు, రవ్వా శ్రీనివాసులు, ఇన్నమూరి శ్రీనివాసులు, చీదెళ్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బాలికలు అన్నిరంగాలలో ముందుండాలి

బాలికలు అన్ని రంగాలలో ముందుండాలని పలువురు పేర్కొన్నారు. బహుజన టీచర్స్ అసోసియేషన్ (బీటీఏ) ఉపాధ్యాయినుల ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక సబ్ కలెక్టరు కార్యాలయం వద్దఉన్న బాలికల వసతిగృహంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వసతిగృహంలోని బాలికలకు అట్టలు, పెన్నులు, పౌచ్‌లను హిందీ ఉపాధ్యాయురాలు సమత బహూకరించారు. అనంతరం బాలికల వసతిగృహం మేట్రస్ రమాదేవి, సమతలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కట్టా సుచరిత, బండి ధనమ్మ, జ్యోతి, షర్మిల, సుభాషిణి, బీటీఏ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కె మోహనరావు, షేక్ అబ్దులా పాల్గొన్నారు.

వింజమూరు: పట్టణంలోని మాసిలామణి హాస్పిటల్‌లో డాక్టర్ తిప్పిరెడ్డి రశ్మిని డాక్టర్ మాసిలామణి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మహిళలకు అంబేద్కర్ ఓటు హక్కు కల్పించారని దాని ద్వారా మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఏ హాస్పిటల్ అధినేత రాజశేఖర్‌రెడ్డి, మాసిలామణి హాస్పిటల్ చైర్మన్, సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.



వింజమూరు: సభలో మాట్లాడుతున్న డాక్టర్ మాసిలామణి



వసతిగృహం మేట్రస్‌ను సత్కరిస్తున్న ఉపాధ్యాయినులు

డ్రైన్ నిర్మాణ పనులు ప్రారంభం



డ్రైన్ నిర్మాణ పనులు ప్రారంభిస్తున్నజడ్పీటీసీ

కలిగిరి, మార్చి 8: స్థానిక సీసీకేఆర్ నగర్‌లో సీసీ డ్రైన్ నిర్మాణ పనులను జడ్పీటీసీ సభ్యుడు పాలూరు మాల్యాద్రిరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వేసవి దృష్ట్యా పట్టణంలోని అన్ని ప్రాంతాలకు తాగునీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా చేస్తామన్నారు. కార్యక్రమంలో కలిగిరి సర్పంచ్ రాగి దివ్య, ఉప సర్పంచ్ పాలూరు కొండారెడ్డి, పుల్లా రవి, రఘురామిరెడ్డి, శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సిద్ధం సభకు తరలిన పోలీసులు

లింగసముద్రం, మార్చి 8: మహాశివరాత్రి పండుగ సందర్భంగా శుక్రవారం లింగసముద్రంలోని శ్రీ తిరుమణిశెట్టి కోటయ్యస్వామి మందిరం వద్ద, మొగిలిచెర్లలోని శ్రీ దత్తాత్రేయస్వామి దేవాలయం వద్ద జరిగే తిరునాళ్ళ పర్యవేక్షణకు కేవలం ఐదుగురు పోలీసులు, నలుగురు వాలంటీర్లు, ఐదుగురు ప్రైవేటు సెక్యూరిటీ విధులు నిర్వహిస్తున్నారు. కందుకూరు సబ్ డివిజన్ పరిధిలోని పోలీసులు ఈనెల 10న మేదరమెట్లలో జరిగే సిద్ధం సభకు తరలి వెళ్లారు. దీంతో ఈ రెండు దేవాలయాల వద్ద, అలాగే ట్రాఫిక్ నిర్వహణకు పోలీసుల కొరత ఏర్పడింది. ప్రతిఏటా ఈ పండుగకు సుమారు 100 మంది నుంచి 150 మంది వరకు విధులు నిర్వహించేవారు.కానీ ఉన్నతాధికారులు కేవలం నామమాత్రంగా పోలీసులను నియమించడంపై భక్తులు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు.

రాక్షస పాలన అంతం టీడీపీ-జనసేన లక్ష్యం : కావ్య



మాట్లాడుతున్న టీడీపీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి

కావలి, మార్చి 8: రాష్ట్రంలో రాక్షసపాలన అంతమొందించేందుకే టీడీపీ - జనసేన ఉమ్మడి పోరాటం చేస్తున్నాయని టీడీపీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. కావలి పట్టణం ముసునూరులోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం టీడీపీ, జనసేన నేతలు నియోజకవర్గ స్థాయిలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. జనసేన ఇన్‌చార్జి అళహరి సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నియోజకవర్గంలోని పట్టణ, మండలస్థాయి నాయకులు పాల్గొని ఎన్నికల ప్రచారం గురించి వివరించారు. రెండు పార్టీల నేతలు, కార్యకర్తలు కలిసి పనిచేస్తూ క్షేత్ర స్థాయిలో టీడీపీ అభ్యర్థి క్రిష్ణారెడ్డి గెలుపుకు కృషి చేయాలన్నారు. ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి ఏమిటో చూపిస్తానని టీడీపీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. పదేళ్లుగా ఎమ్మెల్యేగా ఉండిన రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి కావలి అభివృద్ధికి ఏమి చేశాడో ఒక్కసారి ప్రజలు ఆలోచించాలన్నారు. కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్ రెడ్డి మైండ్‌గేమ్ ఆడుతూ జనసేన నేతలు, జనసైనికులను ప్రలోభపెట్టేందుకు చేస్తున్న ప్రయత్నాలను తిప్పి కొట్టాలని జనసేన ఇన్‌చార్జి అళహరి సుధాకర్ అన్నారు. అందరం సమిష్టిగా పనిచేసి కావలిలో క్రిష్ణారెడ్డిని గెలిపిద్దామన్నారు. ఈ సమావేశంలో టీడీపీ పరిశీలకుడు బొమ్మి సురేంద్ర, లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోట్లూరు శ్రీనివాసులు, రాష్ట్ర కార్యదర్శులు మలిశెట్టి వెంకటేశ్వర్లు, పమిడి రవికుమార్ చౌదరి, మొగిలి కల్లయ్య, పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ క్రిషోర్, మాజీ మున్సిపల్ చైర్మన్ పోతుగంటి అలేఖ్య, వైసీపీ నేతలు పొబ్బాసాయి, రుషికేష్, ఆలా శ్రీనాద్, సుధీర్ తోపాటు కావలి నియోజకవర్గంలోని అన్ని మండలాల టీడీపీ, వైసీపీ అధ్యక్షులు, టీడీపీ, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

మదీనా మసీదులో ప్రార్థనలు

కావలి వైకుంఠపురంలోని మదీనా మసీద్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రార్థనలలో ముస్లీం సోదరులతో కలిసి టీడీపీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ముస్లీం సోదరులు కావ్య క్రిష్ణారెడ్డి ఎమ్మెల్యేగా గెలవాలని దువా చేశారు. అనంతరం మసీద్ కమిటీ విన్నపం మేరకు మసీద్ అభివృద్ధికి రెండున్నర లక్షల విరాళం కావ్య ప్రకటించారు. ఆయన మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి రాగానే ముస్లీంలకు కమ్యూనిటీ హాలు, 10 ఎకరాలలో శ్మశాన వాటిక ఏర్పాటుకు కృషిచేస్తానన్నారు. రానున్న ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో తనను గెలిపించి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

కందుకూరు, మార్చి 8: వలేటివారిపాలెం మండలం కళవళ్ల గ్రామంలో వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నిర్మాణానికి టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు రూ. 201116 విరాళంగా అందజేశారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో ఆలయ కమిటీ సభ్యులు మన్నం అయ్యప్పనాయుడు, స్వర్ణ మాధవరావు, పచ్చవ శ్రీనివాసులు, గౌరనేని సత్యనారాయణ తదితరులకు ఈ మొత్తాన్ని అందించారు.

విష్ణుతో కలసి పనిచేసేందుకు సిద్ధం : బీద రవిచంద్ర

అల్లూరు, మార్చి 8: మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డితో కలసి పనిచేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర అన్నారు. అల్లూరు మండలం ఇస్కపల్లిలో శుక్రవారం ఆయన మండలంలోని గ్రామీణ స్థాయి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తామని, అదేవిధంగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పార్టీలో చేరడం అదనపు బలాన్నిచ్చిందన్నారు. కావ్య కృష్ణారెడ్డి గెలుపునకు అన్నివిధాలా సంసిద్ధం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీద గిరిధర్, నెల్లూరు నిరంజన్‌రెడ్డి, బుల్లా కృష్ణారెడ్డి, బండి శ్రీనివాసులురెడ్డి, నీలపరెడ్డి హరీష్‌రెడ్డి, కృష్ణచైతన్య, అరగల రమణయ్య, అంబటి రాజేంద్ర, గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తున్న బీద రవిచంద్ర

వేసవిలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలి

కొండాపురం, మార్చి 8: వేసవిలో ఆరోగ్య విషయంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని కావలి పట్టణానికి చెందిన మాలినీదేవి మల్టీస్పెషాలిటీ వైద్యశాల వైద్యురాలు గొట్టిపాటి మాలినీదేవి సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సాయిపేటలో సామాజిక కార్యకర్త భీమిరెడ్డి అరుణ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరానికి వచ్చిన మహిళలకు వివిధ రకాల పరీక్షలుచేసి మందులను అందచేశారు. అంతకుముందు కామ్రేడ్ గంటా లింగయ్య విగ్రహానికి, వైద్యురాలు మాలినీదేవి తాత తల్లపనేని అంకయ్య చిత్రటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది, పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.